10 వ తరగతి పాసయినవారికి ఎంబిబిఎస్ డాక్టర్ల ఇంజనీర్ల నాను రూపొందించిన సంస్థ
మెడికల్ & ఇంజనీరింగ్ ఎంట్రన్స్
పరీక్ష జనవరి క్లాసులు ప్రారంభం 17-4-83 నుండి
బాలురకు బాలికలకు ప్రత్యేకహాస్టళ్ళుగలవు. (సీట్లు పరిమితము)
శాంతా కాలేజి బ్రాడీపేట గుంటూరు-2
ఫోన్లు: 21522 23699. శ్రీమన్నారాయణ, ప్రిన్సిపాల్.
హైదరాబాదులోకూడా ఎంట్రెన్స్ క్లాసులు నిర్వహిస్తున్నాము

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

క్రిస్టమస్ అర్థపూర్ణ అపూర్వ రూపకల్పన
బర్త్‌డే కార్డులు
తెలుగు కార్డులలో లభిస్తాయి
మెప్పులు తొలిచిన మమతలు
అవసరమైనప్పుడు మీకు తెలిసిన పద్ధతిలో వినియోగించండి. లేదా మీ-చెప్పినవనండి. ఈ కార్డులను పోస్టులో పెట్టి పంపించడం మీకు లాభకరం కాదు.

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221—Licenced to Post without Prepayment - హైదరాబాదు - గురువారం - 24-3-83 - సంపుటం : 69 - సంచిక : 348 - పుటలు : 8 - వెల : 50 పైసలు - ★ HYDERABAD EDITION

దక్షిణాదిరాష్ట్రాలముఖ్యమంత్రుల మీటింగ్‌కు సంజీవరెడ్డి మద్దతు

అధికారకేంద్రీకరణదేశవిచ్ఛిత్తికిదారితీస్తుందని హెచ్చరిక

బెంగుళూరు, మార్చి 23 :

అధికారం వికేంద్రీకరణ కేంద్రీకృతం కావటంతో ఈరాజ్య రాష్ట్రాలన్నీ సంజాటాలోను పరిస్థితి అలాగే ఉన్నదని ఉంది. ఇది త్వరలోనే దేశవిచ్ఛిత్తికి దారితీయవచ్చని మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి హెచ్చరించారు. కేంద్రప్రభుత్వ అధికారానికి రాష్ట్రాల సమ్మతి అవసరమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలంటే మునిసిపాలిటీలు కావని స్వయంప్రతిపత్తితో పనిచేసే హక్కు వాటికుందని శ్రీ రెడ్డిఅన్నారు.

రాష్ట్రపతిగా పదవీ విరమణ చేసిన శ్రీ సంజీవరెడ్డి కిసెలల మొదటవారం అనంతరం తమ అభిప్రాయాలను బహిరంగంగా ప్రకటించడం ఇదే ప్రథమం.

జర్నలిజంద్వారా మానవహక్కుల పరిరక్షణకు పాటుపడినవిగా అవార్డును శ్రీ చైతన్య కల్‌బాగ్‌కు ప్రదానంచేసే సందర్భంగా ఏర్పాటుచేయబడిన ఒక సమావేశంలో శ్రీ రెడ్డి తమ అభిప్రాయాలను వెల్లడించారు. 1981 నవంబర్, డిశంబర్ మధ్యకాలంలో ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన నకిలీసంఘర్షణలలో 299 మంది చంపివేయబడినట్లు శ్రీ కల్‌బాగ్ సమర్పించిన ఒక నివేదికతృప్త్యా అయన కి బహుమతి అందజేయబడింది.

దక్షిణాది రాష్ట్రాలకు చెందిన నలుగురు ముఖ్యమంత్రులు బెంగుళూరులో సమావేశమై తమ ఉమ్మడిసమస్యలు చర్చించుకోవడాన్ని శ్రీ రెడ్డి సమర్థించారు. ఇతర రాష్ట్రాలుకూడా ఇలాంటి సమావేశాలు అనేకం జరుపుకోనున్నాయని, ఇది మొదటి సమావేశమని శ్రీ సంజీవరెడ్డి తోసిపుచ్చారు ప్రతిపక్షంమధ్య ఆరోగ్యకర కొనసాగడంవల్ల ఆయన అసంతృప్తి వెల్లడించారు. పాలకపక్షమైన ఇందిరా కాంగ్రెసుకు చెప్పుకోదగిన ప్రత్యామ్నాయాన్ని రూపొందించలేని ప్రతిపక్షాలను ఆయన తీవ్రంగా విమర్శించారు.

దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి ప్రజలంతా ఏకం కావాలని ఆయన ఉద్బోధించారు.

మేఘసందేశానికి 9 అవార్డులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23:

1982 సంవత్సరానికి ప్రథమ ఉత్తమ చిత్రంగా "మేఘ సందేశం"కు బంగారు నంది ఇవ్వాలని రాష్ట్ర ఫిలిం అవార్డులసంఘం నిర్ణయించింది.

ద్వితీయ ఉత్తమ చిత్రంగా "మరో మలుపు"కు రజత నంది, తృతీయ ఉత్తమ చిత్రంగా "కీర్తి, కాంత, కనకం"కు కాంస్యనందిని ఇవ్వాలని ఈ సంఘం సిఫార్సు చేసింది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ వల్లా కొండయ్య అధ్యక్షతన 8 మంది సభ్యులతో గూడిన రాష్ట్ర ఫిలిం అవార్డుల సంఘం చేసిన సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది.

ఉత్తమ కథా రచయితగా శ్రీ కె. విశ్వనాథ్ (సరళ)కు ప్రథమ బహుమతి, ద్వితీయ ఉత్తమ కథారచయితగా డాక్టర్ ఎం. ప్రభాకరరెడ్డి (గృహప్రవేశం)కు అవార్డులను ఇవ్వాలని ఈ సంఘం నిర్ణయించింది.

ఉత్తమ నటుడుగా డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు (మేఘసందేశం), ఉత్తమ నటిగా శ్రీమతి జయసుధ (మేఘసందేశం), ఉత్తమ సినిమాటోగ్రాఫర్ (కలర్)గా శ్రీ పి.ఎస్. సెల్వరాజ్ (మేఘసందేశం)ఎన్నికయ్యారు.

ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయితగా శ్రీ బాలచందర్ (కోకిలమ్మ) ఉత్తమ పాటల రచయితగా కె. వే. దేవులపల్లి కృష్ణశాస్త్రి (మేఘ సందేశం-ఆకులో ఆకునై) ఉత్తమ నేపథ్యగాయకుడుగా శ్రీ జేసుదాస్ (మేఘసందేశం-నిగలో విడులో) ఉత్తమ నేపథ్యగాయనిగా శ్రీమతి పి. సుశీల (మేఘసందేశం-ఆకులో ఆకునై) ఉత్తమ సంగీతదర్శకుడుగా శ్రీ రమేష్ నాయుడు (మేఘసందేశం) ఉత్తమ డైరెక్టర్‌గా శ్రీ యు. విశ్వేశ్వరరావు (కీర్తి-కాంత-కనకం) ఎన్నికయ్యారు.

ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్‌గా శ్రీ భాస్కరరాజు (ఏకలవ్య) మొదటి చిత్రం ఉత్తమ దర్శకుడుగా శ్రీ వేటూరి సత్యనారాయణ (మరోమలుపు) ఉత్తమ ఆడియో గ్రాఫర్‌గా శ్రీ ఎ. ఆర్. స్వామినాథన్ (మేఘసందేశం) ఉత్తమ ఎడిటింగ్‌కు శ్రీ ఆర్. హనుమంతరావు (కీర్తి-కాంత-కనకం) ఎంపికయ్యారు.

ఉత్తమ సహాయనటుడుగా శ్రీ గుమ్మడి వేంకటేశ్వరరావు (మరో మలుపు) ఉత్తమ సహాయనటిగా శ్రీమతి అన్నపూర్ణ (మనిషికోచరిత్ర) ఎన్నుకోబడ్డారు.

కోకిలమ్మ చిత్రంలోని పాత్రికకు కుమారిపరితకు ప్రత్యేకజ్యూరీ అవార్డులభించింది. అనేకచిత్రాలలో కారెక్టర్ నటుడుగా పాత్రలను పోషించిన శ్రీ గుమ్మడికి ప్రత్యేక అవార్డు లభించింది.

ప్రముఖ డైరెక్టర్, నిర్మాత శ్రీ బి. ఏ. సుబ్బారావుకు రఘుపతి వెంకయ్య అవార్డు లభించింది.

ఉత్తమ బాలనటుడు. బాలనటి, ఉత్తమ సినిమాటోగ్రాఫర్ (సలుపు, తెలుపు)లకు ఎవరినీ ఎంపిక చేయలేదు.

జాతీయ సమగ్రతపై ఉత్తమ కథా చిత్రానికై శ్రీమతి పరోతినీనాయుడు అవార్డుకు ఎవరినీ సిఫార్సు చేయలేదు.

"కట్నం, కట్నం, కట్నం"దాక్యుమెంటరీ చిత్రానికి ఉత్తమ ద్వితీయ బహుమతి లభించింది. "కటారాట్" చిత్రం ఉత్తమ ద్వితీయవిద్యాచిత్రంగా బహుమతిని గెలుచుకొన్నది.

కౌన్సిల్‌లో రభస

హైదరాబాదు, మార్చి 23:

విద్యాశాఖమంత్రి శ్రీ ఆనంద గజపతిరాజు చేసిన ప్రకటనతో అసంతృప్తి చెందిన ఉపాధ్యాయ ప్రతినిధులు నేటి సాయంకాలం శాసన మండలిలో అధ్యక్షస్థానంముందు బైఠాయింపు జరిపారు.

విస్పష్టి రోజు కూడా ఉపాధ్యాయ ప్రతినిధులు బైఠాయింపు జరపగా ముఖ్యమంత్రితో చర్చించి రేపు ఒక ప్రకటన చేస్తానని మంత్రి మాటయివ్వగా సభలోని ఇతర సభ్యుల విజ్ఞప్తి మేరకు వారు నిన్న బైఠాయింపు ఉపసంహరించుకున్నారు.

నేటి సాయంకాలం నాలుగు గంటలకు రెండవ విడతసభసమావేశంకాగానే మంత్రి ఒక ప్రకటన చేశారు. ప్రయివేటు కాలేజీల్లోని జూనియర్ లెక్చరర్ల సమస్యను మిక్కిలి సానుభూతితో ప్రభుత్వం పరిశీలించగలదని, ప్రయివేటువిద్యా సంస్థలకు ప్రభుత్వ గ్రాంటును మంజూరు చేసే విషయంలో మాత్రం తొందరపడి ఏర్పరచుకుని తీసుకునేందుకు వీలు లేదని, దానికి కారణం ఆర్థిక వనరులకు భంగం వచ్చినదని కాబట్టి మంత్రి తమ ప్రకటనలో పేర్కొనగా పలువురు సభ్యులు ముఖ్యంగా ఉపాధ్యాయ ప్రతినిధులు ఆగ్రహావేశాలను ప్రదర్శించారు.

మంత్రిగారిలో మానవత్వం ఏమైనా మిగిలి వుంటే ఈ కోరికలను అంగీకరించే వారని, బయట ఆమరణ నిరాహారదీక్షలో నున్న వారి ప్రాణాలను ఎంతో విలువైనవిగా తాము భావిస్తున్నామని, కాని మంత్రిగారికి దృష్టిలో వారి ప్రాణాలకు విలువ వున్నట్లు అగపడటంలేదని శ్రీ యం. జె. మాణిక్యరావు ఎంతో ఆవేశంలో పలికారు.

అదనంగా ఏమీ యివ్వకపోగా ఉన్నవి ఊడగొట్టడమే "తెలుగు దేశం" పార్టీ విధానమా అని మార్క్సిస్టు పార్టీ సభ్యులు శ్రీ యం. హనుమంతరావు ప్రశ్నిస్తూ 'మీకు తెలియనైనా తెలియారి లేదా ఒకరు చెప్తే వినైనా వినాలి' రెండూ కాదంటే ఏలాఅన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. రోశయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసినవి అన్నీ రివర్స్ చేస్తామంటే ఎలా? అని ప్రశ్నిస్తూ ఐదు సంవత్సరాలు నడిచిన ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వ గ్రాంటుకు అర్హతపొందక

(6 వ పేజీ చూడుడు)

హిమాయత్‌నగర్ పోలింగ్‌పై దర్యాప్తు

హైదరాబాదు, మార్చి 23:

కిందటినెల జరిగిన హిమాయత్‌నగర్ ఉపఎన్నికలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ఆడియోక్రాట్ వర్గం రిటర్నింగ్ అధికారి ఈనెల 31 ఏప్రిల్ 2 వ తేదీల మధ్య విచారణకు స్వీకరిస్తారు. సాక్ష్యాలను నమోదు చేసుకుంటారు.

ఈ ఉపఎన్నికలో బి. జె. పి. అభ్యర్థి శ్రీ నరేంద్ర ఘనవిజయం సాధించారు. ఓడిపోయిన టి. డి. పి. అభ్యర్థి శ్రీ ఉపేంద్ర. ఇం. కాం. అభ్యర్థి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ పోలింగ్‌లో అవినీతి పద్ధతులు అనుసరించబడ్డాయని ఫిర్యాదులు చేశారు.

ఎన్నికల కమిషన్ ఈ ఫిర్యాదులను దర్యాప్తు చేయవలసిందిగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి పంపింది. అయన అసెంబ్లీ రిజర్వింగ్ అధికారి (మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీకమిషనర్)ని కోరారు. అయన తమ నివేదికను ఏప్రిల్ మొదటివారంలో సమర్పిస్తారని దానిని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి న్యాయాధికారి సమక్షంలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి సంబంధించిన వర్గాలు వెల్లడించాయి.

ఆయుర్వేద వైద్యులు

1982లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో భారతీయ వైద్యశాస్త్రం అభ్యసించిన డాక్టర్లను ఎవరినీ నియమించలేదని శ్రీ ఎం. ఓంకార్ (సి.పి.ఎం) అడిగిన మరో ప్రశ్నకు మంత్రి శ్రీ రామముని రెడ్డి జవాబిచ్చారు. ఎల్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని పదవులకు అభ్యర్థులను ఎంపిక చేసినప్పటికీ, అందులో 93 మంది మాత్రం ఉద్యోగాల్లో చేరారని, 55 మంది చేరలేదని మంత్రి వివరించారు.

భారతీయ వైద్యశాస్త్రం అభ్యసించిన 13 మంది డాక్టర్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నియమించామని ఇటీవల ఉత్తర్వులు జారీ చేయబడినవని, త్వరలో మరో 13 మందికి ఉత్తర్వులు జారీ కాగలవని మంత్రి తెల్పారు.

శ్రీ డి. సాంబశివరావు చౌదరి (తె.దే) ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ కుటుంబ నియంత్రణ కార్యక్రమాల్లో రాష్ట్రం అగ్రగామిగా వుందని, ఈ ఏడాది అప్పుడే 87,58 శాతం లక్ష్యాలను నెరవేర్చినట్లు పేర్కొన్నారు.

కలెడోస్కోప్

పెద్దయితే మన అబ్బాయి పోలీసు అవుతాడేమోనండీ!

తెల్లవారుఝామున రవాణా స్తంభన: ప్రమాదాలనివారణకుముఖ్యమంత్రిఆలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 :

బస్సులు, లారీల ప్రమాదాలు రాత్రిపూట తరచుగా జరుగుతున్న దృష్ట్యా అర్థరాత్రి రెండు గంటల నుంచి ఉదయం ఆరు వరకు హైవేస్‌పై వాహనాల రాకపోకలు నిషేధించాలని ఆలోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు బుధవారం శాసన మండలిలో తెలిపారు.

చిత్తూరుజిల్లా ఏర్పేడు, చంద్రగిరిల నాలుగు రోడ్డు ప్రమాదాలు, నెల్లూరు జిల్లా కావలిపద్ద రెండు రోడ్డు ప్రమాదాలు గత అదివారం జరగగా, 11 మంది చనిపోయిన విషయాన్ని 311 బ నిబంధన కింద శ్రీ సుంకర సత్యనారాయణ (తె.దే.)తనదృష్టికి తేగా ముఖ్యమంత్రి ఈ విషయం చెప్పారు.

ఏడో హాటింగ్‌కు తాము విదేశాలకు వెళ్లగా ప్రమాదాలు నివారించడానికి అక్కడ రాత్రిపూట వాహనాల సంచారంపై నిషేధం విధించారని. హాటింగ్ కోసం ప్రత్యేకంగా అనుమతి తీసికోవలసి వచ్చిందని శ్రీ రామారావు తెలిపారు. రవాణాశాఖలో చర్చించిన తర్వాత ఇట్టి నిషేధం మనరాష్ట్రంలో కూడా అమలు చేసే విషయంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

నేటి సాయంకాలం నాలుగు గంటలకు రెండవ విడతసభసమావేశంకాగానే మంత్రి ఒక ప్రకటన చేశారు. ప్రయివేటు కాలేజీల్లోని జూనియర్ లెక్చరర్ల సమస్యను మిక్కిలి సానుభూతితో ప్రభుత్వం పరిశీలించగలదని, ప్రయివేటువిద్యా సంస్థలకు ప్రభుత్వ గ్రాంటును మంజూరు చేసే విషయంలో మాత్రం తొందరపడి నిర్ణయం తీసుకునేందుకు వీలు లేదని, దానికి కారణం ఆర్థిక వనరులకు భంగం వచ్చినదని కావడమేనని మంత్రి తమ ప్రకటనలో పేర్కొనగా పలువురు సభ్యులు ముఖ్యంగా ఉపాధ్యాయ ప్రతినిధులు ఆగ్రహావేశాలను ప్రదర్శించారు.

మంత్రిగారిలో మానవత్వం ఏమైనా మిగిలి వుంటే ఈ కోరికలను అంగీకరించే వారని, బయట ఆమరణ నిరాహారదీక్షలో నున్న వారి ప్రాణాలను ఎంతో విలువైనవిగా తాము భావిస్తున్నామని, కాని మంత్రిగారికి దృష్టిలో వారి ప్రాణాలకు విలువ వున్నట్లు అగపడటంలేదని శ్రీ యం. జె. మాణిక్యరావు ఎంతో ఆవేశంలో పలికారు.

అదనంగా ఏమీ యివ్వకపోగా ఉన్నవి ఊడగొట్టడమే "తెలుగు దేశం" పార్టీ విధానమా అని మార్క్సిస్టు పార్టీ సభ్యులు శ్రీ యం. హనుమంతరావు ప్రశ్నిస్తూ 'మీకు తెలియనైనా తెలియారి లేదా ఒకరు చెప్తే వినైనా వినాలి' రెండూ కాదంటే ఏలాఅన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. రోశయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసినవి అన్నీ రివర్స్ చేస్తామంటే ఎలా? అని ప్రశ్నిస్తూ ఐదు సంవత్సరాలు నడిచిన ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వ గ్రాంటుకు అర్హతపొందక

(6 వ పేజీ చూడుడు)

బస్సు ప్రమాదాలకు కారణాలను దర్యాప్తు చేస్తున్నారని, నిర్లక్ష్యంగా నడపడం కూడా ప్రమాదాలకుకారణమని ఆయన చెప్పారు.

శ్రీ కాళహస్తినుంచి తిరుపతి వెడుతున్న ఆర్.టి.సి. బస్సు గత ఆదివారం పెర్లపాకవద్ద ఎదురుగావస్తున్న ప్రయివేట్ బస్సును గుద్దుకోగా వ్యాను లోని ఆరుగురు చనిపోయారని, 12మంది గాయపడ్డారని ముఖ్యమంత్రి చెప్పారు. తిరుపతి బస్సు తిలో చేర్చుకున్న 12 మందిలో ఒకరి పరిస్థితి విషమంగా వుంది. వీరంతా విజయనగరం, విశాఖపట్నం జిల్లాల వారు.

బస్సు డ్రయివర్ లాగివున్నాడనే అనుమానంతో అరెస్టు నిర్బంధించి, వరికకు బస్సుకి పంపామని అయన తెలియజేశారు.

హిందూపూర్‌నుంచి నెల్లూరు వెడుతున్న ఒక లారీ అదివారం ఉదయం తుండగరి హుట్ రోడ్‌పై ఆగివున్న ట్రాక్టర్‌కు గ్రద్దగా లారీ క్లీనర్‌లో నిద్రమ్ముగుడు చనిపోయారని, ఒకరికి కాలు విరిగిందని శ్రీ రామారావు చెప్పారు. అదేరోజు తెల్లవారుజామున కావలి ముద్రకోట వద్ద ఆగిన లారీని వెనుక నుంచి వచ్చిన లారీ గుద్దుకోగా నలుగురు తీవ్రంగా గాయపడ్డారని, వారిలో ఒకరు కావలి ఆస్పత్రిలో చని పోయారని ఈ రెండు లారీల డ్రైవర్లను నిర్బంధం లోకి తీసుకున్నామని తెలిపారు.

అదేరోజు ఉదయం ఒక గుర్తు తెలియని లారీ ఒక సైకిలిస్టును డ్రగ్రాజీ గార్డెన్ వద్ద గ్రద్దకు పారిపోగా, అతను కావలి ఆస్పత్రిలో చనిపోయాడని, బిక్కగుంట పోలీసులు దర్యాప్తుచేస్తున్నారని అయన అన్నారు.

ఇలాంటి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటామని అయన శాసనసభ్యులకి హామీ ఇచ్చారు.

డ్రైవర్లకు ఆయుధాలు

గుంటూరు నుంచి నాగార్జునసాగర్ మీదుగా హైదరాబాద్‌కు అదివారంరాత్రి బయల్దేరిన బస్సును దుండగులు దోపిడీ చేయడం గురించి శాసన మండలిలో శ్రీ యూపతి వెంకటనరసయ్య శ్రీ పి. వాగేశ్వరరావు ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి శ్రీ రామారావు సమాధానమిస్తూ బస్సు దోపిడీలు జరగకుండా డ్రైవర్‌కో కండక్టర్‌కో ఆయుధాలు ఇచ్చి వాటిని ఎలా ప్రయోగించాలో ఒక పక్షంరోజులు శిక్షణ ఇవ్వాలని ఆలోచిస్తున్నామని చెప్పారు. శ్రీ జూపూడి యజ్ఞనారాయణ (సి. జ.) కూడా ఇట్టి సలహానే ఇచ్చారు.

టి. డి. పి. లో చేరే ఇతర పార్టీల వారికి పదవులు కట్టబెట్టేది లేదు: ఎన్టీఆర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 23:

ఇతర పార్టీల నుంది వచ్చి తెలుగు దేశం పార్టీలో చేరినవారికి ఎటువంటి పదవులు కట్టబెట్టడంలేదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రకటించారు.

ఎటువంటి పదవులను ఆశించకుండా తెలుగు దేశం పార్టీలో చేరి, పార్టీకి అండదండలుగా ఉంటూ ప్రజాసేవ చేస్తామంటూ తమపార్టీలోకి వచ్చే వారిని నిరోధించే హక్కు తమకు లేదనీ, అయితే బంధుప్రీతితోగానీ, ఆశ్రిత పక్షపాతంతోగాని తాము ఎవరినీ పార్టీలో చేర్చుకోలేదని ముఖ్యమంత్రి బుధవారం శాసన సభకు స్పష్టం చేశారు.

శాసన సభ్యులు పార్టీలపిరాయింపును నిషేధిస్తూ బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ రామారావు ప్రతిపాదించిన ప్రభుత్వ తీర్మానాన్ని శాసన సభ ఏక గ్రీవంగా ఆమోదించింది.

ముఖ్యమంత్రి ప్రజాస్వామ్యం సక్రమ పద్ధతులలో సమర్థవంతంగా పనిచేసేట్లు చూసేందుకు శాసన సభ్యుల రాజీనామా పార్టీ మార్పిడులను నిషేధిస్తూ ఇందు నిమిత్తం పార్లమెంటు వెంటనే శాసనాన్ని రూపొందించాలని కోరుతూ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు.

ఈ తీర్మానంపై సుమారు రెండు గంటలసేపు చర్చ జరిగింది. చర్చలో పాల్గొన్న అన్నిపార్టీల సభ్యులు తీర్మానాన్ని బలపరిచారు. అయితే ప్రతిపక్ష సభ్యులుమాత్రం తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినతర్వాత చిత్తూరు జిల్లాకు చెందిన మాజీమంత్రి శ్రీ చంద్రదాసు నాయుడుతోసహా ఆ జిల్లా నాయకులను, శాసనమండలి సభ్యులను కొందరిని తెలుగుదేశం పార్టీలోకి చేర్చుకోవడాన్ని తీవ్రంగా విమర్శించారు. అదేవిధంగా పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్‌లు, పురపాలక సంఘాలను అధికారపార్టీ హస్తగతం చేసుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను వారు విమర్శించారు.

తీర్మానంపైజరిగినచర్చకుముఖ్యమంత్రి సమాధానమిస్తూ,సమాజంలోఎప్పటికప్పుడు వస్తున్న మార్పులను గమనించి వివిధ రాజకీయ పార్టీలలో వున్నవారు తాము అనుకొన్నవిధంగా సిద్ధాంతాలను తమ పార్టీ అవలంబించడంలేదనిఅనుకొన్నప్పుడు ఆ పార్టీ ప్రజాసేవ చేయదనేభావంలో వారు ఆ పార్టీని వదిలిపెట్టాలనుకుంటే అది వారి విజ్ఞతకు చిహ్నమనిఅన్నారు. అలాంటప్పుడు ప్రజాసేవచేసే, స్వతంత్ర భావాలతో ఉపక్రమిస్తుందనుకొంటున్న పార్టీలో చేరేహక్కు వారికి వుందని అయన అన్నారు.

తమ పార్టీలో గూడా ఏ కొద్దిమందో తప్ప ఎక్కువ మంది వేరే పార్టీలనుండి వచ్చిన వారేనని ముఖ్యమంత్రి చెబుతూ అంత మాత్రాన వేరే పార్టీల నుండి వచ్చి చేరిన వారి చిత్త శుద్ధిని శంకించవలసిన అవసరం లేదని అన్నారు.

తమ పార్టీలో చేరే వారిని అంతకు ముందు వారు ఉన్నపార్టీ ద్వారా వారికి పంక మించిన పదవులను, అధికారాలను వదలి పెట్టి రమ్మని చెప్పడం జరిగిందని, సేవాధర్మంతో ఉన్న పదవిని వదలిరావడం గూడా త్యాగమే అవుతుందని శ్రీ రామారావు పేర్కొన్నారు.

పంచాయితీ సమితుల అధ్యక్షులను తమ పార్టీలోకి రమ్మని ఆహ్వానించలేదనీ, అది నిరాధారమైన ఆరోపణ అని ముఖ్యమంత్రి అండిస్తూ ఎవరినీ చేర్చుకోదలచు కోలేదన్నారు.

మానవసేవ చేయడానికి అందరికీ అధికారం ఉందనీ, అందువల్లనే పదవులను ఆశించని వారిని చేర్చుకోవడం జరిగిందనీ, వారికి పదవులు కట్టబెట్టలేదనీ,అధికారాలుఇవ్వలేదనీ,బాధ్యతలు ఉన్నంత మాత్రాన ఆరోపణలు చేయడం భావ్యంగాదని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రతిపార్టీకి సైతికవిలువలు కాపాడుకోవలసిన ధర్మం వుందనీ, అటువంటి సత్సాంప్రదాయాలను నెలకొల్ప డానికే ఈ తీర్మానాన్ని ప్రతిపాదించామని ముఖ్యమంత్రి విశదపరిచారు.

తె.దే. సమావేశం

హైదరాబాద్, మార్చి 23

తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సమావేశం ఈనెల 25 వ తేదీన జరుగుతుంది. శ్రీ ఎన్.టి.రామారావు అధ్యక్షత వహిస్తారు.



డాక్టర్ల ప్రయివేట్ ప్రాక్టీస్ నిషేధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 23 :

ప్రభుత్వ డాక్టర్లు ప్రయివేట్ ప్రాక్టీసు చేయడాన్ని నిషేధించేవిషయం తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు, త్వరలో తుది నిర్ణయం కైకొనవున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎస్. రామముని రెడ్డి బుధవారం ఉదయం శాసనసభలో చెప్పారు.

శ్రీ పై. ఎస్. రాజశేఖరరెడ్డి (ఇం. కాం) శ్రీ కోనేరు నాగేశ్వరరావు (తె.దే) అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, 1968లో ఒకసారి ప్రభుత్వ డాక్టర్ల ప్రయివేట్ ప్రాక్టీసు నిషేధించబడిందని, తర్వాత 1970 దాకిని రద్దు చేసినట్లు తెల్పారు.

ప్రయివేట్ ప్రాక్టీసు రద్దు చేసినట్లయితే డాక్టర్లకు ప్రత్యేక అలవెన్సు యిచ్చే ప్రతిపాదనవుందా అని రెండేళ్ల సర్వీసు చేసిన తర్వాత వారిని బదిలీ చేస్తారా అని శ్రీ రాజశేఖరరెడ్డి ప్రశ్నించారు.

మంత్రి శ్రీ రామముని రెడ్డి బదులు చెబుతూ ప్రయివేట్ ప్రాక్టీసును నిషేధించాలని 1979లో మళ్లీ అప్పటి ప్రభుత్వం నిర్ణయించి తదుపరి విరమించుకొన్నదని అన్నారు. మూడేళ్లు ఒకచోట పనిచేసిన అధికారులను బదిలీ చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని, విద్యాసంవత్సరం మధ్యలో వున్నందున ఆ నిర్ణయం అమలు కాలేదనీ, విద్యా సంవత్సరం ప్రారంభ మయ్యేముందు డాక్టర్ల బదిలీలు జరుగుతాయని మంత్రి పేర్కొన్నారు.

డాక్టర్లను రెండేళ్ళకోసారి బదిలీచేస్తే ప్రయివేట్ ప్రాక్టీసుపై వారికి ఆసక్తి తగ్గగలదని శ్రీ రాజశేఖరరెడ్డి సూచించారు.

లాభదాయక ప్రయివేట్ ప్రాక్టీసు నిషేధించినపుడు డాక్టర్లు హైకోర్టుకువెళ్ళగా, ప్రభుత్వనిర్ణయాన్ని కోర్టు ధ్రువపరిచిందని శ్రీమతి కె. ప్రభావతమ్మ (సం కాం) ప్రశ్నకు మంత్రి సమాధాన మిచ్చారు. బంధువులకు, స్నేహితులకు, అత్యవసర పరిస్థితిలోను డాక్టర్లు వైద్యం చేయవచ్చునే మినహాయింపు అప్పుడు యివ్వబడినట్లు మంత్రి అంగీకరించారు.

ప్రయివేట్ ప్రాక్టీసు నిషేధించాలనేది కేవలం ప్రతిపాదన, నిశ్చయం అయింపా అని శ్రీ కోలం సిద్ధారెడ్డి(ఇం. కాం) ప్రశ్నించగా, ఇది విధాన నిర్ణయానికి సంబంధించినది కాబట్టి త్వరలో మంత్రివర్గ నిర్ణయించగలదని శ్రీ రామముని రెడ్డి బదులు చెప్పారు.

ప్రభుత్వ డాక్టర్లు పూర్తికాల ప్రభుత్వ ఉద్యోగులేనని శ్రీ ఎం. వెంకయ్య నాయుడు(బి.జె.పి.) ప్రశ్నకు మంత్రి సమాధాన మిచ్చారు.

శ్రీ ఎ. జి. కృష్ణ (ఇం. కాం) ప్రశ్నకు మంత్రి సమాధాన మిస్తూ, దాదాపు 300 మంది ప్రభుత్వ డాక్టర్లు విదేశాల్లో వున్నారని చెప్పారు.

ప్రయివేట్ ప్రాక్టీసు రద్దు చేయవలదని డాక్టర్లు. ముఖ్యమంత్రికి, వైద్యశాఖ మంత్రికి విజ్ఞాపన చేసుకున్నారా అని విదార్ ముంచ్ సభ్యుడు శ్రీ జి. ప్రకాశరావు ప్రశ్నించారు.

తమకు, ముఖ్యమంత్రికి, డాక్టర్లు అటువంటి విజ్ఞాపన యివ్వలేదని, ప్రయివేటు ప్రాక్టీసు రద్దు చేయాలని ప్రజల నుండి అసంఖ్యాకంగా ప్రభుత్వానికి వినతి పత్రాలు అందాయని శ్రీ రామముని రెడ్డి బదులు చెప్పారు.

శ్రీ ఎం.ఓంకార్(సి.పి.ఎం) ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఇక్కడ పని చేయకుండా విదేశాలకు వెళ్లిన ప్రభుత్వ డాక్టర్లను, తిరిగి పనిలో చేరవలసిందిగా తాఖీదులు జారీ చేయబడినవని, కొందరికి జారీ అవుతున్నాయని, అనధికారికంగా విదేశాలకు వెళ్లిన వారిపై చర్యగైకొనబడుతుందని తెలిపారు.

ఆయుర్వేద వైద్యులు

1982లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో భారతీయ వైద్యశాస్త్రం అభ్యసించిన డాక్టర్లను ఎవరినీ నియమించలేదని శ్రీ ఎం. ఓంకార్ (సి.పి.ఎం) అడిగిన మరో ప్రశ్నకు మంత్రి శ్రీ రామముని రెడ్డి జవాబిచ్చారు. ఎల్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని పదవులకు అభ్యర్థులను ఎంపిక చేసినప్పటికీ, అందులో 93 మంది మాత్రం ఉద్యోగాల్లో చేరారని, 55 మంది చేరలేదని మంత్రి వివరించారు.

భారతీయ వైద్యశాస్త్రం అభ్యసించిన 13 మంది డాక్టర్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నియమిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేయబడినవని, త్వరలో మరో 13 మందికి ఉత్తర్వులు జారీ కాగలవని మంత్రి తెల్పారు.

శ్రీ డి. సాంబ

భారత తంతి తపాలా శాఖ

టెండర్ల పిలుపు ప్రకటన

ఈ క్రింది పనులు చేయుటకై సి & టి, సివిల్ విభాగంనకు చెందిన అమోదిత మరియు అర్హుత గల కాంట్రాక్టర్ల నుండి మరియు సి డబ్ల్యు డి / రాష్ట్ర సి డబ్ల్యు డి / ఎం ఇ ఎస్, మరియు రైల్వేలలో తగిన జాబితాలో వుండి గత 5 సం॥ల కాలంలో కనిష్ఠం 5 లక్ష గూపాయల విలువ గల రెండు భవనాల పనిని (ఆర్.సి.సి. ఫ్రేమ్డ్ స్ట్రక్చర్) & అంతకుమించిన విలువగల పనులు చేసినట్లు లేదా మొత్తం సీదరు. 10 లక్షలు విలువైన పనులు అనుభవమున్న కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన అయిటం రేటు టెండర్లు భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సి & టి, సివిల్ డివిజన్ నం. I, 3-4-847, బర్కత్‌పురా, హైదరాబాదు—27 (ఆంధ్రప్రదేశ్) వారిచే 6—4—1983 తేదీ నాడు మ. 3-00 గంటల వరకు కోరబడుచున్నవి.

పని పేరు	టెండరుకై వుంచబడిన అంచనా ఖరీదు	ధరావతు సొమ్ము	టెండరుఫారం కాల పరిమితి ఖరీదు (తిరిగి ఇవ్వబడదు)	కాల పరిమితి
1	2	3	4	5
ఉప్పల్, హైదరాబాదు (పోస్టల్ II దశ) వద్ద 16 నెంబర్ల టైప్-I, 16 నెంబర్ల టైప్-II, స్టాఫ్ క్వార్టర్లను లోపలి సర్వీసులతో సహా నిర్మించుట.	రూ. 1,25,076	రూ. 20,000	రు. 41-50	16 నెలలు

టెండరు ఫారముల జారీకై దరఖాస్తులు పంపునపుడు తయారీ డిపార్ట్‌మెంటులో తాముసంతృప్తికరంగా నిర్వహించిన పనులను తెలుపు సర్టిఫికెట్లు / సర్టిఫికేట్లు యొక్క అటెస్టెడ్ కాపీలను, పనులు శాఖతను కాంట్రాక్టర్లు దాఖలుపరచవలెను. టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3-30 గంటలకు తెరువబడును. ధరావత్తు సొమ్మును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి గ్యారంటీ ఇవ్వబడిన ఏదేని షెడ్యూల్డు బ్యాంకులో డిపాజిట్ చేసి, డిమాండు డ్రాఫ్టు, లేదా డిపాజిట్ యట్ కాల్ రసీదును టెండరుతో పంపవలెను. షరతులు మరియు టెండరు ఫారములకు వస్తువు అదాయపు పన్ను సర్టిఫికేట్‌ను మరియు జాబితాలో వున్నట్లు తెలుపు నిదర్శన పత్రమును దాఖలు పరచి సెట్టు ఒక్కంటికి రు. నిర్దేశించిన మొత్తమును చెల్లించి, ఈ ఆఫీసు నుండి అన్ని పని రోజుల లోను తేది 4-4-83 నాడు మ. 3 గం॥ల వరకు పొందవచ్చును. ధరావత్తు సొమ్మును టెండరు పెట్టుటకు ముందే విడిగా సీల్డ్ కవరులో దాఖలుపరచరాదు. దీనిని టెండరు గల కవరులో దాఖలుపరచ కూడదు. పైన తెలిపిన విధముగా ధరావత్తు సొమ్మును జమకట్టని కాంట్రాక్టర్ల టెండర్లు తిరస్కరించబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
సి & టి సివిల్ డివిజన్ నం. I,
హైదరాబాద్-27.



ఇలాంటి కార్యక్రమాలకు ఇకరాను: ఎన్. టి. ఆర్.

(ఆంధ్రపత్రిక విలేకరి)
హైదరాబాద్, మార్చి 23:

ఇటీవల సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరిగిన ఈ ఉత్సవాల్లో లాఠీచార్జి గురించి శ్రీ మదనమోహన్ (ఇం. కాం.) శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (జనతా) శ్రీ ఎం. వెంకయ్య నాయుడు (టి జె ఎ.), మరో 13 మంది శాసనసభ్యులు 329 వ నిబంధన క్రింద సభలో ప్రస్తావించారు.

ఈ సంఘటన గురించి సభా సంఘం చేదర్యాప్తు జరిపించాలని ఎనుమురు సభ్యులు కోరారు.

ఈ చర్చనాన్ని ఏర్పాటు చేసిన శ్రీ రామారావు ముఖ్యమంత్రికి స్నేహితులని తమకు తెలిసింది. వారి సభకు పరైన ఏర్పాట్లు చేయలేదని శ్రీ ఏ. మదనమోహన్ (ఇంకాం) అన్నారు. త్రొక్కిసలాట కొందరు స్త్రీలను చెరవడం కూడా జరిగినట్లు పత్రికల్లో వచ్చిన వార్తలను ఆయన చదివి వినిపించారు.

సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరిగిన ఈ ఉత్సవాల్లో లాఠీచార్జి గురించి శ్రీ మదనమోహన్ (ఇం. కాం.) శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (జనతా) శ్రీ ఎం. వెంకయ్య నాయుడు (టి జె ఎ.), మరో 13 మంది శాసనసభ్యులు 329 వ నిబంధన క్రింద సభలో ప్రస్తావించారు.

ఈ సంఘటన గురించి సభా సంఘం చేదర్యాప్తు జరిపించాలని ఎనుమురు సభ్యులు కోరారు.

సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరిగిన ఈ ఉత్సవాల్లో లాఠీచార్జి గురించి శ్రీ మదనమోహన్ (ఇం. కాం.) శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (జనతా) శ్రీ ఎం. వెంకయ్య నాయుడు (టి జె ఎ.), మరో 13 మంది శాసనసభ్యులు 329 వ నిబంధన క్రింద సభలో ప్రస్తావించారు.

ఈ సంఘటన గురించి సభా సంఘం చేదర్యాప్తు జరిపించాలని ఎనుమురు సభ్యులు కోరారు.

సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరిగిన ఈ ఉత్సవాల్లో లాఠీచార్జి గురించి శ్రీ మదనమోహన్ (ఇం. కాం.) శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (జనతా) శ్రీ ఎం. వెంకయ్య నాయుడు (టి జె ఎ.), మరో 13 మంది శాసనసభ్యులు 329 వ నిబంధన క్రింద సభలో ప్రస్తావించారు.

ఈ సంఘటన గురించి సభా సంఘం చేదర్యాప్తు జరిపించాలని ఎనుమురు సభ్యులు కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — రహదార్లు మరియు భవనముల శాఖ

ప్రజాపనుల విభాగము

పోస్టు టెండరు—863
తంతి—సూపరింటెండ్, రోడ్సు బిల్డ్

సూపరింటెండింగ్ ఇంజనీరు
(రహదార్లు మరియు భవనముల శాఖ)
వారి కార్యాలయము, కర్నూలు.

చిట్ టెండరు నోటీసు నెం. 28/82-83 తేది: 15-3-83

ఈ దిగువ కనబరచిన పనులకు 'లమ్‌సమ్' కంట్రాక్టు పద్ధతిపై సూపరింటెండింగ్ ఇంజనీరు (రహదార్లు మరియు భవనములు) శాఖ, బి-బ్యాంపు, కర్నూలు వారిచే సీలువేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ ప్రజాపనుల శాఖల తదనుగుణంగా కనబరచిన కంట్రాక్టర్ల నుండి మరియు పేరు పొందిన కంపెనీల వద్దనుండి క్రింద 8 వ అదేరోజు మధ్యాహ్నం 3-30 గంటలకు తెరువబడును. ధరావత్తు సొమ్మును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి గ్యారంటీ ఇవ్వబడిన ఏదేని షెడ్యూల్డు బ్యాంకులో డిపాజిట్ చేసి, డిమాండు డ్రాఫ్టు, లేదా డిపాజిట్ యట్ కాల్ రసీదును టెండరుతో పంపవలెను. షరతులు మరియు టెండరు ఫారములకు వస్తువు అదాయపు పన్ను సర్టిఫికేట్‌ను మరియు జాబితాలో వున్నట్లు తెలుపు నిదర్శన పత్రమును దాఖలు పరచి సెట్టు ఒక్కంటికి రు. నిర్దేశించిన మొత్తమును చెల్లించి, ఈ ఆఫీసు నుండి అన్ని పని రోజుల లోను తేది 4-4-83 నాడు మ. 3 గం॥ల వరకు పొందవచ్చును. ధరావత్తు సొమ్మును టెండరు పెట్టుటకు ముందే విడిగా సీల్డ్ కవరులో దాఖలుపరచరాదు. దీనిని టెండరు గల కవరులో దాఖలుపరచ కూడదు. పైన తెలిపిన విధముగా ధరావత్తు సొమ్మును జమకట్టని కాంట్రాక్టర్ల టెండర్లు తిరస్కరించబడును.

క్రమ సంఖ్య	పని పేరు	ప్రథమధరావత్తు సొమ్ము		ధరావత్తు సొమ్ము	టెండరు షెడ్యూల్సు ఖరీదు	పని పూర్తి చేయుటకు	పనికిటెండరు పెట్టుటకు అర్హుత గల కంట్రాక్టర్లు
		చలానా లేక డిమాండు డ్రాఫ్టు ద్వారా	బ్యాంకు గ్యారంటీ ద్వారా అగ్రిమెంటు వ్రాయు సమయమున	చెల్లించవలసిన శా. ఇ. ప్రవరములు	అమ్మకపు పన్నులో నిర్ణయ సవరణ	కాలము	తరగతి
1	2	3	4	5	6	7	8
1.	పాలకుండి — విటలాపురం రోడ్ నందు కి.మీ. 3/0 నుండి 12/8 వ్వరకు 190 వరకు రోడ్డు నిర్మాణము (వదలిపెట్టబడిన భాగము) 2 వ పిలుపు.	రూ. 13500	రూ. 9000	ఎగ్జిక్యూటివు ఇంజనీరు (ర. భ.) అనంతపురం.	రూ. 104.30	12 నెలలు	1 మరియు 2వ తరగతి సివిల్ కాంట్రాక్టర్లు.
2.	హిలేహాల్—గవిసిద్దేశ్వరస్వామి గుడి రోడ్ నందు కి. మీ. 0/0 నుండి 10/2 వరకు ఉపరితలము బాగుచేయుట మరియు తారు రోడ్డు వేయుట (కి. మీ. 7/0 నుండి 10/0 వరకు) 4 వ పిలుపు.	3450	2300	డిటో	52.15	9 నెలలు	4 మరియు అపై తరగతి సివిలు కాంట్రాక్టర్లు.
3.	హిందూపూర్—కొడికొండ రోడ్ నందు కాలక్రమముగా మరల చేయు మరమ్మత్తులు కి.మీ. 0/0 నుండి 18/0 వరకు (3 వ పిలుపు)	2550	1700	డిటో	డిటో	6 నెలలు	డిటో
4.	హిందూపూర్—బెంగుళూరు రోడ్‌నందు కాలక్రమముగా మరల చేయు మరమ్మత్తులు కి. మీ. 0/0 నుండి 13/2 వరకు (3 వ పిలుపు).	12000	8000	డిటో	డిటో	9 నెలలు	1 మరియు 2 వ తరగతి సివిలు కాంట్రాక్టర్లు.
5.	కర్నూలు జిల్లా, గూడూరు నందు కొడుమూరు తాలూకా ఆఫీసు భవన నిర్మాణము (7 వ పిలుపు).	5250	3500	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ర.భ.) కర్నూలు.	104.30	9నెలలు	3 & అపై తరగతి సివిల్ కాంట్రాక్టర్లు.

(సం) కె. కృష్ణమూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
రహదార్లు మరియు భవనముల శాఖ, కర్నూలు.

DIPR No! 607/Advt/C2/83

కొత్తఇళ్ల నిర్మాణంలో జాప్యం: పాతఇళ్ల అద్దెలు పెరుగుదల

జనగామ, మార్చి 23

జనగామ పట్టణంలో రాష్ట్ర గృహ నిర్మాణసంస్థ ఇళ్ళను నిర్మిస్తామని రెండు సంవత్సరాలక్రితం దరఖాస్తులు కోరి సవుడు దాదాపు 394 మంది వివిధరకాల గృహాలకోసం డబ్బుకట్టి దరఖాస్తులు దాఖలుచేశారు. తర్వాత నిద్దితేపరోడ్డుపై గీతాశ్రమం సమీపంలో సుమారు 50 ఎకరముల స్థలాన్నికూడా సేకరించి చుట్టు సరిహద్దురాళ్లు పాతడం కూడా జరిగింది.

అయినా గృహ నిర్మాణం ఇప్పటి వరకూ ప్రారంభం కాకపోవడంఅటుంటి అసలు ఎపుడు ఈ నిర్మాణం ప్రారంభిస్తారో కూడా అధికారులు తెలుపక పోవడంవలన డబ్బుకట్టి ఇళ్లు వస్తాయనుకున్న అనేకమంది నిరాశా నిస్పృహలకు గురి అవుతున్నారు.

నిర్మాణంలో జాప్యంవల్ల అవసరం అయిన సిమెంట్, ఇనుము, కంకర రేట్లు మరిరేట్లు రెండింతలు పెరగడం వల్ల దరఖాస్తుదారులు ఇంకా ఎంత కష్టాల్లో అని భయపడుతున్నారు.

గృహాలు నిర్మించకపోయినా నేకరించిన స్థలాన్ని ప్లాట్లుగాచేసి దరఖాస్తుదారులకు కేటాయిస్తే కొంతా ఒక సంఘం ఏర్పరచుకొని గృహ నిర్మాణానికి ఋణం సంపాదించుకుని ఇళ్లు కట్టుకుంటామని దరఖాస్తుదారులంటున్నారు.

ఇది ఇలావుంటే స్థానిక అంబేద్కర్ నగర్‌లో వివిధవర్గాలవారికోసం ప్రభుత్వం సుమారు 440 ఇళ్లు నిర్మించాలని సంకల్పించిన శేవలం అందులో వార్డన వంతే ఇప్పటివరకు పూర్తి అయినాయి. మిగిలినవి ఎప్పటికివుతయో అధికారులు చెప్పలేకపోతున్నారు. ఇదికాక పట్టణంలో ఉపాధ్యాయుల సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన విద్యాసాగర్ కాలనీ, ఆర్‌టిసి కాలనీ అన్నీ అలాగే మరుగునపడి ఉన్నాయి.

కొత్త ఇళ్ల నిర్మాణం ఎంత ఆలస్యమయితే అంత మంచిదని పాతఇళ్ల యజమానులు చిత్తం వచ్చినట్టుగా అద్దెలు పెంచేస్తున్నారు.

పట్టణం లో వివిధ వర్గాల కిద నిర్మించ తలపెట్టిన గృహనిర్మాణాలు సత్వరం పూర్తి అయ్యేలా చూడాలని పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు శ్రీ ఎ. ఆర్. వి. రమణ విజ్ఞప్తి చేశారు. (కం)

రైతుల విద్యుత్ బకాయిలు: వాయిదాల్లో చెల్లింపు

(ఆంధ్రపత్రిక విలేకరి)
హైదరాబాద్, మార్చి 23

విద్యుత్ బకాయిలు వున్న రైతులకు వాయిదాల పద్ధతిపై వాటిని చెల్లించే సౌకర్యం కల్పించబడిందని, మొదటి వాయిదా చెల్లించిన వెంటనే విద్యుత్ సరఫరా పునఃప్రారంభానికు వీలు కల్పించినట్లు ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు సోమవారం ఉదయం శాసన సభకు తెలియజేశారు.

బకాయిలు చెల్లించని రైతుల కు విద్యుత్ కనెక్షన్ తొలగించడం వల్ల ఉత్పన్నమైన పరిస్థితి గురించి సభ కార్యక్రమం నిబంధన 329 వ నిబంధన కింద ఇం. కాం. సభ్యుడు శ్రీ డి. నరసింహారెడ్డి శ్రీ కె. నరసింహారెడ్డి శ్రీ కోండా లక్ష్మారెడ్డి మంత్రి దృష్టికి తెచ్చారు.

మంత్రి శ్రీ భాస్కరరావు ఒక ప్రకటనచేస్తూ రైతులదగ్గ విద్యుచ్ఛక్తి మండలికి బకాయిలు పేరుకు పోయాయని, టారిఫ్ తగ్గించాలని రైతులు ఆందోళన చేస్తున్నారని చెప్పారు. గత ఏడాది ప్రకృతి వైపరీత్యాలవల్ల రైతులు దెబ్బతిన్నారని అందువలన బకాయిలను 6 నెలసరి సులభ వాయిదాలపై చెల్లించే ఏర్పాట్లు చేసినట్లు ఆర్థికమంత్రి చెప్పారు.

రైతులపట్ల రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి ఉదారంగా వ్యవహరిస్తుందని, బకాయి ప్రథమ వాయిదా చెల్లించగానే, విద్యుత్ కనెక్షన్ ఇవ్వబడుతున్నదని శ్రీ భాస్కరరావు పేర్కొన్నారు.

డోన్ సమితి వి.డి.ఓకు 2 సం॥ల జైలు శిక్ష

కర్నూలు, మార్చి 23:

ద్రోణాచలం వంద్యాంతి సమితిలో పని చేస్తున్న వి. డి. ఒ. శ్రీ భాస్కర్ సాహెబ్‌కు ద్రోణాచలం మున్సిఫ్ మేజస్ట్రేట్ శ్రీ బాలమహాలింగం 2సం॥ల కఠిన కారాగారశిక్ష మరి 3 వేల నగదు జరిమానా విధించారు. పోలీసుల కథనం ప్రకారం నిందితుడు భాస్కరసాహెబ్ ద్రోణాచలం సమితిలో వి. డి. వోగా పని చేసేదాడని అప్పుడు యన్. ఆర్. ఇ. డి. పథకం క్రింద పనులకు కేటాయించిన రు. 2 లక్షల బియ్యాన్ని గుంతకల్ యస్.సి.బి. గోదాముల నుండి సమితికి తరలించి దాన్ని అధికారులు ఈ తనికి అప్పగించారని కానీ దీనికి బదులుగా ఈ వీ. డి. ఒ. ఆ బియ్యాన్ని అతను అక్కడే కొందరు వ్యాపారస్తులకు అమ్మాడని అది అప్పుడు అధికారులు పోలీసులకు ఫిర్యాదుచేయగా వారు ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని అప్పుడు భాస్కరసాహెబును అరెస్టు చేశారనీఇది 81 మే 20నజరిగినట్లు తెలిసినది. అప్పటి ఈ బియ్యం కుంభకోణం ఈ జిల్లాలో పెద్ద సంచలనం కలిగించిందనీ టౌన్ పోలీసు యస్. ఐ శ్రీ శేషశంకర్‌రెడ్డి తెలిపారు. (కం)

నిర్మాణ సంస్థ రద్దు కాదు

(ఆంధ్రపత్రిక విలేకరి)
హైదరాబాద్ మార్చి 23:

ఆంధ్రప్రదేశ్ నిర్మాణ సంస్థను వెంటనే రద్దు చేయడం జరగదని ప్రస్తుతం ఈ సంస్థ నిర్వహిస్తున్న పనులన్నీ పూర్తి చేయడం జరుగుతుందని సిటీ పాడుదల శాఖ మంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి సంగళవారం శాసన సభలో తెలియజేశారు.

ఈ సంస్థను రద్దు చేయడం గురించి మహ్మద్ రజబ్ అలీ (సి పి ఐ) ప్రభృతులు 329 వ నిబంధన క్రింద సభలో ప్రస్తావించగా, ఈ సంస్థలో 2,50 మంది పని చేస్తున్నారని. వారిలో 45 మంది ఇతర శాఖల నుంచి డెప్యుటేషన్‌పై వచ్చిన వారున్నారని మంత్రి చెప్పారు డెప్యుటేషన్‌పై వచ్చిన వారిని అయా శాఖలకు తిరిగి పంపడం జరుగుతుందని. లక్కిన ఉద్యోగి లెవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారిని ఇతర శాఖల్లోకి తీసుకునే ఏర్పాటు జరుగుతుందని అయన హామీ ఇచ్చారు. అన్ని విషయాల గురించి చర్చించడానికి ఈ నెలలోనే ముఖ్యమంత్రి సమక్షంలో సమావేశం ఒకటి ఏర్పాటు చేస్తున్నామని అయన తెలిపారు.

ఎట్టి పరిస్థితిలోనూ సిబ్బందికి అన్యాయం జరగనీయమని అయన హామీ ఇచ్చారు.

దుర్గంధం వెదజల్లే పాలక్యానులు

హనుమాన్ జంక్షన్, మార్చి 23: ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ వారు సరఫరా చేసే పాల సీసాలలో బొద్దింకలను, ఎలుక పిల్లలను అనేకం గతంలో చూసాం. వారి యొక్క నడవడిక మారిందా అంటే మారిన దోరణి మాత్రం ఇంకా మారలేదని ఇప్పుడు జరుగుతున్న కొన్ని సంఘటనలు నిరూపిస్తున్నాయనే చెప్పవచ్చు.

హనుమాన్ జంక్షన్ పాల శీతల కేంద్రం నుండి పాల సేకరణ కేంద్రాలకు పాలను నింపుకోవడానికై వెళ్లే పాల క్యానుల పరిస్థితిమాత్రం తెలుస్తుంది. పాల శీతలకేంద్రంలోని సిబ్బంది నిర్లక్ష్యం వలన పాల సేకరణ కేంద్రాలనుండి వచ్చే పాల క్యానులను శుభ్రపరచకుండా మరలా వాటినే పాల సేకరణ కేంద్రాలకు పంపినపుడు పాల క్యానుల లోపల భాగంలో పేరుకుపోయి వున్న మురికి వలన చెడు వాసన కూడా బాగా వచ్చుచున్నదని రైతులు చెప్పారు. దానివలన పాలు కూడా చెడి పోవటానికి కూడా అస్కారం ఉన్నదని తెలుస్తుంది.

17 వ తేది ఉదయం ఈ పాల క్యానుల పరిస్థితి మా విలేకరి ప్రత్యక్షంగా చూడగా చెడు వాసన కొడుతూ లోపల పేరుకుపోయి వున్న మురికి కూడా కనబడింది.

ప్రతి రోజూ పాల శీతల కేంద్రంలో ప్రతి క్యానును సిబ్బంది వేడి నీటితో కడిగి తదుపరి స్టీమ్‌తో శుభ్రపరచాలి. కాని హనుమాన్ జంక్షన్ పాల శీతల కేంద్రంలో అన్ని పద్ధతి పాయాలున్నా ఇదేమి చెయ్యరో కాబోలు!(క)

పెండ్లి సంబంధాలు

పెండ్లి అబ్బాయికా, అమ్మాయికా తెల్పుచూ అడ్రస్ వ్రాసి 50 పైసల కవరు "క్రాంతిపథ మెట్రిమోనీ" గుంటూరు-1కు పంపి నివరాలుపొంది మీబిడ్డ పెండ్లి పూర్తి చేసికోండి.

గమనిక

ది 11-3-83 నాడు 7వ పేజీలో ఈ దినపత్రికలో ప్రకటించబడిన సంస్మరణ ప్రకటన యస్. యస్. వి. ప్రసాదరావుగా గమనించగలరు.

డిఫెన్స్ రిసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లేబొరేటరీ
హైదరాబాద్—500258.

టెండరు నెం. DRDL/61/0062/21/83— ఒక రబ్బర్ ఎక్స్‌ట్రూడర్‌ను సరఫరా చేయుటకై 6-5-83 తేదీవరకు సీలు వేసిన టెండర్లు డైరెక్టర్, డి ఆర్ డి ఎల్ వారిచే కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రూ. 30,000. గమనిక:- ఈ మెషిన్‌ను పూర్తిగా సరఫరా చేసి, అసెంబ్లీ చేసి, టెస్టులు బిగించవలెను. మెషిన్‌కు విత్ బో మవుంట్స్ ఏర్పాటు చేయుట ద్వారా ఏ విధమైన పునాది చేయవలసిన లేదనే సామగ్రి పనికిమాటుకు సిద్ధంగా వుండేటట్లు చేయాలి. టెండరు ఫారం ఖరీదు రు 2 సు పోస్టల్‌ఆర్డర్‌ద్వారా చెల్లించాలి. టెండరు డాకుమెంట్లు జారీ చేయుటకు ఆఖరు తేది 20-4-83. ఇతర వివరములకు 23.2.83, 2/9/16/23.3.83 తేదీలు గల ఇండియన్ ట్రేడ్ జర్నల్‌లను చూడవలెను.

davp 686(320)/82

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్

సివిల్ ఇంజనీరింగు డివిజను

ఈక్రింది వాటికై సరియైన తరగతి కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు నోటీసు నెం. CED/CNE/62/82—83 ఎస్.పి.ఆర్.యు. బి. & ఎస్.టి.ఇ.ఎస్., శ్రీహరికోట యందు గల వివిధ భవనములకు పీరియాడికల్ సర్వీసులు — తిరిగి పెయింటింగు చేయుట. అంచనా ఖరీదు రు. 1,69,500. నిబంధనలు మరియు టెండరు డాక్యుమెంట్లకై రూ. 29 & 4½% ఎస్‌టి చెల్లించి సరియైన తరగతి కాంట్రాక్టర్లుగా రిజిస్ట్రేషన్ యొక్క రుజువును చూపి 18—3—83 నుండి 1—4—83 వరకు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగు డివిజన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్‌స్పేస్, శ్రీహరికోట-524124 నుండి పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లు పోస్టు ద్వారా పొందగోరువారు పంపు అభ్యర్థనతో అక్కౌంట్సు ఆఫీసర్-II, సి. ఇ. డి./శ్రీహరికోట వారి పేర్లు చేసుకొన్న మనియార్డర్ లేదా డిమాండు డ్రాఫ్టును జతపరచి పంపవలెను. టెండర్లు 4-4-83 నాడు మ. 3 గంటల వరకు అందుకోబడి, అదే రోజున మ. 3 గంటల తర్వాత హాజరైన టెండరుదార్లు వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. ధరావత్తు సొమ్ము రూ. 4240.

davp 643(313)/82

మండల పరిషత్ అధ్యక్షుడు
గ్రామపంచాయతి కార్యాలయము
అదిలాబాద్ జిల్లా.
ఆర్.సి. నెం. 40/టిఎం/83
తేది 16-3-83

టెండరు నోటీసు

ఇందు మూలముగా తెలియ జేయునది ఏమనగా ఎలక్ట్రికల్ ఎం.వి. ట్రాన్సుఫార్మర్ సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు డీలర్లనుండి లేదా సప్లయిదార్ల నుండి తేది 30—3—83 మ. 2 గం. లోగా ఆఫీసుకు పంపకోరడమైనది. అదే రోజు సా. 5 గంటలకు డీలర్ల సమక్షములో టెండర్లు తెరువబడును. ఎట్టి కారణము లేక టెండరును నిరాకరించుటకు లేదా పొడిగించుటకు కార్యనిర్వాహక అధికారికి అధికారము గలదు.

నోటు: వివరములకు ఆఫీసు పని సమయములలో తెలుసుకొనగలరు.

కార్యనిర్వహణ అధికారి
గ్రామ పంచాయతి, మందమర్రి.

తంతి-తపాలా శాఖ

టెండర్లు కోరుతూ ప్రకటన

అనంతపూర్ (పోస్టల్) వద్ద సిబ్బంది క్వార్టర్లు, టైప్-I 11 నెంబర్లు, టైప్-II 6 నెంబర్లు, టైప్-III 11 నెంబర్లను లోపలి సర్వీసులతోసహా (II వ దశ) నిర్మించుట కొరకై సి&టి. సివిల్‌విభాగం, సి. డబ్ల్యు. డి, సి. డబ్ల్యు. డి., ఎం. ఇ. సి. మరియు రైల్వేలకు చెందిన ఆమోదిత మరియు అర్హత గల కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన అయిటం రేటు టెండర్లు ఎగ్జిక్యూటివు ఇంజనీరు, సి & టి సివిల్ డివిజను నెం. II, బర్కత్‌పురా, హైదరాబాదు — 500 027 వారిచే కోరబడుచున్నవి. అంచనాఖరీదు రు. 1183275. దరావత్తు సొమ్ము రూ. 20,000. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు: రూ. 41-20. టెండరు డాక్యుమెంట్ల జారీకై ఆఖరు తేది 12—4—1983 మ. 3 గంటలు.

గత పదేండ్ల కాలంలో కనీసం ఒక్కొక్కటి రు. 10 లక్షలు విలువగల రెండు భవనములు పనిని లేదా అంతకు మించి మరియు మొత్తం సీద రూ. 20 లక్షలు లేదా అంతకు మించి విలువగల ఈ తరహా పనిని సంతృప్తికరంగా నిర్వహించిన ఆమోదిత మరియు అర్హత గల కాంట్రాక్టర్లు మాత్రమే టెండరు ఫారములకై దరఖాస్తులు చేయుటకు అర్హులు. కాంట్రాక్టర్లు సదరు టెండరు డాక్యుమెంట్లు పొందుటకై కంటీవలి ఖాతాపుస్తకాలు క్లియరెన్స్ సర్టిఫికేటును ఇంజినీర్ ఇన్ చార్జి వారి పై చేయబడి అంతవరకు నిర్వహించిన పనుల జాబితాలో గల తమకుగల అనుభవంను తెల్పు సర్టిఫికేట్/సెర్టిమోనియల్స్ టెండరు దరఖాస్తులో దాఖలుపరచవలెను. టెండర్లు తేది 14-4-1983 నాడు మ. 3 గం. వరకు అందుకోబడి, అదే రోజు మ. 3-30 గం. లకు తెరువబడును.

కావలెను

జంట నగరాలలోని ముఖ్యమైన చౌరస్తాలలో ఆంధ్రపత్రిక (దినపత్రిక) ఉదయం, మరియు సాయంకాలం వేళల్లో అమ్ముటకు ఉత్సాహం గల వ్యక్తులు ఈ క్రింది వారిని సంప్రతించగలరు.

మేనేజర్
ఆంధ్రపత్రిక
బషీర్‌బాగ్ - హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ

ప్రాజెక్టు డివిజన్, సిర్పూర్ కాగజ్‌నగర్-504 296.

జిల్లా: అదిలాబాద్ (ద. మ. రైల్వే)

ప్రాజెక్టు కార్యాలయము: డి-13 మరియు ఒ-14, ఆర్.ఆర్.టి. క్యాంపు, సిర్పూర్ కాగజ్‌నగర్— 504 296, జిల్లా: అదిలాబాద్.

అమ్మకం నోటీసు

కాగజ్‌నగర్ ప్రాజెక్టు డివిజన్‌లోని సమీపాన తెలుపబడిన కూపులో స్థాపు చేరబడివున్న వంటచెరకు యొక్క వేలము, ప్రాజెక్టు ఆఫీసర్ వారి కార్యాలయములో తేది 28—3—1983 న ఉ. 11-00 గంటలకు నిర్వహించబడును. కొనుగోలుదారులు, దిగువ తెలిపిన సదరు సరుకును కూపులలో తనిఖీ చేసుకొనవచ్చును, మరిన కావలసిన వివరములు దిగువ సంతకముదారునుండిగాని లేదా లాగింగ్ మరియు ప్లాంటేషన్ మేనేజర్, కాగజ్‌నగర్, సిర్‌పూర్ II మరియు భూపాలపట్నంలోనుండిగాని పొందవచ్చును.

క్రమ సంఖ్య	రేంజి	కూపు పేరు	ఉత్పత్తి (వంటచెరకు)	స్ట్రిప్ టెండర్	మొత్తము క్యూ.మీ.లో
1)	సిర్‌పూర్	డోంకిని	వంటచెరకు	IV	500
2)	"	ఢోర్‌సెల్లి	"	II	500
3)	భూపాలపట్నం	భూపాలపట్నం	"	III	400
4)	"	కేశవపట్నం	"	II	500
5)	"	"	"	III	500
6)	కాగజ్ నగర్	కడంబ	"	III	500
				మొత్తము:	2900

నోటు:— పైన తెలుపబడిన వంటచెరకు యొక్క మొత్తములు ఉజ్జాయింపులు మాత్రమే. సరియైన వివరములు అమ్మకంసమయంలో ప్రకటించబడును.

ప్రాజెక్టు ఆఫీసర్
ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్,
సిర్పూర్ కాగజ్‌నగర్.

DIPR No. 170/advt -I/C3/83

సినిమా వ్యామోహంతో...

ఏలూరు, మార్చి 23: సినిమాల్లో చేరాలన్న వ్యామోహంతో మద్రాసు వెళ్ళిన ఇద్దరు ఆడపిల్లలకు ఏలాంటి గతి వచ్చబోలు, తిరిపోయింది? ఒకసంఘటనవల్ల అర్థమవుతున్నది.

ఇక్కడ గూడ్సు షెడ్ రోడ్డులో కావూరం వుంటున్న శ్రీమతి అనమాయ సినిమాల్లో చేర్పిస్తానని చెప్పి, ఇద్దరు ఆడ పిల్లలు జనవరి నెల్లో, లక్ష్మి, (14), గుబ్బల రామవమ్మ (18) లను మార్చి 8 న తేదీన మద్రాసు తీసుకు వెళ్ళి సినిమాల్లో చేర్పించడానికిబదులు వ్యభిచార గృహంకు వెయ్యి రూపాయలకు అమ్మివేశారుఅందట.

ఇంతలో ఆ యువతుల తండ్రి తమ కుమార్తెల అదృశ్యం విషయం పోలీసులకు ఫిర్యాదు చేయడం, వారు వలవన్నడంతో ఈ విషయాలు తెలిసిన అనమాయ ఆ యువతులిద్దర్ని వెంటనే మద్రాసునుండి విజయవాడకు తీసుకువచ్చి విజయవాడ రైలు స్టేషనులో దింపి పరారైంది.

ఆ మిద్దర్ని మద్రాసు రవూ సినిమా పేలు వద్ద మన్న వ్యభిచార గృహంకు అమ్మ చూపిందని ఆ యువతులు చెప్పారు.

రెండవ టౌన్ సబ్ ఇన్‌స్పెక్టరు అబ్దుల్ రెహమాన్ దర్యాప్తు చేస్తున్నారు. (వి)

అత్తింటికెళ్ళిన స్త్రీ నదిలో శవమై తేలింది!

నిడదవోలు, మార్చి 23 : సత్యవాడ వాస్తవ్యులు శ్రీ పెన్మత్స విశ్వనాథ రాజు రెండవ కోడలు శ్రీమతి వెంకట లక్ష్మీసర్వాయమ్మ (20) శవం గొస్తనదిలో తేలి వుండగా తణుకు పోలీసులు కనుగొన్నారు.

శవ పరీక్ష జరిపించగా 4 రోజులక్రితం చనిపోయినట్లు వైద్యులు ధృవపరచారు. శరీర భాగములను నిపుణుల పరీక్షార్థము భద్రపరచినారు. తణుకు పోలీస్ ఇన్‌స్పెక్టరు శ్రీ విజయ భాస్కర కుమార్ పర్యవేక్షణలో దురుకుగా దర్యాప్తు సాగిస్తున్నారు.

పూర్వకథ లూనిధంగా వుంది. విశ్వనాథ రాజు రెండవ కుమారునికి 4 సంవత్సరాలక్రితం మోగల్లుకు చెందిన వెంకట లక్ష్మీ సర్వాయమ్మతో వివాహం జరిగింది. వసువు కుంకుమ క్రింద పుట్టింటివారు అరఎకరం భూమి యిచ్చారు. తర్వాత భర్త చనిపోయాడు. నాటినుండి సర్వాయమ్మ పుట్టింటనే వుంటోంది. భర్త తాలూకు వాటా 1—75 సెంట్ల భూమి యీమెకు సంక్రమించింది.

మార్చి 6వ తేదీన విశ్వనాథరాజు మోగల్లు వెళ్లి అత్తగారు చూడాలంటోందని చెప్పి ఆమెను సత్యవాడకు తీసుకువచ్చారు, ఏమి జరిగిందో తెలియదు. 14న పిల్ల కనుపించుట లేదని పుట్టింటి వారికితెలియచ్చారు. పెత్తండ్రి బంధువుల యిండ్లు, అన్నివాకలు చేసి చివరకు తణుకులోపోలీసు రిపోర్టు యిచ్చారు.

తణుకులో లభ్యమైన శవం అచేదిగా గుర్తించడం జరిగింది.

పెత్తండ్రి చెప్పిన ప్రకారం యిది ఆత్మహత్య కాదని, ఆత్మహత్యకు పాల్పడవలసిన పరిస్థితి ఆమెకు లేదని, యిది హత్యే అని అనుమానించారు. మోగల్లుకుండి వచ్చేటప్పుడు పిల్ల శరీరముపై బంగారు వస్తువులున్నాయనీ, శవం మీద 2 ఇత్తడి నాజాలు మాత్రమే వున్నవని తెలియుచున్నది.

తణుకు పోలీసులు విచారించుటకు సత్యవాడ వెళ్లగా విశ్వనాథ రాజుగాని, పెద్దకుమారుడు కాని దొరకలేదు. కుటీరలో నున్నట్లు, తెలియుచున్నది.

చనిపోయిన సర్వాయమ్మకు పిల్లలు లేరు.

బందరు, మార్చి 22 : బందరు తాలూకా పల్లపోలు గ్రామంలో 13 సం.ల బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన గ్రేడ్—2 తెలుగు పండిట్ శ్రీ వీరం జయరావు అనే టీచరుపై ఫిర్యాదు రాగా, తాలూకా సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ఎస్. ఎస్. మూర్తి దర్యాప్తు చేస్తున్నారు. (వి)



దక్షిణ ధ్రువానికి వెళ్ళిన భారత రెండవ యాత్రా బృందం దక్షిణ గంగోత్రి' దగ్గర ఏర్పాటు చేసుకున్న శిబిరం విమానంనుండి దానిచుట్టూ పడవేసిన ఆహార సప్లయ్‌ల బంగీలు చిత్రంలో చూడవచ్చు. ఈ నెల 21 న భారత బృందం తిరిగి వచ్చింది

పంచాయతీరాజ్ సంస్థల డిప్లొమా ఇంజనీర్ల సమస్యలు త్వరలో పరిష్కారం: మంత్రి హామీ

హైదరాబాద్, మార్చి 23: పంచాయతీ రాజ్ సంస్థల లోని డిప్లొమా ఇంజనీర్ల ప్రమోషన్లు : యామకాలు, తదితర దీర్ఘకాల సమస్యలకు అవధిగ యోగ్యమగు పరిష్కారానికి ఒక రూపాన్ని కొద్ది రోజులలో యేర్పరచ గలరని పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కరణం రామచంద్ర రావు హామీ ఇచ్చారు. ఈ శాఖలలో డిప్లమా ఇంజనీర్ల 6వ వార్షికోత్సవ సభలో అధ్యక్ష ఉపన్యాసమిస్తూ మంత్రి శ్రీ రామచంద్రరావు, ఇతర శాఖల లోని డిప్లమా ఇంజనీర్ల కన్నా ప్రత్యేకమైన పరిస్థితులు ఎదురవుతున్నాయన్న మాట యదార్థమేనని అంగీకరించారు.

"మీ సమస్యల గురించి ఏమాత్రము అవగాహనలేని ఈ ప్రభుత్వానికి కొద్దిగా వ్యవధి ఇవ్వండి, ఆర్థిక పరమైన ఇబ్బందులు లేకుండా అపరిష్కృతమైన సమస్యలు సత్వరి పరిష్కారానికి దృఢ సంకల్పముతో అధికారులు కృషి చేస్తున్నారు. పరిష్కారానికి ఒక స్వయం ఏలు శాసన సభా సమావేశాలు ముగిసిన కొద్ది రోజులలో రూపొందించ గలుగుతుంది" అని శ్రీ రామచంద్రరావు పేర్కొన్నారు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ హాలులో జరిగిన ఈ సభకు చీఫ్ ఇంజనీరు (పంచాయతీరాజ్ శాఖ) శ్రీ యు. ఆర్. కె. మూర్తి హాజరయ్యారు. పంచాయతీరాజ్ సంస్థలో పనిచేస్తున్న సాంకేతికపరమైన సిబ్బంది కృషి సంతృప్తికరముగా వున్నదని, అయితే మరింత శ్రద్ధతో సమర్థవంతముగా పని చేస్తూ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలని శ్రీ మూర్తి ఉద్బోధించారు. సంఘాధ్యక్షులు శ్రీ దామోదర రెడ్డి స్వాగతం పలికారు. ప్రధాన కార్యదర్శి తన నివేదికను సభకు సమర్పిస్తూ, పభుత్వం అంగీకరించినప్పటికి అమలుచేయక అపరిష్కృతముగా ఉన్న సమస్యల పట్ల తమ సభ్యులు ఆందోళన చెందుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషను శాఖలోని డిప్లమా ఇంజనీర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. యల్. యన్. రెడ్డి ప్రసంగిస్తూ, పంచాయతీరాజ్ శాఖలోనే 900 డిప్లమా ఇంజనీర్లు రిటైరు అయేదాకా కొత్త వారి నియామకాలు జరపరాదన్న ప్రభుత్వ ఆదేశాల వల్ల రాష్ట్రము లోని 43 పాలిటెక్నిక్ కళాశాలల్లో సాలీనా ఉత్తీర్ణులయిన 4300 డిప్లమా ఇంజనీర్లకు ఉపాధి ఏవిధముగా దొరుకుతుందో వునఃపరిశీలన చేయాలని సూచించారు

శ్రీ డి. వెంకటేశ్వర్లు (ఉప కార్యదర్శి, స్వాగతం పలికారు. కార్యవర్గ సభ్యుడు శ్రీ షాహేద్ వందన సమర్పణ చేశారు.

పరీక్షల బహిష్కరణకు ఇంటర్ విద్యార్థుల సంఘం హెచ్చరిక

హైదరాబాదు, మార్చి 23: ఆంధ్రప్రదేశ్ ఇంటర్‌మీడియేట్ విద్యార్థుల కార్యాచరణ సంఘం కోర్కెలను సాధ్యమైనంత త్వరలో తీర్చని పక్షంలో సంఘం తన సభ్యులకు, విద్యార్థులకు పరీక్షలను బహిష్కరించవలసిందిగా పిలుపు ఇస్తుందని సంఘ అధ్యక్షుడు శ్రీ జి. ఆర్. శేషగిరిరావు హెచ్చరించారు.

సంఘం మంగళవారం ఇక్కడ అత్యవసర సమావేశం జరిపి, విద్యార్థుల సమస్యలు, వారికి సంబంధించిన వివిధ విషయాలను చర్చించింది. సమావేశానికి శ్రీ శేషగిరిరావు అధ్యక్షతవహించారు.

రామన్న ఇంటర్‌మీడియేట్ పరీక్షలకు లెక్చరర్లను ఒకచోటనుంచి మరోచోటికి మార్చడంపట్ల ఆందోళన వెలిబుచ్చుతూ సంఘం ఒక తీర్మానం చేసింది. విద్యామంత్రి జోక్యం కల్పించుకుని ఇబ్బందులన్నీ తీసుకోకుండా ఇంటర్‌మీడియేట్ పరీక్షలు అదే తేదీలలో నిర్వహించాలని సంఘం విజ్ఞప్తి చేసింది

ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సమస్యను పరిష్కరించాలని విద్యామంత్రికి విజ్ఞప్తిచేస్తూ సంఘం మరొక తీర్మానం చేసింది. మరొక తీర్మానంలో సంఘం సమస్యను చర్చలద్వారా పరిష్కరించుకోవాలని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లకు విజ్ఞప్తి చేసింది.

కౌలుదార్ల స్వాధీనంలో లేని భూములనే వేలం వేస్తాం: మంత్రి స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23: కౌలుదార్ల వద్దలేని దేవాలయ భూములనే ప్రభుత్వం వేలం వేస్తుందని దేవాదాయ శాఖ మంత్రి శ్రీ పరిటాల అంజయ్యలు మంగళవారం శాసనమండలిలో వెల్లడించారు.

శ్రీ నుంకర సత్యనారాయణ అడిగిన ప్రశ్నపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి జవాబిస్తూ రైతాంగం వద్దగల దేవాలయ భూములను ప్రభుత్వం వేలం వెయ్యదని చెప్పారు.

రైతుల వద్ద ఎన్ని ఎకరాల భూమి ఉంది? రైతుల అధీనంలో ఎన్ని ఎకరాల భూమి లేదని శ్రీ ఎం. జె. మాణిక్యరావు అడగ్గా, అదివేరే ప్రశ్నవేస్తే సమాధానం చెబుతామని మంత్రిఅన్నారు.

కౌలుదారులు, రైతులు తేడా ఏమిటని శ్రీ ముప్పనేని శేషగిరిరావు అడిగారు.

కౌలుదార్లు దగ్గర లేని భూములు దేవాదాయ శాఖ అధీనంలో ఉంటాయని, పాటిలో సేద్యానికి పనికిరాని భూములను ప్రభుత్వం అమ్ముతుందని మంత్రి చెప్పారు.

సభ్యులు అడిగిన అనేక అనుబంధ ప్రశ్నలకు మంత్రి స్పష్టమైన సమాధానాలు ఇవ్వకపోవడంతో మాటి ప్రశ్నలకు గూడా మంత్రులు సరిగా సమాధానాలు చెప్పకపోతే ఏమి చెయ్యాలో అర్థం కావడంలేదని శ్రీ రోశయ్య అన్నారు.

సమాధానం చెప్పడం చేతగాదని చెబితే ప్రశ్నలు అడగబోమని శ్రీ డి. శివరామరాజు అన్నారు.

దేవాలయ భూములను కౌలుదారీ చట్టం నుండి మినహాయిస్తామని మంత్రి ప్రకటించినట్లు పత్రికలలో వార్త వచ్చిందని శ్రీ బసవపున్నయ్య అడిగారు.

ఆ విషయం పరిశీలనలో ఉందని మంత్రి చెప్పారు.

దేవాలయ భూములను వేలం వేస్తే నిత్య నైవేద్యాలు, దీపారాధనకు ఏమి చర్యలు తీసుకుంటారు? గుడులు కూడా వేలం వేస్తారా? అని బి. జె. పి. నాయకుడు శ్రీ జువూడి యజ్ఞనారాయణ అడిగారు.

అలాంటిది లేదని మంత్రి అన్నారు.

పంచాయతీరాజ్ సంస్థల డిప్లొమా ఇంజనీర్ల సమస్యలు త్వరలో పరిష్కారం: మంత్రి హామీ

(పేజీ 3 తరువాత)

అనుభవులని ఈ ప్రభుత్వానికి కొద్దిగా వ్యవధి ఇవ్వండి, ఆర్థిక పరమైన ఇబ్బందులు లేకుండా అపరిష్కృతమైన సమస్యలు సత్వరి పరిష్కారానికి దృఢ సంకల్పముతో అధికారులు కృషి చేస్తున్నారు. పరిష్కారానికి ఒక స్వయం ఏలు శాసన సభా సమావేశాలు ముగిసిన కొద్ది రోజులలో రూపొందించ గలుగుతుంది" అని శ్రీ రామచంద్రరావు పేర్కొన్నారు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ హాలులో జరిగిన ఈ సభకు చీఫ్ ఇంజనీరు (పంచాయతీరాజ్ శాఖ) శ్రీ యు. ఆర్. కె. మూర్తి హాజరయ్యారు. పంచాయతీరాజ్ సంస్థలో పనిచేస్తున్న సాంకేతికపరమైన సిబ్బంది కృషి సంతృప్తికరముగా వున్నదని, అయితే మరింత శ్రద్ధతో సమర్థవంతముగా పని చేస్తూ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలని శ్రీ మూర్తి ఉద్బోధించారు. సంఘాధ్యక్షులు శ్రీ దామోదర రెడ్డి స్వాగతం పలికారు. ప్రధాన కార్యదర్శి తన నివేదికను సభకు సమర్పిస్తూ, పభుత్వం అంగీకరించినప్పటికి అమలుచేయక అపరిష్కృతముగా ఉన్న సమస్యల పట్ల తమ సభ్యులు ఆందోళన చెందుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషను శాఖలోని డిప్లమా ఇంజనీర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. యల్. యన్. రెడ్డి ప్రసంగిస్తూ, పంచాయతీరాజ్ శాఖలోనే 900 డిప్లమా ఇంజనీర్లు రిటైరు అయేదాకా కొత్త వారి నియామకాలు జరపరాదన్న ప్రభుత్వ ఆదేశాల వల్ల రాష్ట్రము లోని 43 పాలిటెక్నిక్ కళాశాల్లో సాలీనా ఉత్తీర్ణులయిన 4300 డిప్లమా ఇంజనీర్లకు ఉపాధి ఏవిధముగా దొరుకుతుందో పునఃపరిశీలన చేయాలని సూచించారు

శ్రీ డి. వెంకటేశ్వర్లు (ఉప కార్యదర్శి, స్వాగతం పలికారు. కార్యవర్గ సభ్యుడు శ్రీ షాహేద్ వందన సమర్పణ చేశారు.

నైజీరియానుంచి భారతీయులు పంపే డబ్బు స్తంభన

లాగోస్, మార్చి 23: ఇక్కడ పని చేస్తున్న భారతీయులు, ఇతర విదేశీయులు తమ తమ దేశాలకు డబ్బు పంపడంపై నైజీరియా ప్రభుత్వము నిషేధాలు విధించింది. గత అక్టోబరు నుంచి డ్రాఫ్టులు పంపుకోలేక పోయామని భారతీయులు ఫిర్యాదు చేస్తున్నారు.

ప్రభుత్వం విదేశీ ఋణాలు చెల్లించాల్సి వస్తున్నందున, పాశ్చాత్య బాంకింగ్ కంపెనీల పత్రికికి లోనై విదేశీ ద్రవ్యం అధా చేసుకునే మార్గంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. కొన్ని బహుళ జాతి కంపెనీలు తమ వర్తక వ్యాపారాలు బంద్ చేశాయి.

ప్రభుత్వం సుమారు 500 కోట్ల డాలర్ల మేరకు విదేశీ ఋణాలు బకాయి పడి వున్నది. 16 మాసాలుగా చెల్లింపు లేకపోతున్నది. 1983 నైజీరియాకు చాలా గడ్డుకాలమని ఆర్థిక పరిశీలకుల భావం, గతంలో స్వేచ్ఛగా బదిలీ చేయడం, విదేశాల నుంచి విలాస వస్తువులను దిగుమతి చేసుకోవడం మూలంగా ఈ సంక్షోభం ఏర్పడింది.

మంచు బండలు దొర్లి పడగా 6 గురి మరణం

సిమ్లా, మార్చి 23: హిమాచల ప్రదేశ్‌లో నివిధ ప్రాంతాలలో మంచు బండలు దొర్లి పడినందున గత 36 గంటలలో 6గురు మరణించారు. మృతుల కుటుంబాలకు రు 100 చొప్పున తక్షణ సహాయాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఎంగిలోయలో మంచుబండ పడిపిల్లల్ల కల్లిదండ్రులకు రు 500 మంజూరు చేసింది

తేజ్‌పూరులో నిరవధిక కర్ఫ్యూ

గౌహతి, మార్చి 23 రెండు రోజులుగా సాగుతున్న అల్లర్ల మూలంగా ఉద్రిక్తత వ్యాపించినందున తేజ్‌పూరు, ఆ పరిసరాలలో నిరవధిక కర్ఫ్యూ విధించబడింది. ఈ అల్లర్లలో 25 మంది మరణించారు. తేజ్‌పూరులో సైన్యం కవాతు చేసింది.

పరిసర ప్రాంతాలలో దహనకాండ, దౌర్జన్య చర్యలు సాగాయని వార్తలందాయి. రక్షణ చర్యలు తీసుకోబడ్డాయి. పెక్కుమంది అరెస్టయ్యారు,

బహ్మపుత్రలోయ జిల్లాలలో "సహాయ నిరాకరణ ఉద్యమ" సాగింది. గౌహతిలో రోడ్లపై వాహనాలు కనుపించలేదు. మార్కెట్లు మూసివేశారు. రైళ్లు, విమానాలు నడుస్తున్నాయి.

గెలవండి 40,000 విలువైన బహుమతులు

ఎవన్ మిక్సర్-గ్రైండర్ క్విజ్ పోటీలో చేరండి.

ప్రథమ బహుమతి - రు. 2,500/- లేదా అంతే

రెండవ బహుమతి : లేదా తిర్జార్ లేదా రు. 1000/-నగదు

కన్సోలేషన్ బహుమతులు. (i) ఎవన్ మిక్సర్-గ్రైండర్ రు 280/- విలువ గల రకము (ii) ఆర్ ఎక్స్ ట్రాన్సిస్టర్-రేడియో రు 180/-లు. ఎవి 'వైట్-లింక్' అమ్మకాల ప్రోత్సాహ పథకం. మా ఎవన్ మిక్సర్-గ్రైండర్‌ని ప్రదానం, పాంచేట్టు చేసేందుకు ఎవి తంపెట్టాలు మాకు చేయవలసింది.

క్రింద ఇచ్చిన మూడు పదములలో మేము 9 నుంచి 17 పదము అన్న అంకెలను, ఎడమవైపు నుంచి మూడవ 39 పన్నిన పదంగా ఉపయోగించాము.

అదనపాదములు.

పద పదహేను కార్మికులు
పదిహేను పదమూడు తొమ్మిది
పన్నెండు పదకొండు పదహారు

ఎవరి పదంగా, మూడు 10 నుండి 18 వరకు అంకెలు, ఎడమ నుంచి మూడవ 42 పన్నిన పదంగా మూడు పదములలో ఉపయోగించండి. ఈ అంకెలు ఒకసారి మాత్రమే ఉపయోగించాలి

పదిండపదము : ఈ ఉదుటం నుంచి ఒక ఈ నుంచి పక్కకెక్కిన ఎండ్రిన

తెల్లవారితే మాకు, తిరాపోస్టే కార్డు మాకు వ్రాసి పంపవలసి కర్నిక పదిహేడు మాత్రాంకు బహుమతులు ఇస్తాము. పదిలాలు తెలియకపోతే పదేతంకు తెలియజేస్తాం యాదామాత్రం వారి పత్రము తుది పత్రిదిం.

మా నుంచి 15 రోజులలోగా పదిహేడు మా రదిశాను పంగిను లేదా పాంచేట్ మాత్రమే ప్రాయండి.

MODERN SALES CORPORATION
MZ 173/1 Shadipur New Delhi-110008

బోనస్ మీకు లభించునట్లు చూడండి.

1981-1982 మరియు 1982-1983 సంవత్సరముల లాభ సహిత జీవిత బీమా పాలసీల బోనస్ 1983, మార్చి 31 లెక్కల ప్రకారం నిర్ణయించబడును.

ఈ బోనస్ అందుకునేందుకు మీ పాలసీల అన్ని ప్రీమియములు సకాలములో చెల్లించి మీ పాలసీని నిలబెట్టుకోండి.

అన్నిలాభ సహిత పాలసీలను మార్చి 31 న గాని, అంతకంటే ముందరగాని తీసుకుంటే పైన చెప్పిన బోనస్‌కు మీరు అర్హులు.

సంవత్సరమునకు వెయ్యి రూపాయలకు, లాభ సహిత పూర్తి జీవిత బీమా 35 రూ/- మరియు లాభ సహిత ఎండోమెంట్ పాలసీలకు 28 రూ/- చొప్పున 1981 మార్చి 31 న బోనస్ లెక్కల ప్రకారం నిర్ణయించిరి.

ఈ రోజే ఇన్సూర్ చేయండి. మీ పాలసీలను నిలబెట్టుకోండి.

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

RADEUS/LIC/483

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna, Phones : 36992, 35867.

విద్యారంగంలో అభివృద్ధికి నోచుకోని జనగామ

జనగామ మార్చి 23: జనగామ పట్టణం చేర్యాల కాదే కండ్లే అలేరు, మణువురం తాలూకాలకు కేంద్రంగా ఉన్నా విద్యావిషయమై అభివృద్ధి మాత్రం నత్తనడకగా సాగుతోంది. పట్టణంలో దాదాపు 800 మంది బాలబాలికలు వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. బాలికల కోసం రెండు వసతి గృహాలు కూడా పట్టణంలో ఉన్నాయి. అయితే బాలికలకుమాత్రంప్రత్యేకమైన పాఠశాల లేదు. 5సంవత్సరాల క్రితంప్రారంభించిన ఆంధ్రదాషాభివర్ధిని డిగ్రీ కళాశాలలో ఇప్పుడు పనికి సైన్సు తరగతులు ప్రారంభించడం జరగలేదు. అందువలన సైన్సుల చదవాలనుకున్నవారు ఇతర ప్రాంతాలకు పోవలసి వస్తున్నది.

జనగామలో ఒక ఇండస్ట్రియల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థులు కోరుతున్నా అది అరణ్యరోదనమే అయింది. స్థానిక నాయకులు కానీ, గత్రంలో ఈ జిల్లాకు చెందిన శ్రీ టి. హయగ్రీవాచారి సాంకేతిక విద్యా శాఖా మాత్యులుగా ఉండికూడా ఏమీ ఈ విషయంలో శ్రద్ధ చూపలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. సాంకేతిక శిక్షణకు నేడు ఉద్యోగవకాశాలు ఎక్కువగా ఉండం వలన ఈ శిక్షణ పొందిదానికి వరంగల్ వెళ్ళవలసి వస్తోంది అక్కడకూడా సీట్లు పరిమితంగా ఉండడం వలన దొనేషన్లు చెల్లించి ప్రయివేటు సంస్థలలో చేరవలసి వస్తోంది.

జనగామ జూనియర్ కళాశాలలో ఉర్దు మీడియం భాషలు ప్రారంభించాలని కళాశాల ఏర్పడని నప్పటి నుంచి విద్యార్థులు మొరపెట్టుకుంటున్నా ఇప్పటి వరకు అది ప్రారంభించటం జరగలేదు. ఇక వసతిపిలయలలో కూడా ఇక్కడి పాఠశాలలు కళాశాలలు ఇబ్బందికి గురి అవుతున్నాయి. బాలికలని వసతి నదుపాయాలతో పరిమితిని మించి విద్యార్థులతో నామమాత్రంగా నడుస్తున్నాయి.

జనగామలో బాలికలకోసం ప్రత్యేకంగా ఒక పాఠశాలను ఏర్పరచాలని, డిగ్రీ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని సైన్సుతరగతులను ఏర్పరచాలని జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దు మీడియం, [illegible] ప్రారంభించాలని, జనగామలో ఒక ఐ. టి. ఐ. ని ఏర్పరచాలనిపట్టణ తెలుగుదేశంఅధ్యక్షులు శ్రీ అకుల వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. (కం)

లైబ్రరీలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం

గుంటూరు, మార్చి 23: అనంతపురంజిల్లా గ్రంథాలయసంస్థ సర్వసభ్య సమావేశం. సంస్థచైర్మన్ శ్రీ బి. టి. యల్. యస్. చౌదరి అధ్యక్షతన జరిగింది. 1982-83 సంవత్సరం పనిరించిన బడ్జెట్ అంచనాలను 1983-84 సంవత్సరపు వార్షిక బడ్జెట్ అంచనాలను ఈ సమావేశం ఆమోదించింది.

1982-83 వ సంవత్సరపు బడ్జెట్‌లో వివిధ పద్దులక్రింద రు. 8,55,100 అవసరంకాగా డైరెక్టర్ మంజూరుచేసిన మొత్తం బాలనిండున రు. 62,600 అదనపు మొత్తాలను మంజూరు చేయాలని. 1983-84 సంవత్సరానికి వివిధ పద్దులక్రింద రు. 15,23,210లు అవసరమని సమావేశం కోరింది.

ఈ సంవత్సరం జిల్లాలో ఎయిడెడ్ గ్రంథాలయాలకు ప్రభుత్వ సహాయాన్ని తగించవద్దని శ్రీ బత్తుల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సభ్యులు తీవ్ర నిరసన తెలియజేశారు. ఎయిడెడ్ లైబ్రరీలకు ప్రభుత్వ సహాయాన్ని పెంచవలసినదిగా కోరుతూ, ప్రతిపాదన కనీసం వేయిరూపాయలైనా గ్రంథాలయాల నిర్వహణకు అవసరమని, ఆ మేరకు ప్రభుత్వం ఎయిడెడ్ లైబ్రరీలకు ఆర్థిక సహాయం అందచేయాలని వారు కోరారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ భవనాలు, పుస్తకాలు అగ్నిచల్ల, తుపానులవల్ల నాశనమవుతున్నాయని, ఇలా జరక్కుండా భీమాచేసే పనికి వినియోగించుకోడానికి ప్రభుత్వం అనుమతి కోరుతూ తీర్మానం చేశారు ప్రజల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని ఈ జిల్లాలో కనీసం ఐదు గ్రంథాలయ శాఖలనైనా అదనంగా మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. (కం)

దేవులపల్లి కృష్ణశాస్త్రి బంగారు పతకం

వరంగల్, మార్చి 23 : కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎమ్.ఎ. తెలుగులో ఉత్తమ విద్యార్థికి ప్రతిపాదా ప్రముఖ కవి దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి పేరిట వంశీ ఆర్ట్స్ థియేటర్ వారు ఇచ్చే బంగారు పతకాన్ని సినిమా దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ శ్రీనివాసుడేవ్‌కు అందించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మూడు చిత్రాలను పూర్తి చేసిన కారణంగా సినీనటి కుమారి జయచిత్ర జిల్లా కలెక్టరు శ్రీ జౌహరి సన్మానించారు. శ్రీయుతులు సి రెడ్డి వేణుమాధవ్, హనుమాన్ చౌదరి సుందర ప్రకాశరావు, నానుదేవ్, కోకా రాఘవరావు ప్రభృతులు ప్రసంగించారు తనకు జరిగిన సన్మానానికి జయచిత్ర తగురీతిన సమాధానమిచ్చారు సభ జరుగటానికి ముందు దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి చాయాచిత్రం పద్మశ్రీ జౌహరి జ్యోతిని వెలిగించగా శ్రీదాసరి నారాయణరావు పుష్పమాలలో నివాళులర్పించారు ఈ సమావేశంలో ప్రసిద్ధ గాయనికులు శ్రీయుతులు మాధవపెద్ది సత్యం, పిఠాపురం నాగేశ్వరరావు సినిమా గీతాలను పాడారు. (వి)



ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 1972

గురువుల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. నిజ ఫాల్గుణ శు. దశమి గురువారం

1983వ సం. మార్చి 24 గురువారం, దశమి : ప. 2.28, పుష్య : రా. 2.19, వర్జ్యం : ప. 11.31 మొదలు 1.00 వరకు.

1983వ సం. మార్చి 25 శుక్రవారం, ఏకాదశి : ప. 11.49, ఆశ్రే : రా. 12.18, వర్జ్యం : ప 2.02 మొదలు 3.30 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. నిజ ఫాల్గుణ శు. దశమి గురువారం

ప్రభుత్వ స్వాధీనం తప్పదా ?

—*—

విరాళం పుచ్చుకుని దాని బదులుగా ఇంజనీరింగ్ లేదా మెడికల్ కాలేజిలో సీటు ఇవ్వరాదన్న శాసనం అమలులోకి వచ్చింది. విరాళం పుచ్చుకున్నందుకు సీటు ఇవ్వటం లేదంటే ఈ శాసనం వర్తించదని కొందరు వ్యాఖ్యానించారు. వీరి వ్యాఖ్యలో కొంత నిజం ఉన్నదనిపిస్తుంది. రాష్ట్రంలో కొన్ని చోటులలో కొందరు చొరవ తీసుకుని ఇంజనీరింగు, మెడికల్ కాలేజిలని స్థాపించారు. విరాళాలు పుచ్చుకుని వీటిలో ప్రవేశం కల్పిస్తున్నారు. ప్రపంచం అంతటా ఇటువంటి పద్ధతి ఉండనే ఉందని కొందరు అంటున్నారు. ఇది నిజమే కావచ్చు. అసలు ఎక్కువ విశ్వవిద్యాలయాలు కొందరు వ్యక్తుల విరాళాల వలన వెలిసినవే అంటే కూడా అతిశయోక్తి కాకపోవచ్చు. ప్రభుత్వం వారు విద్యాసంస్థలని స్థాపించటం ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున మొదలయింది. ప్రయివేటు సంస్థలకి ప్రభుత్వం వారు సహాయం చెయ్యకపోతే అది నడపటం కష్టం. ఆధునిక సమాజంలో అనేక సంక్షేమ కార్యక్రమాల కింద ప్రభుత్వంవారు ఎన్నో విధాలుగా కలుగచేసుకొనక తప్పదు. ప్రభుత్వంలో పెద్ద పదవులలో ఉండేవారికి కొందరికి డబ్బుల వినియోగం సక్రమంగా జరగాలన్న భావం చాలా తక్కువ. చదువులు బాగా చెప్పని విద్యాసంస్థల సంగతి ఉండగా బోధన విషయంలో మంచి పేరు తెచ్చుకున్న కాలేజిల విషయంలో సయితం ప్రభుత్వంవారు చర్యలు తీసుకొనటానికి నిశ్చయించుకున్నారంటే విరాళాల పద్ధతి వారికి ఏమాత్రం నచ్చటంలేదని అనుకోవాలి. అటువంటప్పుడు వారు సీటులకోసం ప్రత్యేకంగా విరాళాలు తీసుకుంటూ వచ్చిన కాలేజిలని పూర్తిగా స్వాధీనం చేసుకోవటం మంచిదనిపిస్తుంది. ఇప్పటికే విరాళాలు కళాశాలలలో ఎలాగూ ప్రభుత్వం వారి అదుపులో కొన్ని సీటులు ఉన్నాయి. ప్రభుత్వంవారు కాలేజిల నిర్వహణ బాధ్యత తమకి వదనుకుంటే ఈ రకం సీటుల సంఖ్యని పెంచవచ్చు. కొందరు హెచ్చరించినట్లుగానే సీటుకోసం అని ప్రత్యేకంగా విరాళాలు పుచ్చుకోని కాలేజిలకి కొత్త శాసనం అంతగా అడ్డురాదు. కొత్త శాసనంయొక్క ప్రభావం ఎలాగ ఉండగలదో తెలియటానికి కొంత కాలం పట్టవచ్చు. ఇంతలో పరోక్షంగా విరాళాలు పుచ్చుకొని కళాశాలల నిర్వహణ కష్టతరంకావచ్చు. నిర్వాహకులకి కళాశాలలని నడపాలన్న ఆసక్తి క్రమంగా తగ్గుతుందనే అనిపిస్తుంది. చివరికి విరాళాల కాలేజీలు ప్రభుత్వం అధీనంలోకి వెళ్లక తప్పదని ఎందరో అనుకుంటున్నారు.

కడప జిల్లాలో భూగర్భ జలశాఖ ఏమి చేస్తున్నది ?

వరుసగ దుర్భిక్షానికి గురి అగుచున్న రాయలసీమ జిల్లాలలో నది ఒడ్డున నున్న కడప ఒకటి. అదేమి ప్రకృతి వైపరీత్యమో ఎప్పుడూ దుర్భిక్షమే ఈ జిల్లాలో. మెట్ట వ్యవసాయం ప్రధాన పాత్ర వహిస్తున్న ఈ జిల్లా భౌగోళికంగా 15875 చ. కి. మీ. వైశాల్యం కాగా, అందు 6475 చ. కి. మీ అడవులతోను, గుట్టలతోను, బీడు భూములతోను నిండి వ్యవసాయానికి నిరుపయోగమై వుంటు మిగిలిన 8900 చ. కి. మీ. మాత్రం వ్యవసాయానికి యోగ్యంగా వుండడమే గాక భూగర్భ జలాలపరిశోధనకు అపైన అభివృద్ధికి అనువుగా వుంది.

కడప జిల్లా 13° 49' – 15° 14 అక్షాంశము, 75° 55'–79° 29' రేఖాంశము నడుమనున్నది. అధిక భాగం ఎప్పుడు పొడి వాతావరణంలో వుంటుంది. అటు పశ్చిమాన పడమటి కనుమలవల్ల నైరుతిపవనములు, ఇటు తూర్పు తీరానికి దూరంగా నున్నందున ఈశాన్య ఋతుపవనములు చాలినంత వర్షాన్ని ఈ జిల్లాకు అందివ్వలేక పోవుచున్నవి. ప్రకృతి ఎప్పుడు పరీక్షిస్తూ వుంటుంది ఈ జిల్లా రైతాంగాన్ని. యాభై సంవత్సరాల సగటు వర్షపాతాన్ని పరిశీలిస్తే జిల్లా సగటు వర్షపాతం 835.5 మి. మీ. జిల్లాను శాశ్వతంగా దుర్భిక్షాన్నుంచి విముక్తి కలిగించాలంటే నీటిపారుదల ఒక్కటే శరణ్యం. ఆ వసతికి భూగర్భ జలాలే ఈ జిల్లాకు శ్రీరామరక్ష.

భూగర్భ జలాల పరిశోధన నిమిత్తం 1971 లో భూగర్భ జల విషయాల శాఖను ఏర్పాటు చేసి నప్పటి నుండి ప్రారంభంలో ఈ శాఖ భూవిషయాలు, జల విషయాల కార్యక్రమాలు మాత్రమే నిర్వహిస్తూ, 1974 నుండి ప్రభుత్వ శాఖలు, పబ్లిక్ రంగ సంస్థల విస్తరణ కార్యక్రమాలకు సలహాసహకారాలను అందజేయడంతో పాటు ఆధునిక పద్ధతులలో డ్రిల్లింగ్ కార్యక్రమాన్ని కూడా ఈ శాఖ చేపట్టింది.

జిల్లాలో అవసరమైన ప్రాంతాలలో సర్వే జరుపగా, ఈసర్వేవల్ల జమ్మలమడుగు, ప్రొద్దుటూరు కడప, కమలాపురం, పులివెందుల, బద్వేల్, సిద్ధవటం మరియు రాజంపేట తాలూకాలలోని 253 గ్రామాలలో సుస్థపురాతి నేలలు సహా సంబంధ నిర్మాణం రాతి రంతోను, 400 గొట్టపు బావులు, పొరలు కల్గి ఒక మాదిరి నుంచి అధిక శక్తి గల బావులను త్రవ్వాల్సిన అవసరాన్ని గుర్తించబడింది. అంతే గాక నదీ జలాల పోషిత భూ భాగాలలో అధ్యయనం జరుపగా పెన్నానది వెంబడి 50 గ్రామాలు, పాపాఘ్ని వెంబడి 33 గ్రామాలు, చిత్రావతి వెంబడి 43 గ్రామాలు చెయ్యేరు వెంబడి 53 గ్రామాలు గొట్టపు బావులు, ఫిల్టరు బావులకు అనుకూలమైనట్లు కనుగొనబడింది.

జిల్లాలో ప్రస్తుతం నీటి పారుదల క్రిందనున్న భూమిలో 52 శాతం బావుల ఆధారంతోను. 20శాతంకాలువల ఆధారంతోను, 19 శాతం చెరువుల ఆధారంతోను, 9శాతం ఇతర వనరుల నుండి వ్యవసాయ యోగ్యం గావించబడుచున్నది. భూగర్భంలో జల సంపత్తి 74741 హెక్టేరు మీటర్లు అని అంచనా వేయబడింది. అందు 58 శాతం 43336 హె. మీ. మాత్రం 41071 బావుల ఆధారంతోను, 287 ఫిల్టరు బావులతోను పారుదల యగుచున్నది. మిగిలిన 31405 హే. మీ. లోని సంపత్తి 15 వేల బావుల ఆధారంతోను, 400 గొట్టపు బావులు, ఫిల్టరు బావులతో వినియోగించుకోవచ్చు.

ఈ శాఖవారు 43177 హె. మీ. జలాన్ని వినియోగించుకునే నిమిత్తం 25.80 కోట్ల ఖర్చుతో 18744 నీటి పారుదల బావులు, 1929 ఫిల్టరుబావులు 12256 పాత బావుల మరమ్మత్తుతో పాటు, 23159 పంపుసెట్లను నిర్మించేందుకు అవసరమైన కార్యక్రమాన్ని రూపొందించారు.

1982 డిశంబరు నాటికి ఈ శాఖవారు 2487 ప్రాంతాలలో పరిశోధనలు నిర్వహించి 1334 స్థలాలను ఎంపిక చేశారు. షెడ్యూల్ కులాలు, తెగల ప్రయోజనం కోసం యాభై నీటి పారుదల బావులు త్రవ్వించే నిమిత్తం 109 స్థలాలను ఎంపిక చేయబడింది యిందు నిమిత్తం 0.22 లక్షలు ఖర్చు చేయబడింది. 82–83లో ఎన్నిక చేయబడిన 76 స్థలాలలో గొట్టపు బావులు త్రవ్వబడినవి. 31–12–82 నాటికి 115 ప్రదేశాలలో డ్రిల్లింగ్ కార్యక్రమాన్ని చేపట్టబడగా వాటిలో 92 ఉపయోగకరంగా వున్నవి. వీటి ద్వారా 340 హె. పారుదలగుచున్నది.

—జి. గంగిరెడ్డి

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

40 వ సర్గ

తృత్వా నియుద్ధం భృశముగ్రవేగా
కలం చిరం గోపురవేదిమధ్యే
ఉతిప్యదాక్షిప్య వినమ్య దేహా
పాదక్రమా ద్గోపురవేదిలంగ్నా 16
అన్యోన్యమా విధ్య విలగ్నదేహా
తా పేతతు స్సాల నిఖాతమధ్యే
ఉత్పేతతుర్భూతల మస్త్యకంషే
స్థిత్వా ముహూర్తం త్వ ఖ
నిశ్వ సంతౌ

మల్లయుద్ధానికి సంబంధించిన పద్ధతులన్నీ ప్రకటిస్తున్నారు. ఒక్కొక్కప్పుడు వేగం, పైకి ఒకరి నొకరు ఎగరవెయ్యడం, భుజాలు అదిమి పట్టి క్రిందికి పంచడం, చప్పున చేతులు పట్టి ముందుకి లాగడం వెనుకనడకలూ, ముందుకి పరుగెత్తుతూ వచ్చి ఒకరినొకరు గాఢంగా కౌగిలించుకుని కొంతసేపు అలాగే ఉండి విట్టూర్పులూ, ఎగపీర్పులూ,....ఇలా మల్లయుద్ధం చేస్తూ ప్రాకారానికి అగడ్తకి మధ్య దబ్బున పడిపోయారు కాని నేలకి తగిలీతగలకుండానే చప్పున పైకెగిరారు.

అలింగ్య చావల్గ్యచ బాహూమోత్క్రి
స్సంయోజయామాసతురాహవేతౌ
సంరంభిణౌబల సంప్రయుక్తౌ
సంచేరతుస్సంప్రతి యుద్ధమార్గైః 18
శార్దూల సింహావివ జాతదర్పౌ
గజేంద్ర పోతావివసంప్రయుక్తౌ
సంహత్య సంహత్య చ తౌ
కరాభ్యాం
తే పేతతు ర్వైయుగ పద్ధ
యామ్ 19

ఒకరి నొకరు కౌగలించుకుంటూ, అంతలోనే వట్టువదలి వెనుకకు తప్పోయి పువ్వెత్తుగా ఎగిరి ముందుకి పరుగెత్తుకుని వచ్చి భుజాలతో బంధించుకుంటూ మల్లయుద్ధానికి సంబంధించిన పట్లన్నీ ప్రదర్శిస్తూ రెండుపులులో, సింహాలో, గున్న ఏనుగులో పోరాడుతున్నట్టు వీరావేశముతో పోరాడుతున్నారు. చేతులతో పడ మొత్తుతున్నారు ఒకరి కొకరు. కాళ్లతో కుమ్ముకుంటున్నారు. మోకాళ్లతో పొడుచుకుంటున్నారు. అలాగుపట్లు పట్టి ఇద్దరూ కిందపడ్డారు....

[సశేషం]

శ్రీలంక - న్యూజిలాండ్ క్రికెట్ పరంపర

పెద్దపెట్టు క్రికెట్‌లో పిన్నవయస్కులు

కేవలం 5 పెట్టులు మాత్రమే అనుభవం కలవారయిన శ్రీలంక 1983 సం॥పు 2 పెట్టుల సిరీస్‌లో న్యూజిలాండ్ చేతిలో మొదటి పెట్టు ఇన్నింగు 25 పరుగులతోను రెండవ పెట్టు 6 వికెట్లతోను ఓడి ఘోర పరాజయం చెందారు.

క్రైస్ట్‌చర్చ్‌లో మార్చి4న ప్రారంభమయిన పెట్టులో శ్రీలంక నాయకుడు ఉపనాయకులు అయిన మెండిస్, డయాస్ మరియు ప్రముఖ బవులరు డిమెల్ దెబ్బలు కారణంగా ఆడక పోవటం శ్రీలంక దురదృష్టం. శ్రీలంక ప్రస్తుత కెప్టన్‌గా సోమచంద్ర. డి. సిల్వా టాస్ గెల్చి న్యూజిలాండ్‌ను బ్యాటింగ్ చేయమనికోరాడు. రీస్– 84, కోనె– 84, ఎడ్లర్ – 89 పరుగులు చేసి మొత్తం 344పరుగులు సాధించారు. రవి రత్నాయకెకు 3 వికెట్లు. జాన్ 2, రమేష్ రత్నాయక్ 2 వికెట్లు తీసుకున్నారు. శ్రీలంక మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 144 పరుగులు మాత్రమే చేయగలిగారు. వెట్టియునీ 63 అవుటు కాలేదు. మడగులై 34 పరుగులు చేశారు. హాడ్లీ 4 వికెట్లు, కొరిన్స్ 4 తీసుకున్నారు. ఫాలోఆన్ అయి తమరెండవ ఇన్నింగ్స్‌లో 175 పరుగులకు మొత్తం అవుటయినారు. ఫెర్నాండో 46, డి. యస్. డి. సిల్వ 52 ప్రముఖంగా చేశారు. లాన్స్ కారిన్స్ 4 వికెట్లు, స్నిడ్డెన్ 3 వికెట్లు, చాట్‌ఫీల్డ్ 3 వికెట్లు పడగొట్టారు. ఈ విధంగా న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 25 పరుగులతో గెలిచారు. కేవలం 3 రోజులలో ఈ పెట్టు అయిపోయింది.

వెల్లింగ్టన్‌లో మార్చి 11న ప్రారంభమయిన రెండవది, ఆఖరిది అయిన ఈ పెట్టులో కూడా శ్రీలంక ప్రముఖ ఆటగాళ్ళు మెండిస్, డయాస్, డిమెల్ ఆడలేక పోయారు. న్యూజిలాండ్ కెప్టన్ హువత్ టాస్ గెలిచి శ్రీలంకను బ్యాటింగ్ చెయ్యమని కోరాడు. మొదటిరోజు వర్షం కారణంగా ఒక గంట మాత్రమే ఆట జరిగింది. శ్రీలంక మడగులై 79 డి. సిల్వ 61 పరుగులు చేయగా మొత్తం 240 పరుగులు చేశారు. చాట్‌ఫీల్డ్ 4, సిడ్డెన్ 2, హాడ్లీ 2 వికెట్లు తీసుకున్నారు. దీనికి జవాబుగా న్యూజిలాండ్ కేవలం 201 పరుగులు మాత్రం చేయగల్గింది. కారిన్స్ 45, క్రోవె 36, హువత్ 36 పరుగులు చేశారు. జాన్ అద్భుతంగా బవులింగ్ చేసి 6 వికెట్లు, రమేష్ రత్నాయకె 4 వికెట్లు తీసుకున్నారు. శ్రీలంక తమ రెండవ ఇన్నింగ్స్‌లో కేవలం 93 పరుగులు మాత్రం చేశారు. గుణశేఖర 23, మడగెలె 13 ఫెర్నాండో 12, రత్నాయకె 12 పరుగులు చేశారు. ఎక్స్‌ట్రాలు 15 ద్వితీయ ఎక్కువ పరుగులయినవి. హాడ్లీ 4 వికెట్లు, స్నిడ్డెన్స్ 3, చాట్‌ఫీల్డ్ 3 వికెట్లు తీసుకున్నారు. 138 పరుగులు సాధించి గెల్వవలసి వుండగా న్యూజిల్యాండ్ తమ రెండవ ఇన్నింగ్స్‌లో కొద్దిగా కష్టపడాల్సివచ్చింది. జెవనర్ ఎడ్లర్ 47 పరుగులు, టర్నర్ 29 పరుగులు చేశారు. చివరలో హాడ్లీ 17 పరుగులతో చివరగా సిక్సర్ కొట్టి మొత్తం 4 వికెట్లకు 134 పరుగులు చేసి, ఈ పెట్టును 6 వికెట్ల తో గెలిచారు. ఈ విధంగా 2–0 తో న్యూజిలాండ్ సిరీస్ గెలిచారు. ఇండియాపై మద్రాసులో హీరోలు మెండిస్, డయాస్‌లు లేకపోవుటయే ఈ పరాజయానికి కారణాలని చెప్పవచ్చు. ఏమయినా ఇప్పటి వరకు 7 పెట్టులు మాత్రమే ఆడిన శ్రీలంక తమ అనుభవంతో మంచి టీము కాగలదని భావించవచ్చు. ఈ సిరీస్‌లో ఎవ్వయా సెంచురీలు చెయ్యక పోవటం విశేషమే.

—బొడ్డు భాస్కర్.

దినఫలం

24–3–1983 గురువారం

శక సం. 1905 – చైత్రం – 3

★ మేషం : సన్మాన సభలకో, మిత్ర గోష్ఠికో, బంధువులకో, సంప్రదింపులకో. వ్యాపార నిమిత్తంగానో దినం వ్యయించే మార్గమున్నది. ఆరోగ్య లోపం లేదని గ్రహించండి.

★ వృషభం : చేసిన ప్రతి పనీ మరలా తిరుగకోడవలసిన అవసరం ఏర్పడుతుంది. అవసరాలకు సరిపోయే అంత ధనం అయినా చేతికి చిక్కే అవకాశం ఉన్నది, అప్రయత్న ధన లాభం.

★ మిధునం : సుఖ శాంతులకు, ఆదాయానికి అవసరాలు సరిజేసికొనుటకు, ప్రత్యర్థులతో ఘర్షణకు దారితీసే దినం, ఎంతో జాగరూకత అవసరం.

★ కర్కాటకం : ప్రయత్నాలు సుకరంగా సాగుతాయి. వ్యవహారం ఏదైనా ఉంటే పరిష్కరింపబడుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాల మూలంగా అనేక వ్యవహారాలు పరిష్కారమవుతవి.

★ సింహం : దూర బంధువుల నుండి శుభవార్తా శ్రవణం, వ్యాపారం లాభించగలదనే ఆశ, దగ్గర బంధువుల మూలంగా మేలు సమకూడుతుంది.

★ కన్య : మీ ఆలోచనలు ఫలించే దినం. ఒకానొక విషయంలో మీ మాటకే విలువ చేకూరటం, కోర్టు మీ వైపే మొగ్గు చూపటం గమనించగలరు.

★ తుల : బంధు విరోధం రాకుండా మిత్ర ఘర్షణం ఏర్పడకుండా, దాయాదుల వలన మేలు చేకూరటం, ఆరోగ్య లోపం లేకపోవటం గమనించగలరు.

★ వృశ్చికం : ఆరోగ్య లోపం ఏర్పడుతుంది. అయినా మిత్రవర్గంలో చుట్టుప్రక్కల వారికో అధిక అనుభూతిని పొందుతారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలించే ఆశ కనిపిస్తుంది.

★ ధనుస్సు : గ్రామంలో, స్వస్థలంలో, ఉద్యోగంలో, చేసే వ్యాపారంలో మీకు సముచిత స్థానం ఏర్పడుతుంది. నలుగురులో పెద్ద పీట అమరుతుంది.

★ మకరం : ఆలోచనలకు మేర లేదు. ఆశకు అంతకన్నా లేదు. పగటి కలలు కనే దినం. ఏది ఏమైనా వ్యయానికి తగిన ధనం, అందక పోదు.

★ కుంభం : సజ్జన సాంగత్యం పూర్వ మిత్రులను కలిసికోవటం, నూతన మిత్రులను కలిసికోవటానికి, నూతన వార్తా శ్రవణానికి అనుకూల దినం.

★ మీనం : ధన విషయం లోపం లేదు గాని అంతకు అంత వ్యయమే. సాయంకాలంలోగా ఒకానొక విషయంలో మేలు చేకూరుతుంది. సుఖ శాంతులకు ఆరోగ్యానికి లోపం లేని దినం గ్రహించాలి.

విద్వాన్‌కోట సత్యరంగయ్యశాస్త్రి

లేఖలు

పెద్ద బాల శిక్షయే అత్యుత్తమ విద్యా విధానం

అర్యా, పెద్దబాలశిక్షను ప్రస్తుత సమాజ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది ప్రాథమిక విద్యాస్థానం కల్పించాలని ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ యన్. టి. రామారావు సూచించారు.

తరతరాలనుండి తెలుగుజాతికి తొలుతగ పెద్దబాలశిక్ష 'విజ్ఞానఖని, అత్యుత్తమ లక్షణాలను ఉగ్గుపాలతో పోస్తూవచ్చింది.

పెద్దబాలశిక్షలో సాంఘిక, సాహిత్య, ఆధ్యాత్మిక నీతి కథలు, నైతికధర్మాలు ఉన్నవి. అదునిక జీవనమార్గాలకు అనుగుణంగా ఉన్నవి. పెద్దబాలశిక్ష పాఠ్య గ్రంథముగా ఎన్నుకోవడంలో గౌ॥ ముఖ్యమంత్రి అభినందనీయులు.

దేశవల్లి గోపాలరావు ఉపాధ్యక్షుడు, మూర్తిత్రి డొంకోడ సత్యనారాయణ మూర్తి విజ్ఞాన సమితి, పెద్దాపురం.

భోజనానికి బదులు బిల్డింగులు

అర్యా, బడ్జెట్టులో సుమారు 80 కోట్లు మధ్యాహ్న భోజనానికి వినియోగిస్తున్నారు. విద్యార్థులు ప్రశాంతంగా కూర్చొని చదువడానికి వసతులైన భవనాలు లేవు. ఈ డబ్బులో ఈ సంవత్సరము పాఠశాల భవనాలు నెలకొల్ప రాదా ? ముందుగా వసతులు ఏర్పరచండి. తర్వాత భోజనాలు లేదా పాలు, రొట్టె, ఇవన్నీ విద్యార్థులను పాఠశాలకు వచ్చుటకే గదా! ఈ ఆకర్షణీయమైన మధ్యాహ్న భోజనాలు.

ఈ భోజనాల బదులు హాజరు స్కాలర్ షిప్‌లు అనగా హాజరైన ప్రతి విద్యార్థికి నెలకు రు 16/- ఇచ్చిన, తల్లి తండ్రులు ఉత్సాహంతో తమ పిల్లలను పాఠశాలకు పంపగలుగుతారు. లేదా కుల, మత ప్రసక్తి లేకుండా ప్రతి విద్యార్థికి హాజరైన ఎడల వారికి కావలసిన పాఠ్య పుస్తకాలు, నోట్సులు, కలము, ఒక జత దుస్తులు ఇచ్చిన బాగుంటుందని మా సలహా.

జి. కృష్ణారావు, యితర ఉపాధ్యాయులు, సమితి ఎలిమెంటరీ స్కూలు వెలుగోడు, (కర్నూలు)

1983 మార్చి నెలలో పదవీ విరమణము చేయువారి బాధలు

అర్యా, గత ఫిబ్రవరి నెలలో ప్రభుత్వము వారు అకస్మికముగా నిర్ణయించి 55 సం॥లు నిండిన ప్రభుత్వోద్యోగులను ఉపాధ్యాయులను ఫిబ్రవరి 28 న పదవీ విరమణము చేయించి వారికి రెండు మాసముల జీతము ఇచ్చి సదుపాయమును కల్గించియున్నారు, నాకు 2.3.83తో 55 సం॥లు నిండును. 83 మార్చి నెలలో 55 సం॥లు నిండి మార్చి నెలలో పదవీ విరమణలోచేయువారు అకస్మిక పదవీ విరమణము వలన అనేక బాధలు పడుటయేగాక, ప్రభుత్వము ఇచ్చు రెండు నెలల జీతం లేకుండగ పోవుచున్నారు. కావున మావంటి వారికి కూడ రెండు నెలల జీతం ఇచ్చి ఆదుకోవలసినదిగా ప్రభుత్వమునకు విన్నవించుకొనుచున్నాను.

బి. వి. గోపాలం, ఉపాధ్యాయుడు, పోస్టు ఆఫీసువీధి, పొలమూరు– 534 238.

ఏమి లాభం ?

అర్యా, కొత్తప్రభుత్వం పాఠశాలలు తిరిగి జూన్ 1న తెరవాలని నిర్ణయం ఎందుకుచేశారో అలా చేయడం వల్ల లాభమేమటో తెలియదు. జూన్ 20 దాటితేనే గాని నేల చల్లబడదు. హైదరాబాదు వారిఆఫీసులోని వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయిస్తే ఎలా? మెట్ట ప్రాంతాలలోని వాతావరణం ఎంత వేడిగా వుంటుందో, వారికి మంచినీటి సదుపాయాలు వున్నాయో లేదో తెలిసికొని ఈ నిర్ణయం చేస్తే బాగుండేది. ఇక పల్లపు ప్రాంతాలలో కూడా పంట కాలవలపై ఆధారపడి ఉంటున్న ప్రాంతాలలో జూన్ మొదటి వారానికి కాలువలు విడిచిపెట్టని కారణంగా విద్యార్థులకు నీటిసదుపాయం వుండదు. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వానికి ఏమి లాభం?

కాట్రగడ్డ వెంకటరావు, నిమ్మలగూడెం, (ప. గో.)

డబ్బాలలో ....

అర్యా. మేము ఈ మధ్య వ్యవసాయపు మందుల డబ్బాలు కొన్నాము. కొన్నిటిలో మందుల బదులు యిటిరాయి, కుండ పెంకుల పొడి ఉంది. కట్టా సత్యనారాయణ, సానారుద్రవరం, వయా కొడుకొల్లు (కృష్ణా) 521301.

స్పీడు బ్రేకర్లు

అర్యా, తూర్పు గోదావరి జిల్లా మండపేటకు దగ్గరగా యున్న తాపేశ్వరం గ్రామములో రోడ్డు అసహ్యముగా యున్నది. గోతులతో రాళ్ళు పైకి లేచిపోయి యున్నవి. ప్రభుత్వం వారికి లేఖలు ద్వారా ఎన్నిసార్లు జ్ఞప్తి చేసినా ఇప్పటి వరకు ఏమీ పట్టించుకోలేదు. లారీల స్పీడు వల్ల కొన్ని అక్సిడెంట్లు కూడా జరుగుచున్నవి. తాపేశ్వరం హైస్కూలు ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి భక్తాంజనేయ స్వీట్ స్టాల్ వరకు లారీకి లారీ తప్పుకోవడానికి లేదు. అక్కడ స్పీడు బ్రేకర్లు పెట్టిస్తే కాస్త లారీ వారి స్పీడు తగ్గుతుంది.

కాసాని పార్థ సారథి, వేణు పైన్స్, నాళం వారి వీధి, మండపేట – 533308.

నాటుసారా–ప్రభుత్వసారా

అర్యా, మన ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు గారు నగరంలోని సారా దుకాణాలను సందర్శించడం అక్కడ త్రాగుబోతులను మీరు నాటు సారా త్రాగకండి, ఆరోగ్యానికి కూడ మంచిది కాదు. ప్రభుత్వ దుకాణాలలో త్రాగండి ఆరోగ్యానికి మంచిది కూడ అనటం మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయుండి కూడా ఇలా రాత్రులు బహిరంగంగా తిరగడం ప్రమాదం కాదా ?

యం. వి. రాపు, పేకిశెట్టి పాలెం, రాజోలు తాలూకా (తూ.గో.)

కోరిక

అర్యా, తిరుపతిలో వెలసిన శ్రీ వేంకటేశ్వరునికి సామాన్య ప్రజలకు, కళ్యాణాలు, ఉత్సవాలు చేయిద్దామని ఉత్సాహమున్నా వేల రూపాయలలో ఉత్సవ రేట్లు వుండుటవలన చేయించ లేకపోవుచున్నారు. ప్రజలందరికి అందుబాటుగా దేవుని దర్శనము ఉత్సవ రేట్లు సులభతరము చేయవలసిందిగా కోరుచున్నాను.

భవిరిశెట్టి చిదంబర రావు, 3–216, బంటుమిల్లి రోడ్డు, గుడివాడ–521301



కాకినాడ వద్ద సముద్రంలో మేలుజాతి చేపలు లభ్యం

విశాఖపట్నం, మార్చి 23 : కాకినాడ–కృష్ణపట్నంల మధ్య బంగాళాఖాతంలో 60 నుండి 80 మీటర్ల లోతున మేలురకం చేపలు సమృద్ధిగా ఉన్నట్లు కనుగొన్నారు.

భారత ప్రభుత్వ మత్స్యఅన్వేషణప్రాజెక్టువారు ఇటీవల ఈ ప్రాంతంలోసర్వే జరిపారు. ఈ సర్వేను బట్టి ఈ ప్రాంతంలో మేలు జాతి చేపలు బాగా లభ్యం కాగలవని వెల్లడయింది.

మత్స్య పికారి అనే చేపల పట్టే ట్రాలర్ మార్చి 11వ తేదీన మూడునుర గంటల వ్యవధిలో 13టన్నుల చేపలను పట్టుకుంది. కాకినాడకు దక్షిణంగా 60 మీటర్ల లోతున ఈ చేపలు లభ్యమయ్యాయి.

పశ్చిమ కోస్తాలో వాడుకలో ఉన్న చేపల పట్టే పద్ధతిని తూర్పు కోస్తాలో కూడా ఉపయోగించవున్నట్లు, ఒక అధికార ప్రకటనలో తెలిపారు.

సముద్రం లోతులలో కూడా ఈ పద్ధతిని ఉపయోగించడం జరుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రామలింగారెడ్డి మృతికి ప్రకాశం జిల్లా పరిషత్ సంతాపం

ఒంగోలు, మార్చి 23: ప్రకాశంజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం యిటీవల జరిగింది. చైర్మన్ కీ. శే. రామలింగారెడ్డి మృతికి సంతాపం వ్యక్త పరచారు. సంతాప తీర్మానాన్ని శాసన సభ్యుడు శ్రీ వి. వి. నారాయణ రెడ్డి ప్రతిపాదించారు. శ్రీ యం. పున్నయ్య చౌదరి (మద్దిపాడు సమితి అధ్యక్షుడు) దానిని బలపరచారు. రెండు నిముషాలు మౌనం పాటించారు.

కలెక్టరు శ్రీ ఎన్. భలేరావు, జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ కె. వెంకట శివయ్య, శ్రీ పులి వెంకట రెడ్డి, యం. పి., శ్రీ పి. కోటేశ్వరరావు, యం. యల్. ఏ., ఎస్. యం. గౌస్ ఎం. ఎల్. సి., ప్రభృతులు ప్రసంగించారు. శ్రీమతి బి. గౌసున్న అధ్యక్షత వహించారు.

టంగుటూరు పోలీసు కాల్పులలో మరణించిన వారిపట్ల సంతాపాన్ని వ్యక్తపరచారు. (క)

చింతలపూడి సమితిలో మంచినీటి సప్లయి ఏర్పాటు

ఏలూరు, మార్చి 23 : విడిభాగాల కొరత వల్ల 29 గొట్టపు బావుల మరమ్మత్తుకు గురయి ఉన్నాయని, ఎడి భాగాలు లభించిన వెంటనే వాటిని వెంటనే మరమ్మతు చేస్తారని చింతలపూడి పంచాయతీ సమితి అధ్యక్షుడు సమితిసర్వసభ్య సమావేశంలో చెప్పారు.

బోర్‌వెల్స్ పని చేసే తీరు, మంచినీటి సప్లయి పరిస్థితిపై సమితి కార్యాలయంలో 15 రోజుల కొక పర్యాయం సమీక్ష జరుగుతుందని అధ్యక్షుడు శ్రీ ఎం. సత్యనారాయణ చెప్పారు.

సమితిలో 282 గొట్టపు బావులు ఉన్నాయి. మంచినీటి వంటి కనీస అవసరాలను ప్రజలకు సమకూర్చవలసిందిగా సర్పంచ్‌లకు విజ్ఞప్తి చేశారు. సమావేశాల సమగ్రమైన సమాచారంతో హాజరు కావలసిందిగా కోరారు

రు. 1.16 లక్షల వ్యయంతో 34 కరువు నివారణ పథకాల మంజూరు అయ్యాయన్నారు. వాటిలో కొన్ని ప్రారంభమైనాయి.

గ్రామీణ మంచినీటిసరఫరా పథకం క్రింద రు. 43లక్షల విలువగల పథకాలు మంజూరయ్యాయి. అందరికీ మంచినీటి సరఫరా జరుగుతుందని వాగ్దానం చేశారు.

ఉన్నత పాఠశాల ఆవరణలో గొట్టపు బావులు దింపవలసిందిగా శాసనసభ్యుడు శ్రీ కె. విద్యాధరరావు కోరారు.

మంచినీటి సమస్యను పరిష్కరించవలసిందిగా గ్రామ సర్పంచ్ ఖమాన్యుయేల్ కోరారు.

శ్రీ డి. ఖమాన్యుయేల్ సమితి ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. శ్రీ గడ్డే అచార్యులు ఆరు వోట్ల లేడాతో వోడిపోయారు.

గెలిచిన ఉపాధ్యక్షుని శ్రీ కె. విద్యాధరరావు ఎం. ఎల్. ఏ. అభినందించారు.

బి.డి.ఒ. శ్రీ టి. వెంకటేశ్వరరావు అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. (వి.)

—o—o—o—

సత్తుపల్లి వార్తలు

సత్తుపల్లి, మార్చి 23: సత్తుపల్లి కళాశాలలోని మెమకబడిన తరగతి విద్యార్థులకు యింటివరకుహాస్టల్ సీట్లు కేటాయింపు పూర్తికాలేదు సీట్లులభించిన విద్యార్థులకు మెస్ చార్జీలు రాలేదు. సీట్లు ఆవశ్యకతవల్ల జరిగితే వివారణ చేసారు కాని అవి భర్తీ చేయలేదు. మెస్ చార్జీలను వెంటనే చెల్లించాలని ఖమ్మంజిల్లా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉప

జ్యోతిశ్శాస్త్ర సలహాలు!

* బి. హెచ్. వెంకటేశ్వరరావు శ్రీకాకుళం.

1987 జూన్ దాటే వరకు శని మహా దశ, దాని కూడా ఏలినాటి శని ఉండగా మీరు ఏ ఉద్యోగం చేయలేరు. తగిన గ్రహశాంతి, చేసుకోవటం మంచిది.

* గరికపెళ్ళ వీర రాఘవ శర్మ కాకినాడ.

1985 జూలై 8 నుండి వచ్చు గురుదశ శుక్రాంతరంలోవివాహ యోగం సంభవం.

* జె. వి. ఎస్. ఎస్. శర్మ, నిడుబ్రోలు.

శని మహాదశా శుక్రాంతరం అనగా 1989 అక్టోబరు వరకు ఆటంకాలతో విద్యాభ్యాసం చేస్తారు. సాంకేతిక విద్య చదవడం మంచిది.

* దూకూరావు సీతారామారావు, రామవరప్పాడు.

బుధమహా దశ వచ్చే వరకు ఉద్యోగం చేయాలి.

* నూ. వెం, స. సూ. సు, సీతారామచంద్ర మూర్తి, తణుకు.

1983 సెప్టెంబరు 21 నుండి 1985 మే 21 వరకు గల చంద్ర మహాదశా శుక్రాంతరంలో ఉద్యోగ ప్రాప్తి సంభవం.

* ఎం. పాండు రంగారావు, నిడుదవోలు.

శుక్ర మహా దశ గడిచే కొద్దీ శాంతి లభిస్తుంది. అయితే ఏమి నాటి శని ప్రారంభించింది. దీనికి ఏదైనాశాంతి చేయించడంమంచిది.

* మందిగొండ సోమేశ్వరరావు, గుంటూరు.

1984 డిశంబరులో వచ్చు శుక్రదశా గుర్వంతరం నుండి వ్యాపారం చేయవచ్చును.

* ఎస్. ఆర్, కె. మూర్తి, విజయవాడ,

దశాశేషం వ్రాయలేదు. ఏలి నాటి శని ప్రారంభ ఇంకా రెండు సంవత్సరాలుంది. అటుతర్వాతనే ఉద్యోగ ప్రాప్తి.

* జి. ఆర్. దేవి, నిడదవోలు.

గ్రహదోషం అధికంగా వుంది 1986 లో కేతు దశా శుక్రాంతరంలోవివాహయోగంసంభవం.

* ఎ. మురళీధర్, తాడిపత్రి.

దశా శేషం వ్రాయలేదు. సుమారు 1983లో ఎప్రియల్ 1984 జూన్ మధ్య కాలంలో ఉద్యోగం రావచ్చును.

* ము. సు. ఆ, హైదరాబాదు.

1983లో ఉద్యోగంలో పైపదవిని పొందుతారు. ఏలి నాటి శనికి ఏదైనా చేయండి.

* రత్నకుమార్, అనంతపురం.

ఎలక్ట్రికల్ సామాగ్రి, యంత్రపరికరాలు,ఫ్యాన్సీ వంటి వ్యాపారాలు చేయవచ్చును.

* ముదుంబ వెంకట రంగా చార్యులు, పాలకొల్లు.

ఇకముందు మీ జీవితం మిశ్రమంగా సాగుతుంది. వ్యాపారం చేస్తే కష్టనష్టాలుంటాయి.

* డి. సౌమిత్రి, చీరాల.

1983 ఆగస్టు 20 నుండి వచ్చు గురు మహా దశా శన్యంతరము నుండి ఉద్యోగం వచ్చే అవకాశం ఉన్నది.

* ఎన్. గుప్త, మద్రాసు.

మీరు లగ్నమే వ్రాయలేదు. ఇప్పుడు శనిదశ ఆరంభమయినది శని దశసాధారణంగా ఉంటుంది.

* పి. మల్లికార్జున,అనంతపురం

దశా శేషం ఎంత? గ్రహస్థితిని చూడగామీరు సి.ఎ.చేయవచ్చును.

* శేషమ్మ, స్వర్త

మీరు పంపిన జాతకం మీవారిదైతే 1984 జూన్ 10 నుండి వచ్చు కుజమహా దశ నుండిఆయనవృత్తి వ్యాపారాలు భాగుంటాయి.

* జె. ఆంజనేయులు, విజయవాడ.

దశా శేషం లేదు. మీనరాశి ననుసరించి 1983 మే10తరువాత నుండి వ్యాపారం చేసే అవకాశాలున్నాయి.

—తాయ్యేటి భానుమూర్తి

గమనిక: మేమిచ్చిన జాతక చక్రాలు తెలియని వారు వేరే కాగితం మీద తమకు తెలిసిన చక్రాలు వేసి గ్రహాలు నింపి, జనన కాలవివరాలు, దశాశేషం వ్రాసి ఆంధ్రపత్రిక కూపను జత చేసి పంపాలి. సమాధానాలు వరుస క్రమంలో ప్రచురింపబడతాయి.

పసివాళ్ల పొట్టి తిప్పలు

ఖమ్మంలో పుచ్చకాయ ముక్కల వ్యాపారం చేస్తున్న పదేళ్ళ బాలుడు, బాలిక బాధ్యతాయుతమైన దీనగాథ పలువురిని సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తి వేసింది.

ఖమ్మంలోని చేపల మార్కెట్ సమీపంలో వేర్వేరుగా రెండు ప్లేటులలో పుచ్చకాయ ముక్కలు పెట్టుకొని అమ్ముతూ, అతి చిన్న వయస్సులో బరువు బాధ్యతలు తల్లి దండ్రులతో పాటు సమపాళ్ళుగా పంచుకుంటున్న చిన్నారులను పై చిత్రంలో చూడవచ్చు.

ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రోడ్డు పక్కన పుచ్చకాయ ముక్కల వ్యాపారం వీరి దిన చర్యలో భాగం. రూపాయి చొప్పున పుచ్చకాయలు కొంటు, ఒక్కొక్క కాయను 20 ముక్కలుగా కోసి ముక్క ఒక్కంటికి పది పైసలు చొప్పున రోజు మొత్తం మీద రెండు కాయలు అమ్ముతూరోజూ వారి అతి కష్టంమీద రెండురూపాయలు పెట్టుబడి పోను వారి రోజువారి సంపాదన.

చిన్నతనంలోనే ఈ వ్యాపారం ఎందుకు? బుద్ధిగా బడికి వెళ్ళి చదువుకోకూడదా? అని వారిని ప్రశ్నించినప్పుడు, మాకు డబ్బులేదు, మేము నిరుపేదలం,అయినామేమునిజాయితీగా, న్యాయంగా కష్టించి పని చేస్తున్నాం అన్నారుఆపనిదాళ్ళు,ఇంతేకాకుండాదానికి పోని తెలుగులో పొట్ట కోసం పాట్లు అంటున్నప్పుడు ఆ పసివాళ్ళ కళ్ళలో ఎంతో ఆవేదన లదలించినట్లు కనిపించింది.

—(ఖమ్మం క.)

"ఆత్మవిశ్వాసంసమాజ సేవ: వివేకానంద సందేశం"

కాకినాడ మార్చి 23: ప్రతివారు ఆత్మవిశ్వాసం కల్గి ఉండాలని సమాజ సేవ చేయాలనులగా జీవించాలని స్వామి వివేకానందులు ప్రబోధించారని ఈ 18 న ఇచట జరిగిన స్వామి వివేకానంద జయంత్యుత్సవంలో మద్రాసు రాజు కృష్ణ మఠానికి చెందిన శ్రీ రమణుపూర్తి ప్రత్యేక అతిథిగా పాల్గొంటూ అన్నారు

ఎవని తాను జయించినవాడే ఇతరులను జయించగలడని, ఆదర్శంకోసం జీవించాలని, మరణించాలని ఇతరులకు సాయ పడుతున్నాననే భావన కాక సేవిస్తున్నాననే భావన ఉండాలని స్వామి చక్కాణిస్తుండే వారని ఆయన చెప్పారు.

జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ వి. కృష్ణమాచార్యులు అధ్యక్షత వహిస్తూ కాకినాడలో రామకృష్ణ విద్యా కేంద్రం వెంకట్రావుదానికి అన్ని విధములైన సహకారము ఇస్తుగలవన్నారు ప్రజలలో ముఖ్యంగా పిల్లలలో ఆలసత్వాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంపుజేయాలని ఆయన అన్నారు

భారతీయ విద్యా భవన్‌కు చెందిన శ్రీ నేమాని వెంకటరావు ప్రసంగిస్తూ, ప్రాణిలోను సత్ప్రవర్తన, సత్యాన్వేషణను పెంపొందించాలని అన్నారు

శ్రీ ఉపనిషద్ జాని ప్రసంగిస్తూ వ్యక్తిని సంస్కరిస్తే ప్రపంచమే సంస్కరింపబడుతుందని, స్వామి వివేకానందులు ఆధ్యాత్మిక లక్ష్యాలను, ఆధునిక అభిరుచులను అద్భుతంగా మేళవించారని అన్నారు

శ్రీ రమణరావు వందన సమర్పణ చేశారు

దుర్బలవర్గాల వారికి అప్పులు

దుర్బల వర్గాలకు చెందిన 34 మందికి పిఠాపురం పంచాయతీ సమితికి చెందిన తిమ్మాపురం సర్పంచి శ్రీ ఆర్. వి. కృష్ణారావు ఈ 19 న ఋణాలు అందజేశారు. అందులో 10 మంది దళిత కులాలకు చెందినవారు

బి. డి. వో. ఇంచార్జి శ్రీ రామారావు ప్రసంగిస్తూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నల్లిడిని మంజూరు చేసిందని, ఎన్. సీ. బి. సి. కార్పొరేషన్ అవసర ద్రవ్యాని సమకూర్చిందని అన్నారు.

వయోజనులకు ప్రబోధ విద్యా

వయోజన విద్య కోర్సును పూర్తి చేసిన వారికి, ఆ తరువాత ప్రబోధం జరుగుతుండాలని, ప్రబోధాత్మక చిత్రాలు చూపుతుండాలని, సాంఘిక సంస్కరణ అవసరాలని, జీవన భృతి కోసం ఏదైనా చేతి వృత్తిని నేర్పాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ డి. కె. పన్వార్ వయోజన విద్యాసమీక్షా సమితి సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

రాజమండ్రి వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. సూర్యనారాయణ ప్రసంగిస్తూ, 10 నెలల వయోజన విద్యా కోర్సులు 3 పూర్తి అయినవారని, 3131 మంది వయోజనులు అక్షరాస్యులైనారని, సాల్గన కోర్సు రంపచోడవరంలో జరుగుతున్నదని చెప్పారు. ఇంతే కాకుండా ఇవే కోర్సులు అడ్డతీగల, రాజ మండ్రి ఏజెన్సీ ప్రదేశాలలో 180 కేంద్రాలలో 5 వేల మందికి నేర్పబడుతున్నాయని చెప్పారు.

విశాఖజిల్లాలో 120 కేంద్రాలలో 3600 మంది వయోజనులు విద్య నభ్యసిస్తున్నారని కూడా ఆయన చెప్పారు.

సైన్యంలోకి రిక్రూట్‌మెంటు

కర్నూలులో మార్చి 23, 24, 25 తేదీలలో సైన్యంలోకి ప్రత్యేక రిక్రూట్‌మెంటు ర్యాలీ జరుగుతుందని గుంటూరు బ్రాంచి రిక్రూటింగ్ ఆఫీసరు తెలియజేశారు. అభ్యర్థులు కనీసం 5 వ తరగతి చదివి ఉండాలని, వయస్సు 17—21 మధ్య ఉండాలని, ఎత్తు 162 సెం. మీ., లావు 50 కేజీలు, ఛాతీ 77 సెం. మీ. (5 సెం. మీ. విస్తరణ) ఉండాలని ఆయన వివరించారు. సర్దార్ల వారిగా బాస్కరులు, శుభ్రకారులు, రజకులు, కమ్మరులు, వంట పనివారలకు గరిష్ఠ వయస్సు 25 సంవత్సరాలుండవచ్చు.

రు. 1లక్ష బ్యాంకు ఋణాలు

విశాఖపట్నం స్టేటు బ్యాంకు రీజియనల్ మేనేజరు శ్రీ ఏ. ఆర్. ప్రభాకరరావు సాలూర్లకోటలో ఒక లక్ష రూపాయల ఋణాలు అందజేశారు. 58 మంది షె. కు. వారికి, 40 మంది బె. త. వారికి అవి లభించాయి.

ఇందులో ఉన్న పథకాలలో చిన్న వ్యాపారులకు 26సైకిళ్ళు, 17 గేదెలు, 2 కుట్టు మిషన్లు, 21 మంది క్వారీ పని వారికి క్వారీ పరికరాలు, 4 సైకిలు రిక్షాలు, 10 బళ్ళ ఎద్దులు, అంగవికలురకు సైకిళ్ళు, 5 గురు చర్మకారులకు శిక్షణఉన్నాయి. ఈ పథకాలన్నిటికి సాలూర్లకోట స్టేటు బ్యాంకు ఆర్థిక వనరులు సమకూర్చింది.

కాకినాడ స్టేటు బ్యాంకు మేనేజరు శ్రీ కె. మాకరాజు అధ్యక్షత వహించారు. సాలూర్లకోట స్టేటు బ్యాంకుకు చెందిన శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు స్వాగతం పలికారు. శ్రీ వి. రమణారావు వందన సమర్పణ చేశారు.

యానాంలో హోంగార్డ్స్ కేంద్రం

యానాంలో చిన్న హోంగార్డ్స్ కేంద్రం ఒకటి స్థాపించబడుతుందని అడ్మినిస్ట్రేటర్ శ్రీ పి. నాగేంద్రరావు ప్రసంగిస్తూ స్వచ్ఛంద సేవా సంస్థలు, రాజకీయపార్టీలు ఈ కార్యక్రమములో సహకరించాలన్నారు.

కామవరపుకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వి. శోభనాద్రికి మొదటి బహుమతి రు. 152, భీమడోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన శ్రీమతి ఎస్. సంతోషమ్మకు ద్వితీయ బహుమతి రు. 100, డి. ప్రోమూపత్యమ్మకు తృతీయ బహుమతి లభించింది. బ్యాంకు చీఫ్ రీజియనల్ మేనేజర్ ఈ బహుమతుల అందజేశారు.

వైద్య అధికారులకు మెమెంటోలు అందజేశారు. స్టేట్ బ్యాంక్ బ్రాంచి మేనేజర్ శ్రీ డి. వి. సీతాపతిరావు స్వాగతం చెప్పారు.

శ్రీ వి. సత్యప్రసాద్ వందన సమర్పణ చేశారు. (వి)

కుటుంబనియంత్రణకు స్టేటు బ్యాంకు ప్రోత్సాహం

ఏలూరు, మార్చి 23 : ముగిసిపోతున్న నిరక్షరాస్యులను, రక్తదానం, శ్వేత చికిత్స శిబిరాలు, కుటుంబనియంత్రణ శిబిరాలు వంటి బాంకింగేతర కార్యక్రమాల అమలుకు ఒక బ్యాంకింగ్ విభాగం ప్రారంభమైందని స్టేట్ బాంక్ చీఫ్ రీజియనల్ మేనేజర్ శ్రీ పట్టాభిరామన్ ఇక్కడ లాప్రోస్కోపిక్ శిబిరం ముగింపు ఉత్సవ సందర్భంగా ప్రసంగిస్తూ చెప్పారు.

ఈ శిబిరంలో 204 లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలలో జయప్రదంగా నిర్వహించారు.

వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధికి, బలహీనవర్గాలకు ఋణంగా స్టేట్ బ్యాంకు కోట్లాది రూపాయలు ఋణంగా యిచ్చిందని శ్రీ పట్టాభిరామన్ తెలిపారు.

జనాభాను అరికట్టవలసిన అవసరతను వివరిస్తూ స్టేటు బ్యాంకు కూడా ప్రోత్సాహం సమకూరుస్తుందన్నారు. శస్త్ర చికిత్సలు చేయించుకున్న స్త్రీలందరికి ప్రత్యేక పోత్సాహాలు సమకూర్చడం జరిగిందన్నారు.

ఫుడ్‌సిపల్ చైర్మన్ శ్రీ బి. శ్రీహరి రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఈ జిల్లాలో నిర్వహించే కుటుంబనియంత్రణ శస్త్ర చికిత్సలలో శిబిరాలన్నింటికి ఆదనపు ప్రోత్సాహాలు సమకూరుస్తామని బ్యాంకు రీజియల్ మేనేజర్ శ్రీ సి. వి. రమణ వాగ్దానం చేశారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీ ఎం. శ్రీరాములు వెల్లడించారు. విరుద్యోగులైన వాలంటీర్లు, డిపార్టుమెంటుకి చెందిన ప్రభుత్వోద్యోగులు ఇందులో చేరవచ్చని ఆయన చెప్పారు. ప్రముఖుల రాక, పండుగలు, ప్రదర్శనలు, రాత్రిగస్తీ, ఇంటి పహరాలో పోలీసు పనులకు సహాయకంగా మిలిటరీ ఇవ్వబడుతుందని ఆయన చెప్పారు. యానాం పండితేరి రాష్ట్రంలో ఉంది. (క)

అగ్నిప్రమాదంలో గృహిణి మృతి

తణుకు, మార్చి 23 : పజ్జాపురంకు చెందిన సత్తి గంగాభవాని వంట చేయుచుండగా చీరకు నిప్పంటుకుని ప్రమాదస్థితిలో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా మూడు రోజుల అనంతరం మరణించింది.

తాలువలో శవం

పేల్పూరువద్ద కాల్వలో 30 సం.ల వయస్సు వున్న ఒక పురుషుని శవం తేలియాడు చుండగా పోలీసులు తెలిపితిసి పరీక్ష చేయించారు ఆ శవం ఎవరిదైనది యింత వరకు గుర్తు తెలియలేదు.

మనసినిమాలు

గుర్తు పట్టొద్దా?

సినిమాలలో ఏదైనా బృందంపాట వుంటే బృందం అంతా ఒకటే "డ్రస్" వేస్తే హీరో హీరోయిన్ మరొక డ్రస్ వేస్తారు అలాగే ఎందుకు వేయాలి? అందరి లాగే వేయకూడదా?

జి వెంకటరత్నము,తేరాప్ కె. సూర్యారావు, బూత్పు గూడెము విలేజి, ఎన్ రామన్న పాలెం పోస్టు, పోలవరం (వెస్ట్ గోదావరి)

(మన సినిమాలు శీర్షికక్రింద ప్రచురించిన లేఖలు వ్రాసినవారికి ఒక నెల రోజులపాటు ఆంధ్రపత్రిక దినపత్రిక పంపుతాము.)

చంద్రగిరి పోలీస్ రైటర్ 16 నుంచి గైర్‌హాజరు

తిరుపతి, మార్చి 23: తమిళనాడు బస్సు డ్రయివరును కాల్చి చంపినట్లుగా చెప్పబడుతున్న చంద్రగిరి పోలీసు స్టేషన్ రైటరు షేక్ సాబ్ కేసు అనుమానంతో సహా మార్చి 16 నుంచి డ్యూటీకి గైరు హాజరవుతున్నాడని ఇక్కడ పోలీసు వర్గాలవారు పేర్కొన్నారు.

దుర్వినియోగం, దొంగతనం, అనుమతి లేకుండాదూనివేయడంఅనేక నేరాలను సత్తార్ సాబ్‌పై మోపారు. మొన్న సాయంత్రం చంద్రగిరి పోలీసు స్టేషనులో కేసు నమోదు చేశారు.

అతని స్వాధీనంలో ఉన్న అయిదు వేల రూపాయల నిలువలను అస్తితో అతను సరాసరి వంటనట్లు పోలీసులు పేర్కొన్నారు.

సత్తార్ సాబ్‌ను గురించి సమగ్ర నివేదికను జిల్లా పోలీసు అధికారులు కర్నూలుకు పోలీసు లకు పంపారు.

స్పెషల్ బ్రాంచి హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోట్ చేసి, సుదూరప్రాంతానికి బదిలీ చేసినందుకు సత్తార్ నైరాశ్యం చెందినట్లు తెలుస్తున్నదని పోలీసులు పేర్కొంటున్నారు.

ఉపాధ్యాయునిపై దౌర్జన్యం

వెంకటగిరి, మార్చి 23 : నెల్లూరు జిల్లా వెంకటగిరి తాలూకా చిన్నపరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ పవ్వు కృష్ణారెడ్డి అనే రైతు యీ నెల 17వ తేదీ సాటాల లోనికి విద్య బోధన జరుగుతున్న సమయంలో ప్రవేశించి ఉపాధ్యాయుడు శ్రీ కె. సుబ్బయ్యను బయటకు లాగి కొట్టాడనే సంఘటన తెలియవచ్చింది.

టీచరు సమర్పించిన ఫిర్యాదుపై వెంకటగిరి పోలీసువారు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

శ్రీ పవ్వు కృష్ణయ్య కుమారుడు లోగడ పాటశాల భవన బిటికి తలుపులు పగులగొట్టినారనే కారణంగా ఉపాధ్యాయుడు ఆ విద్యార్థిని మందలించడం, అందుకు బాలుని తండ్రి కోపబడి ఉపాధ్యాయుని కొట్టడం జరిగింది అని తెలియవచ్చింది. (వి)

నరసరావు పేట శ్రీ వెంపటి చినసత్యం బృందంచే శ్రీనివాస కళ్యాణంలోని లక్ష్మీ—నారాయణులు కుమారి శశికళ, కుమారి శోభా నటరాజన్

నరసరావుపేటలో శ్రీనివాస కళ్యాణం

కూచిపూడి నాట్యాచార్య, కళాప్రపూర్ణ శ్రీ వెంపటి చినసత్యంగారి బృందం ప్రదర్శించిన నృత్యనాటిక శ్రీ శ్రీనివాసకళ్యాణం కళ్యాణ దివ్య వైభవాన్ని హృద్యంగా చిత్రికరించి ప్రస్తావనలో పేర్కొన్నట్లుగా నరసరావుపేట రసజ్ఞులకు ఆనంద సంతర్పణం చేసినది

నరసరావుపేట త్యాగరాజ గానసభవారి ఆధ్వర్యంలో యీప్రదర్శన జరిగింది.

విశ్వ కళ్యాణార్థమై భువికి దిగివచ్చిన శ్రీ లక్ష్మీ నారాయణుల దివ్య చరితమే దీని యితి వృత్తము. ఇది నాటకీయత గలిగిన యితివృత్తం గాబట్టి చిత్రీకరణ రసవత్తరంగా వుండి సామాజికులకు హృదయోల్లాసం కల్గించినది.

యస్. వి. భుజంగరాయ శర్మగారి సాహిత్యం, వెంపటివారి యీనాకళాకృతికి తావి కలుగ చేసింది.

సుమారు 30 మంది నర్తకులతో, కృతి విహితంగా, లయబద్ధంగా, నృత్య సముచితంగా కథను నడిపించడం తేలికైన పని గాదు. నాటకంలో ప్రతికలిక, ప్రతిమనో భావం, నృత్యబద్ధంగానే ప్రదర్శించాలి. పైగా సంప్రదాయ విహితంగా వుండాలి. యిది సాధించడం తేలికైన పనిగాదు. ఈ కష్టసాధ్యాన్ని, సాధ్యంచేసి తనవైపుణ్యాన్ని ప్రదర్శించారు శ్రీ వెంపటి. ఆయన రంగం మీద నటించిన పోలువా ఆయన తనస్వమాత్రం ప్రతి పాత్రలోనూ మూర్తీభవించి తింగా కనిపిస్తూంది

ఈ యితి వృత్తాన్ని కేవలం నాటకంగా ప్రదర్శించి సాధించలేని ప్రధానోద్దేశం కథను చినసత్యం యీ నృత్య నాటికద్వారా సాధించారు.

ఆయా సన్నివేశాలలోని నృత్యం ఒక దానిని మించి మరొకటిగా వుంది.

గోవత్సల రూపంలో ప్రదర్శించిన అభినయం, ముఖ్యంగా ఎరుకలసానిగా శ్రీమతి బాల ప్రదర్శించిన జానపద నృత్యం ప్రేక్షకులను బాగాఆకట్టుకున్నాయి. పద్మావతిగా నటించిన కుమారి పద్మామోహన్ నృత్య కళా విన్యాసం, అతిప్రశంస నీయంగా వుంది. తన విన్యారిత నేత్రాలతో ఆమె ప్రదర్శించిన సాత్వికాభినయం సురపురనిది. సరస్వతిగా నటించిన కుమారి సత్యప్రియ ప్రసిద్ధ చిత్రకారుడు రవివర్మ రచించిన సరస్వతీ దేవి ఆకృతికంటే మిన్నగనున్నట్లు అనిపించింది

భృగుమహర్షి, చోళ ప్రభువు, అళాకరాజుగా శ్రీ వేదాంతం రత్నయ్య శర్మ ప్రదర్శించిన రుద్రం, దర్పం, సాత్వికత అత్రిమానంగా వున్నాయి. వకుళగా దుర్గాదేవి ప్రదర్శించిన ప్రతిజ్ఞాత్మక భక్తి, ప్రతిస్పంది నాత్మకంగా వుంది. యిలా వ్రాసుకుంటూ పోతే ఎంతో వ్రాయవలసి వుంటుంది.

ప్రత్యేకంగా పేర్కొన దగిన రంగాలు అలంకరణ, సెట్టింగులు, వీటి నన్నింటిని శ్రీ చినసత్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మద్రాసులో ప్రసిద్ధ కళాకారులచేత యీరూపు చేయించారు.

యీనృత్య నాటికలోని గేయాలకు స్వర కల్పన గావించిన శ్రీ పి. సంగీతరావు అభినందనీయులు. దీనికి తగినట్లుగా శ్రీ బి. గోపాలం, శ్రీ లోకనాథ శర్మ, శ్రీమతివరలక్ష్మి, కుమారి పద్మావతి తమ మధుర గాత్రాలతో సహకరించారు. శ్రీ వి. సత్యనారాయణ, శ్రీ వీరాంజనేయ రూపొందించిన అపూర్వం కన్నుల పండువుగా వుంది. ఫిడేలు, ఫ్లూటు పై శ్రీ జి. నాగరాజన్, మృదంగంపై యస్.ఆర్. గోవిందరావు, వీణపై శ్రీసంగీత రావులు సహకరించారు. శ్రీ చినసత్యం స్వయంగా నట్టువాంగం నిర్వహించారు.

ఈ నృత్య నాటికను టివిశాలలో గూడా ఆనవడించి ఈ కళాకారుల చేతనే ప్రదర్శనల నిర్వహిస్తున్నారు. త్వరలో రుక్మిణీ కళ్యాణ నృత్య నాటికను చేపట్టనున్నట్లు వెల్లడించారు.

పాలపర్తి వీర అంజనేయులు.

ఆర్మీనియా బృందానికి పౌర సత్కారం

విజయవాడ, మార్చి 23 : సోవియట్ యూనియన్‌కు చెందిన ఆర్మీనియా ఆర్థిక మంత్రి శ్రీ జె. ఎ. జానోయాన్, ప్రాణ ప్రతుల పరిశోధన కేంద్రం డైరెక్టరు శ్రీ ఎస్. ఎస్. ఆరేస్ షత్యాన్‌లను సోమవారం సాయంత్రం ఇక్కడ అతిథేయ సంఘం సత్కరించింది సభకు విజయవాడ మేయరు శ్రీ టి. వి. రావు అధ్యక్షత వహించారు. డిప్యూటీ మేయరు శ్రీ బత్తారాములు, శ్రీ మేకపల్లి శ్రీకృష్ణ ప్రభృతులు [illegible] వారు. అతిథులు తమ దేశం [illegible] వివిధ రంగాలలో సాధించిన [illegible] వివరించారు.



అత్యున్నతమైన నాణ్యతకు నిదర్శనం.

పంజాబ్, హర్యానా, ఉ.ప్ర. రాజస్థాన్, బీహారులలోని మంచి పోటీగల మార్కెట్‌లలో 50,000 పైగా స్వరాజ్ తమ విలువను రుజువు పరుచుకున్నాయి.

మన దేశంలోకూడా స్వరాజ్ విస్తృతంగా ప్రశంసలందుకున్నాయి. వీటి ఎగుమతులు అత్యంత తక్కువ వ్యవధిలోనే ఒక్కసారిగా రు. 6.10 కోట్లకు చేరుకున్నాయి.

ట్రాక్టరులతో మొదలుపెట్టి ఒకేఒక వస్తువు వుత్పత్తిచేసే కంపెనిగా ప్రారంభమై స్వరాజ్ అనేక రకాల వస్తువులు వుత్పత్తిచేసే సంస్థగా విస్తరించబడింది.

పంజాబ్‌లోని చప్పారుచెరిలో వున్న దీని కర్మాగారం పూర్తిగా భారతదేశంలోనే రూపకల్పన జరిగి, దేశవాళీ పరికరాలతో తయారయిన కంటైనర్ హార్వెస్టర్లు స్వరాజ్ 8100 వుత్పత్తిచేసే దేశంలోని ఏకైక సంస్థ. ఈ కంపెనికి చెందిన పౌండ్రి పంజాబ్‌లోని మజీలో వుంది. ఇదికూడా ఇటువంటి అత్యంత, అధునాతనమయిన విభాగాలలో ఒకటి. యింకా అనేక కొత్త కృషి రంగాలలో విజయాలను సాధించి దేశ పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడదేందుకు అన్ని విధాలా ఆయత్తమైంది.



ప్రగతి మరియు సౌభాగ్యాలకు
పంజాబ్ ట్రాక్టర్స్ లిమిటెడ్
ఎస్.ఎ.ఎస్. నగర్-160051 (చండీగఢ్ సమీపంలో)

[ADT-3112]

పాత ఇనుపసామాన్ల దుకాణాలకు చేరుతున్న ప్రాచీన కళాసంపద

వరంగల్, మార్చి 23:

జిల్లాలోని వర్ధన్నపేటకు 11 కి. మీ. దూరంలో వున్న జఫర్‌మహ్ గ్రామంలోని అతి ప్రాచీనమైన కోటనుండి వాటి రాజులు ఉపయోగించిన ఏరంగుదు, తోపులు, వందలోహాలతో తయారయిన యుద్ధ సామగ్రి మెలమెల్లగా పాత ఇనుపసామాన్లు కొనుగోలుచేసే దుకాణాలకు చేరుతున్నట్లు తెలుస్తోంది. ఈ కోటని వడ్డెర రాజులు నిర్మించిన కారణంగా అప్పట్లో ఈ గ్రామాన్ని వేద్పుకొండ అని పిలిచేవారని చెబుతారు.

ఈ కోటను తిరిగి జఫరుద్దౌలా అనే మహమ్మదీయుడు విశాలంగా వుండేట్లు తీర్చిదిద్దిన కారణంగా ఈ గ్రామానికి జఫర్‌మహ్ అనే పేరు వచ్చిందట. ఈ కోట కొంతకాలం పాటు కాకతీయ చక్రవర్తుల ఆధీనంలో వున్నట్లు కొడకండ్ల తాలూకాలో వున్న గూడూరులోని వాళ్ళశిలాశాసనం ద్వారా తెలుస్తోంది. నిర్మించబడిన దుర్గాలను లక్కమేటలు అనే పేరుతో పిలుస్తూంటారు అక్కడి ప్రజలు. ఇక్కడున్న కొండలచుట్టూ బలిష్టమయిన బురుజులతో కూడిన వొక రాతి గోడ వుంది. ఈ గోడలో వున్న విశేషమేమిటంటే-నున్నంకానీ, మట్టికానీ ఈ గోడ నిర్మాణానికి ఉపయోగించలేదు. కేవలం శిలక రాళ్ళని పేర్చటం మాత్రం జరిగింది.

ప్రస్తుతం తుపాకులు ఏమయ్యాయో తెలియదుగాని, ఇటీవలిదాకా దాదాపు వంద తోపులు మరియు దీనికి ఉపయోగించే గుండ్లు కూడ వుండేవనీ, అవి రోజురోజుకు మాయమవుతూ ప్రస్తుతం కొన్ని అక్కడక్కడ మట్టిలో పేడుకొనిపోయి వున్నట్లు తెలుస్తోంది. వంద లోహాలతో ఈ తోపులను తయారు చేస్తారనీ, కమక విగ్రహాలను తయారు చేసేవారికి ఇవి బాగా ఉపయోగపడతాయని తెల్పింది. ఒక తోపుని రెండుగా విడగొట్టి బండిలో తీసికొనిపోతున్న దొంగలను గతంలో తాము పట్టుకోవటం జరిగిందని గ్రామస్థులు పేర్కొన్నారు. "ప్రాచీన కళా సంపదను రక్షించటం మన ధర్మం దీన్ని ఎవరూ కాకరాదు" అనే అర్థం స్ఫురించేలా వున్న వొక బోర్డుని రాష్ట్ర పురావస్తు శాఖవారు ఇక్కడ వుంచారు. అయినా ఏం లాభం? దేని కోసం దానిదే. గతంలో పిరంగులను తయారు చేసేందుకు బంగారం కూడ ఉపయోగించినట్లు తెలిసి కొందరు ప్రబుద్ధులు వాటిని కరిగించేందుకు కూడ ప్రయత్నాలను చేశారట!

ఈ గ్రామాన్ని "వంద నరసింహక్షేత్రం" అని కూడ అంటారు. ఇక్కడున్న కొండపై నాలుగు దిక్కుల్లో వున్న దేవాలయాల్లో వీర నరసింహ, సుప్రసన్న నరసింహ, కొండ సింగరప్ప నరసింహ, లక్ష్మీనరసింహ స్వాములు వుండగా నడుమన యోగానంద నరసింహ స్వామి వున్నారు. ఈ ఆలయాలకు సంబంధించిన శిలాశాసనాలు లభించలేదు, అయితే విరాట్ మూర్తులకు సంబంధించిన కథలు జనంలో బాగా ప్రాచుర్యాన్ని పొంది వున్నాయి.

ఏది ఏమైనా ఇక్కడి కోటలోవున్న కళాసంపద, యుద్ధసామగ్రి స్వాధ్యక్షులు హస్తాలకు చిక్కకుండా కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర పురావస్తు శాఖపై వుంది. (కు)

ఇంటర్మీడియేట్ బోర్డు వైద్యం

హైదరాబాదు, మార్చి 23:

పరీక్షల పర్యవేక్షకులుగా ఒక కాలేజి లెక్చరర్లను మరో కాలేజికి వంపాలనే నిర్ణయం వల్ల అధ్యాపకులు మరిన్ని బెదిరింపులకు, చిత్రహింసలకు గురికావలసి వస్తుందదనీ, లెక్చరర్లు కొత్తవారు కావటంవల్ల విద్యార్థులకు నైతికంగా ఎలాంటి భయం ఉండనిరాష్ట్ర ప్రభుత్వ కాలేజి టీచర్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. నుద్నారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ నిర్ణయాన్ని పునః పరిశీలించాలని ఇంటర్మీడియేట్ బోర్డుకు ఆయన విజ్ఞప్తి చేస్తూ, కాపీలు కొట్టే విద్యార్థులపై తగిన చర్య లేకపోవడం వల్లనే పరీక్షలలో కాపీలు కొట్టడం భారీఎత్తున సాగడానికి కారణమన్నారు.

ప్రతి పరీక్ష కేంద్రంలోనూ గస్తీ సిబ్బందితో శాశ్వత తనిఖీ బృందాలను ఏర్పాటుచేయాలనీ, ఇంటర్మీడియేట్, విశ్వవిద్యాలయ పరీక్షలను సక్రమంగా నిర్వహించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని అన్నారు.

డిగ్రీపరీక్షల నిర్వహణపై లెక్చరర్ల ప్రతినిధులతోను వైస్ ఛాన్సలర్లతోను సమావేశాన్ని ఏర్పాటుచేయాలని ప్రభుత్వానికి ఆయన సూచించాడు.

ఉస్మానియా యూనివర్సిటీపై నివేదిక: స్పీకర్ వద్ద సభ్యులు చూసే ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23:

ఉస్మానియా విశ్వవిద్యాలయం వివిధ శాఖల పని తీరును సమీక్షించడానికి 1973 లో నియమించబడిన పి. శ్రీరాములు సంఘం నివేదికను బహిరంగపరచడానికి విద్యామంత్రి శ్రీ ఆనంద గజపతిరాజు సిద్ధపడినట్లే శాసన సభలో బుధవారం ఉదయం గందరగోళం జరిగింది.

ఒక న్యాయమూర్తి బహిరంగంగా విచారణ జరిపి సమర్పించిన నివేదిక రహస్య నివేదిక అనడానికి వీలులేదు. దానిని సభకు సమర్పించమని కోరే హక్కు సభ్యులకు వుందని శ్రీ సమరసింహారెడ్డి (ఇం. కాం.) ప్రభృతులు వాదించారు.

ఈ సంఘం సమర్పించిన నివేదిక ప్రాథమిక నివేదిక మాత్రమేనని, ఇంకా నిర్ధారించబడని ఆరోపణలు బయట పెట్టడం సమంజసంకాదని మంత్రి వాదించారు.

అయితే ఈ సమాధానం సభ్యులను సంతృప్తి పరచలేదు. చాలా మంది ప్రతిపక్ష సభ్యులు ఒకేసారిలేచి బిగ్గరగా మాట్లాడటం ప్రారంభించటంతో ఎవరు ఏమంటున్నదీ కొంత సేపు వినిపించనే లేదు. ఒక దశలో శ్రీ సి. జంగారెడ్డి (బి. జె. పి) గట్టిగా ఏదో అంటూ కొన్ని కాగితాలను గిరవాటు వేయడం కనిపించింది దానితో తెలుగుదేశం సభ్యులు చాలామందిలేచి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సభాపతి ఈ విషయంలో రూలింగ్ ఇవ్వాలని కోరారు. సభ్యుడు ఏదో ఉద్రేకంలో అలా చేశారని దీనిపై రూలింగ్ ఇవ్వాల్సిన అవసరం లేదని సభాపతి శ్రీ తంగి సత్యనారాయణ చెప్పారు.

ఆపైన శ్రీ ఎం. వెంకయ్య నాయుడు (బి.జె.పి) మాట్లాడుతూ నివేదికను బహిరంగపరచడం సమంజసం కాదనుకుంటే సభావతిగిలో సభ్యులకు నివేదికను చూపించ వచ్చునని సూచించగా అందుకు మంత్రి అంగీకరించారు. అసక్తిగల సభ్యులు సభావతిగదిలో నివేదిక చూడవచ్చునని. అందులో వివరాలు బహిర్గతం చేయరాదని మంత్రి అన్నారు.

ఈ నివేదిక గురించి శ్రీ ఇంద్రసేనారెడ్డి (బి.జె.పి.) సావధాన తీర్మానాన్ని ప్రతిపాదించారు. తీర్మానంపై మంత్రి ఆనందగజపతి రాజు ప్రకటన చేస్తూ రిటైరైన న్యాయమూర్తి శ్రీ పి. శ్రీరాములతో నియమించబడిన ఈ సంఘానికి వ్యక్తుల పిర్యాదులు వివిధ శాఖల పనితీరుపై సమీక్ష పరిశీలనాంశాలుగా నివేదించడం జరిగిందని చెప్పారు. 28 వ్యక్తిగత అర్జీలను ఈ సంఘం పరిశీలించి సిఫార్సులు చేసిందని. 11 కేసులు కమిషన్ పరిధిలోకిరావంటూ వాటి విషయంలో సిఫార్సు చేయలేదని తెలిపారు. కొన్ని సందర్భాల్లో వ్యక్తులు కమీషన్ ముందు హాజరుకాలేదని, 8 సందర్భాల్లో ఉత్తరువులు జారీ అయినాయని. సందర్భంలో విశ్వవిద్యాలయ పరిశీలన జరుగుతోందని మంత్రి చెప్పారు. తేలవలసినవి ఇంకా రెండేళ్లు వుండగా అందులో ఒకటి తీయ విశ్వ విద్యాలయానికి చెందిన మరొకటి కోర్టు ముందున్నదని అన్నారు. చెప్పారు.

వివిధ శాఖల పనితీరు గురించి సంఘం చేసిన 22 సిఫార్సులలో సిఫార్సులను విశ్వ విద్యాలయం అమలు జరిపింది. మూడింటిని తిరస్కరించింది. 2 పరిశీలనలో వున్నాయని చెప్పారు.

పాల సమాఖ్యలో 'చిదంబర రహస్యాలు'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23

పాల సమాఖ్య వద్ద రు. 15 కోట్ల విలువగల ఉత్పత్తులుండగా, 10 కోట్లు విలువ నేయి, రు 5 కోట్లు ఇతర వస్తువులు. అరేసు నెలలుగా నిలవ ఉన్నాయనీ, వీటి మార్కెటింగ్‌ను గురించి అధికారులు శ్రద్ధ వహించక పోవడం వల్ల ఇవి పాడయి పోతున్నాయనీ విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇప్పటికే కొంత నేయీ, కొన్ని ఇతర వస్తువులు పాడయిపోయాయట కూడా.

పాలసమాఖ్యకు కోట్లాది రూపాయలు నష్టంవస్తోందని అధికారులు చెబుతూ పాలధర హెచ్చింపు ఒక్కటే దీనికి మార్గమని సూచించడం, ఆ విధంగా పెంచడం యింతవరకు అలవాటయిపోయింది. మంత్రులూకూడా యిదే విషయాన్ని పునరుద్ఘాటించడి మేతిప్ప నష్టాలకు అసలు కారణాలను తెలిసికొనడానికి ప్రయత్నాలు జరిగడంలేదు. ఈ కారణాలు "చిదంబర రహస్యాలు"గానే వుండిపోతున్నాయి.

తమపద్ద నిల్వలను అమ్మడంపట్ల అధికారులు నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారనడానికి యిటీవలి ఒక సంఘటనను ఉదాహరణగా పేర్కొనవచ్చు. మన దేశానికి గల్ఫ్ దేశం నుంచి వచ్చిన ఒక షేక్ యీ నడుకు కొనే ఉద్దేశంతో సమాఖ్యకు వెళ్లగా అయనకు సమాఖ్య మేనేజింగ్ డైరెక్టరు, ఆయన తర్వాతి అధికారి దర్శనం లభించలేదట. ఈ విషయంకన్నా ఇంతకన్నా ముఖ్యమైన "ఏవో" కొన్ని విషయాలలో ఉండి, సంబంధింపులకు వ్యవధిలేదని షేక్‌కు తెలియజేశారట. ఆయన ఇక్కడి నుండి తమిళనాడు వెళ్లినట్లు తెలిసింది.

పాల సమాఖ్యలో అవినీతి పెరిగిపోయిందనీ, ఉద్యోగులను తీసివేయడం, బదిలీలు చేయడం వల్ల చూపుతున్న ప్రత్యేక శ్రద్ధలో వెయ్యో వంతయినా ఉత్పత్తుల అమ్మకాల వల్ల చూపడం లేదనీ సమాఖ్య ఉద్యోగులు అందరూ ఏకగ్రీవంగా అభిప్రాయపడుతున్నారు. నష్టాలను భర్తీ చేయడానికి పొదుపు చర్యలను చూపుతున్నారు కాని, ఇది అవినీతిని కప్పిపుచ్చడానికి మాత్రమే ఉపయోగపడుతోందన్న భావం సర్వత్రా నాటుకుపోతోంది. పొదుపు పేరుతో కాస్త్రుల, జీపులు ఇరవైయింటిని అమ్మివేశారు. వాహనాలు లేవు కదా అని ప్రయివర్లకు రివర్స్ (తక్కువ స్థాయి ఉద్యోగాలకు మార్చడం) ఇచ్చారు. దీనితో పిరిస్కేల్స్, ఇతర సౌకర్యాలు తగ్గుతాయి. వీరు కోర్టుకువెళ్లే ఆలోచనలో వున్నారు మరోవిషయం హైదరాబాదు, విజయవాడ, విశాఖలలో జరిగే ఎగ్జిబిషన్‌లలో సమాఖ్యవారు స్టాల్స్ పెడతారు. ఈ స్టాల్స్‌కు ఇతర పనులకు వలెనే పాలవేటువారికి కాంట్రాక్టు యిచ్చేవారు. ఈ మొత్తం హెచ్చుగా వుందని రెండున్నర సంవత్సరాలక్రితం ముగ్గురికి-ఒక జర్నలిస్టు, ఒక రచయిత, ఒక ఆర్టిస్టునుంచి క్రోట్ చేశారు. ఇలాంటివారు ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్ ద్వారా అభించరని నేడుగా తీసికొన్నారు. వీరినుంచి ప్రాపిడెంట్ ఫండ్ తీసుకోవటంలేదు. వివాహాలకు రుణాలను కూడా ఇచ్చారు. కాని గత నవంబర్ 19 న ఏకపక్షమయిన నోటీసు గాని, పరిహారం గాని లేకుండా ఈ ముగ్గురినీ తీసివేశారు, ఎంప్లాయ్‌మెంట్ నుంచి రాలేదని కారణం చూపారు. వీరి నియామకాలను బోర్డు ధృవీకరించిన తర్వాతకూడా ఇలా జరుగడం ఆశ్చర్యం కలిగించింది. నలుగురు అకౌంటర్లను తీసివేస్తే వారు కోర్టుకు వెళ్ళారు.

మేనేజింగ్ డైరెక్టర్‌పై ఇదివరలో ఎన్నో అవినీతి ఆరోపణలు వచ్చాయనీ. కాని పలితం ఏమీ లేకపోయిందని ఉద్యోగులు చెప్పారు. ఎం. డి. కి చేదోడు వాదోడుగా ఉన్న డైరెక్టర్ (పెర్సనల్) కూడా ఉద్యోగుల ఆగ్రహానికి గురి అవుతున్నారు. ఈయన మొదట ప్రొద్దుటూరు పాల ఫాక్టరీలో చేరి, రాజీనామా చేసి, కొప్పూరు ఎడువుల ఫాక్టరీలో చేరారట. అక్కడ రాజీనామా చేసి 81 లో మరల ప్రొద్దుటూరు పాల ఫాక్టరీకే వచ్చారు, అక్కడ చేరిన కొద్ది వ్యవధిలోనే ఆయన డైరెక్టర్ పెర్సనల్ అయ్యారు. అంతవరకు సీనియర్‌గా ఉన్న వ్యక్తి కోర్టుకు వెళ్ళారు. పెర్సనల్ మేనేజిమెంటు, ఇండస్ట్రియల్ రిలేషన్స్‌లో టిపిఎం ఉన్న వ్యక్తిని కాదని కంపెనీ సెక్రటరీ పాలసువారికి యీ ఉద్యోగం ఇచ్చారు. ప్రస్తుత డైరెక్టర్ పెర్సనల్ ప్రొద్దుటూరు పాల మిల్క్ పౌడర్ ఫాక్టరీలో అసిస్టెంటు మేనేజరు పదవి రావడం, మరో బంధువుకు విశాఖ మిల్క్ ఫాక్టరీలో ఉద్యోగం లభించింది అని చెప్పడం కన్నా ఏమి చేయగలం అన్నారు ఉద్యోగులు.

మూడు సంవత్సరాల క్రితం ఒక ఇంజనీర్ విడి భాగాలు కొనడానికి రు 1 లక్ష సమాఖ్య నుంచి డ్రా చేశారనీ, కాని ఇంతవరకు వాటిలో ఒకే ఒక వస్తువు మాత్రం సమాఖ్యకు చేరిందన్న రికార్డులు చూపుతున్నాయనీ అంటున్నారు. సమాఖ్యకు ఒక డైరెక్టర్ ఫైనాన్స్ ఉన్నాడు. ఇంటర్నల్ అడిట్ రెండు సంవత్సరాల క్రితం ఒక ఇంజనీర్ విడి భాగాలు కొనడానికి రు 1 లక్ష సమాఖ్య నుంచి డ్రా చేశారనీ, కాని ఇంతవరకు వాటిలో ఒకే ఒక వస్తువు మాత్రం సమాఖ్యకు చేరిందన్న రికార్డులు చూపుతున్నాయనీ అంటున్నారు. సమాఖ్యకు ఒక డైరెక్టర్ ఫైనాన్స్ ఉన్నాడు. ఇంటర్నల్ అడిట్ రెండు సభలలో బుధవారం ఉదయం గందరగోళం జరిగింది.

ఒక న్యాయమూర్తి బహిరంగంగా విచారణ జరిపి సమర్పించిన నివేదిక రహస్య నివేదిక అనడానికి వీలులేదు. దానిని సభకు సమర్పించమని కోరే హక్కు సభ్యులకు వుందని శ్రీ సమరసింహారెడ్డి (ఇం. కాం.) ప్రభృతులు వాదించారు.

ఈ సంఘం సమర్పించిన నివేదిక ప్రాథమిక నివేదిక మాత్రమేనని, ఇంకా నిర్ధారించబడని ఆరోపణలు బయట పెట్టడం సమంజసంకాదని మంత్రి వాదించారు.

అయితే ఈ సమాధానం సభ్యులను సంతృప్తి పరచలేదు. చాలా మంది ప్రతిపక్ష సభ్యులు ఒకేసారిలేచి బిగ్గరగా మాట్లాడటం ప్రారంభించటంతో ఎవరు ఏమంటున్నదీ కొంత సేపు వినిపించనే లేదు. ఒక దశలో శ్రీ సి. జంగారెడ్డి (బి. జె పి) గట్టిగా ఏదో అంటూ కొన్ని కాగితాలను గిరవాటు వేయడం కనిపించింది దానితో తెలుగుదేశం సభ్యులు చాలామందిలేచి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సభాపతి ఈ విషయంలో రూలింగ్ ఇవ్వాలని కోరారు, సభ్యుడు ఏదో ఉద్రేకంలో అలా చేశారని దీనిపై రూలింగ్ ఇవ్వాల్సిన అవసరం లేదని సభాపతి శ్రీ తంగి సత్యనారాయణ చెప్పారు.

ఆపైన శ్రీ ఎం. వెంకయ్య నాయుడు (బి.జె పి) మాట్లాడుతూ నివేదికను బహిరంగపరచడం సమంజసం కాదనుకుంటే సభావతిగదిలో సభ్యులకు నివేదికను చూపించ వచ్చునని సూచించగా అందుకు మంత్రి అంగీకరించారు. అసక్తిగల సభ్యులు సభావతిగదిలో నివేదిక చూడవచ్చునని. అందులో వివరాలు బహిర్గతం చేయరాదని మంత్రి అన్నారు.

ఈ నివేదిక గురించి శ్రీ ఇంద్రసేనారెడ్డి (బి.జె పి.) సావధాన తీర్మానం ప్రతిపాదించారు. తీర్మానంపై మంత్రి ఆనందగజపతి రాజు ప్రకటన చేస్తూ రిటైరైన న్యాయమూర్తి శ్రీ పి. శ్రీరాములతో నియమించబడిన ఈ సంఘానికి వ్యక్తుల పిర్యాదులు వివిధ శాఖల పనితీరుపై సమీక్ష పరిశీలనాంశాలుగా నివేదించడం జరిగిందని చెప్పారు. 28 వ్యక్తిగత అర్జీలను ఈ సంఘం పరిశీలించి సిఫార్సులు చేసిందని. 11 కేసులు కమిషన్ పరిధిలోకిరావంటూ వాటి విషయంలో సిఫార్సు చేయలేదని తెలిపారు. కొన్ని సందర్భాల్లో వ్యక్తులు కమీషన్ ముందు హాజరుకాలేదని, 8 సందర్భాల్లో ఉత్తరువులు జారీ అయినాయని. సందర్భంలో విశ్వవిద్యాలయ పరిశీలన జరుగుతోందని మంత్రి చెప్పారు. తేలవలసినవి ఇంకా రెండేళ్లు వుండగా అందులో ఒకటి తీయ విశ్వ విద్యాలయానికి చెందిన మరొకటి కోర్టు ముందున్నదని అన్నారు. చెప్పారు.

వివిధ శాఖల పనితీరు గురించి సంఘం చేసిన 22 సిఫార్సులలో సిఫార్సులను విశ్వ విద్యాలయం అమలు జరిపింది. మూడింటిని తిరస్కరించిందని. 2 పరిశీలనలో వున్నాయని చెప్పారు.

కృష్ణానది మిగులునీటి వినియోగంపై నిపుణులసంఘం: నల్లపరెడ్డి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు మార్చి 23:

సంప్రదింపులలో కలిసి వ్యవహరిస్తున్న కృష్ణానది అదనపు జలాలనువినియోగించుకోవడానికి కొంతగా రాష్ట్రంలో శాశ్వతవిధానాలను నిర్ణయించడానికి నీటి లేక్క రాష్ట్ర నీటివనరుల శాఖ మంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలియజేశారు.

కృష్ణానదీ జలాల ట్రిబ్యునల్ మంజూరు చేసిన నీటిని వినియోగంలోకి తేవడానికి కర్ణాటక, మహారాష్ట్రలు చేపట్టిన పథకాల నిర్మాణం పూర్తి కానందువల్ల కృష్ణానదిలో ప్రతి ఏటా 1203 శత కోటి ఘనపుటడుగుల అదనపు నీరు వృథాగా పోతున్నదని ఆ పథకాల నిర్మాణం పూర్తయితే అనవసరపు వృథాదని బుధవారం శాసన మండలిలో మంత్రి తెలియజేశారు.

ఇలా మిగులు నీటిని మన రాష్ట్రం తమకు తాత్కాలికంగా వాడుకోవడానికి కర్ణాటకు అనుమతి వుందని, కాని ఆ నీటిపై శాశ్వత అధికారం లేదని చెప్పారు. మిగులు నీటిని శాశ్వతంగా వాడుకోవడానికి శాశ్వత పథకాల నిర్మాణానికి కేంద్ర వాటర్ కమిషన్ అనుమతి అభించదని ఆయన అన్నారు.

అయితే మహారాష్ట్రి కర్ణాటకం ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయి, వాటికింద ఆయకట్టు ఏర్పడే వరకు కృష్ణానది మిగులు నీటిని నాగార్జునసాగర్ ఆయకట్టులో, కృష్ణా డెల్టాలో రెండవ పంటకు వాడుకోవచ్చని మంత్రి తెలిపారు.

రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాల వివాదాన్ని పరిష్కరించిన బచావత్ ట్రిబ్యునల్ ఆంధ్రప్రదేశ్‌కు 800 శత కోటి ఘనపు అడుగుల నీరు, కర్ణాటకకు 700 శ కోటి ఘ. అ. రాష్ట్రానికు 560 శ. కోటి ఘ. నీరు మంజూరు చేసే దని ఆయన వివరించారు. ఈ నీటి పంపిణీపై క్రీ. శ. 2001 (మరో 18 సంవత్సరాలు)లో పునర్నిర్ణయం తీసుకుంటారని, అప్పటి వరకు కృష్ణానదిలో పారే మిగులు నీటిని తాత్కాలికంగా వాడుకోవచ్చు. తన్నీ పై హక్కును నిరూపించలేమని శ్రీ శ్రీనివాసులు రెడ్డి చెప్పారు.

సంఘాన్ని తన నివేదికను ఏప్రిల్ 30 లోగా సమర్పించాలని కోరామని తెలిపారు.

ప్రముఖ ఇంజనీర్లు శ్రీ జె రాజారావు శ్రీ ఎం. ఎల్ స్వామి తదితరులతో కూడిన ఈ సంఘం సభ్యులు కొందరు రిటైరయినందున త్వరలో ఈ సంఘాన్ని పునర్ నిర్మిస్తామని ఆయన చెప్పారు.

తెలంగాణా, రాయలసీమ అవసరమైన ఇతర ప్రాంతాలకు సమంగా నీటి పంపిణీకి సూచనలు చేయడానికి యిటీవలి సంఘాన్ని నియమించామని తెలిపారు.

మిగులు నీటిని వాడుకోవడానికి పథకాలను నిర్మించాలని పలువురు సభ్యులు సూచన చేయగా, దానికి అనుమతి లభించదని మంత్రి చెప్పారు మిగులు నీటి ఆధారంగా పులిచింతలపద్ద బాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం నీ లాకాదని శ్రీ నుంకర సత్యనారాయణ(తె.దే)కు మంత్రి సమాధానం చేశారు.

నదిలో సమృద్ధికంగా పారుతుండనే నీటిలో 76శాతం నీటిని వాడుకోవడానికి వీలుగా ప్రాజెక్టుల నిర్మాణానికి అనుమతి లభిస్తుందని చెబుతూ కొత్త పథకాలు వీలు కాదని ఆయన అన్నారు. కృష్ణా జలాలను మద్రాసుకు మంచినీటి సరఫరాకు మళ్లించే పథకం కొత్తది కాదని ఆయన సెప్పారు. రు. 220 కోట్లతో ఓపెన్‌డానెల్ తవ్వి మద్రాసు నీరుతీసుకెడితారని మధ్యలోనున్న రాయలసీమ భూములకు నెల్లూరుజిల్లా చిత్తూరు జిల్లా భూములకుకూడా ఈకాలువను మంచినీరు ఇస్తామని శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి (ఇం. కాం)కు శ్రీ శ్రీనివాసులురెడ్డి చెప్పారు.

అంతర్‌గావ్ కార్మికులకు మే నుండి జీతాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23:

కరీంనగర్ జిల్లాలోని అంతర్‌గావ్ సూపర్ మిల్లు కార్మికులకు మేనెలనుండి మామూలుగా జీతాలు చెల్లించబడతాయని కార్మికమంత్రి శ్రీ ఎం రామచంద్రదాసు బుధవారం ఉదయం శాసనసభలో తెలియజేశారు.

శ్రీయుతులు కె మృత్యుంజయం (సిపిఎం) ఎన్ ఇంద్రసేనారెడ్డి సి జంగారెడ్డి (బి.జె.పి) అడిగిన ప్రశ్నల వ్యవధి ప్రస్తావన మంత్రి జవాబిస్తూ అంతర్‌గావ్ సూపర్ మిల్లు కార్మికులకు నెలనుండి జీతాలు చెల్లించనని మాట వాస్తవమని అంగీకరించారు. అయితే కార్మికులకు అడ్వాన్సులు చెల్లిస్తున్నామని, మేనుండి యథావిధిగా జీతాలు చెల్లించబడతాయని మంత్రి పేర్కొన్నారు.

వేతన బకాయిల చెల్లింపు నిమిత్తం చర్యలు తైకొంటున్నామని. 1983 మార్చి మే నెలల మధ్య వేతన బకాయిలు చెల్లించాలని మేరకు యాజమాన్యంతో వివాదం మధ్య మౌఖికంగా మాత్రమే అవగాహన కుదిరిందని శ్రీ రామచంద్రరావు వివరించారు.

డీజిల్ కాకుండా అడ్వాన్స్ ఎందుకు చెల్లించవలసి వచ్చిందని శ్రీ మృత్యుంజయం అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ డీజిల్‌కి సరిపోయి నంత మొత్తం అడ్వాన్సుగా చెల్లించ బడిందని. అందుకు కార్మిక సంఘం. యాజమాన్యంతో అంగీకరించిందని, అడ్వాన్స్ చెల్లింపువల్ల పి. ఎఫ్ ఇ ఎస్ ఐ. కోతిలుండవని తెలియజేశారు.

శ్రీ జంగారెడ్డి ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ కార్మికులు అడ్వాన్సు మొత్తం తిరిగి చెల్లించనక్కర లేదని అన్నారు. మిల్లు నష్టంతోనడుస్తోందని, మే నుండి జీతాలు చెల్లింపుతోపాటు పి. ఎఫ్, ఇ. ఎస్. ఐ. సదుపాయాలు కొనసాగుతాయని మంత్రి తెల్పారు.

ఈ మిల్లుకు కేంద్రనిధులు మంజూరు అయ్యాయని మే నుండి యథావిధిగా జీతాలు చెల్లిస్తామని మంత్రి శ్రీ రామచంద్రరావు అన్నారు.

పరీక్షలలో మాట్లాడే కిటికీలు

వరంగల్, మార్చి 23:

కిటికీలు మాట్లాడుతాయంటే ఆశ్చర్యంగా వుందా? ఇది పరీక్షల సమయం కనుక కిటికీలే ఏమిటి భర్మా, గోడలు కూడ మాట్లాడుతాయి.

ఇక్కడ జరుగుతున్న పదవ తరగతి పరీక్షల్లోపన్నెటివరకు అడుగుగుడివిద్యార్థులు కాపీకొట్టే సమయంలో పట్టుబడిన కారణంగా"డిబార్" అయినట్లు తెల్పింది. ఈ అడుగుడు విద్యార్థులు పేర్వేదు పరీక్ష కేంద్రాలకు చెందినవారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పరీక్షలు జరుగుతున్నాయి. అయినా పరీక్షార్థుల మిత్రులు, సంబంధీకులు ప్రశ్నలకు దగ్గ జవాబులు అందించేందుకు వివిధ ప్రయత్నాలను కొన సాగిస్తున్నారు. కాపీ చీటీలను అందించటంలో విపలులైనవారు వొక క్రొత్తపద్ధతిని అవలంబించినట్లు అగుపించింది. వో పరీక్ష కేంద్రం దగ్గిర చూస్తే,

తమ అభ్యర్థి కూర్చున్న హాల్‌కు దగ్గిర్లో వొక కిటికిపద్ద నిలబడి వొక వ్యక్తి బిగ్గరగా సందర్భిత ప్రశ్నకు జవాబు చెప్పడం మొదలెట్టాడు. అయినా అధికారులు ఎవరూ పట్టించుకోలేదుగానీ విద్యార్థులంతా ఆ జవాబునిరాసుకోవటం జరిగింది ఇలా పరీక్ష రాస్తున్న విద్యార్థులకు కిటికీలు బాగా ఉపయోగపడ్తున్నాయి. (కు)

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, మార్చి 23:

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు ఈవిధంగా వున్నాయి:

బియ్యం:	
మసూరి పాతవి	రు. 345.00
కొత్తవి	రు. 270.00
సాంబారు పాతవి	రు. 350.00
కొత్తవి	రు. 270.00
హంస పాతవి	రు. 250.00
హంస కొత్తవి	రు. 240.00
జొన్నలు తెల్లని	రు. 195.00
పచ్చని	రు 135.00
గోధుమ ఐస్వీ	రు. 315.00
వర్షత	రు. 270.00
మొక్క జొన్న లోకల్	రు. 150.00
రాగులు	రు. 122.00
సజ్జలు	రు. 125.00
ఉలవలు	రు. 165.00
అముదాలు	రు 370.00
నువ్వులు	రు. 750.00
మిర్చి మేలిరకం	రు. 500.00
పసుపు కొమ్ములు పొట్టివి	రు. 650.00
ఉల్లిపాయలు	రు. 55.00
దనియాలు	రు. 380.00
చింతపండు	రు. 550.00
బెల్లం	
నిజామాబాదు రకం	రు. 160.00
అనకాపల్లి రకం	రు. 215.00
10 కిలోల హురగాయల ధరలు:	
మీరాలం మండి	
బంగాళా దుంపలు	రు. 14.00
టమాటోలు	రు. 8.00
బెండకాయలు	రు. 18.00
వంకాయలు	రు. 14.00
పచ్చిమిర్చి	రు 20.00
హిమ్మాయంగంజ్:	
బంగాళాదుంపలు	రు. 14.00
టమాటోలు	రు. 9.00
బెండకాయలు	రు. 15.00
వంకాయలు	రు. 17.00
పచ్చిమిర్చి	రు. 20.00
మాదన్న పేట:	
టమాటోలు	రు. 10.50
బెండకాయలు	రు. 15.00
వంకాయలు	రు. 17.00
పచ్చిమిర్చి	రు. 20.00
పళ్ళమార్కెట్‌లో ధరలు:	
పన్నవిఅరటిపళ్ళు గెల	రు. 26.00
ఆపిల్ 100	
రాయలి డెలీషియస్	రు. 190.00
మహారాజా	రు 100.00
ద్రాక్ష కె.జి.అనాబ్‌షాహి	రు 3.90
పిట లులేనివి	రు. 7.00

కోడిగ్రుడ్ల ధరలు

హైదరాబాదు, మార్చి 23:

బొంబాయి మార్కెట్ ధర:

నూటికి రూ. 36.50

హైదరాబాదులో

రైతులనుండి కొనుగోలు ధర

నూటికి రూ. 32.00

టోకు అమ్మకందారునూటికి రు.33.00

చిల్లర ధర నూటికి రూ. 34.00

అదర్మంవల్లనే కరువు: రెవెన్యూ మంత్రి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 23:

రాష్ట్రంలో మంచినీటి సౌకర్యం కల్పించేందుకు 1983.84 సంవత్సరంలో రు. 30 కోట్లు ప్రణాళికానిధులు కేటాయించినట్లు పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ కె. రామచంద్రరావు వెల్లడించారు.

రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితులు, మంచినీటి సమస్యపై మంగళ, బుధవారాలు శాసనసభలో జరిగిన స్వల్ప వ్యవధి చర్చకు మంత్రి జవాబిస్తూ, ఇప్పటివరకూ రాష్ట్రంలో మంచినీటి కల్పనకు రు. 160 కోట్లు ఖర్చుపెట్టడం జరిగిందన్నారు.

83.84లో మంచినీటి కల్పనకు ప్రత్యేక సహాయ పథకం క్రింద రు. 5.25 కోట్లు కేటాయించి బడ్జెట్ అన్నారు, అదిగాక అదనంగా అనావృష్టి సహాయ నిధులు గూడా రాబోతున్నాయని మంత్రి శ్రీ రామచంద్రరావు వివరించారు.

రాష్ట్రంలో 59 వేల పైచిలుకు రెవెన్యూ గ్రామాలు, కుగ్రామాలు ఉన్నాయనీ, 12 వేలపైచిలుకు నీటి సమస్యా గ్రామాలు ఉన్నట్లు గుర్తించడం జరిగి

ఆట - పాట - మాట

లలితకళాదర్శిని

మురళీ గాన వాహిని

పామరులను రంజింప చేసి, రసికులను హృదయ స్పందనగావించి, పండితులకు శాస్త్రీయ దిగ్విజయవరచి నూతన ప్రయోగాలతోను, శ్రోతల మన్ననలను అందుకునే ప్రత్యేకత నేడు ఒకరికే లభిస్తుంది. ఆయన ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు అస్థాన గాయకుడుగా అఖిల భారత పేరు ప్రతిష్ఠలను బిడుదులను సన్మానాలను అందుకున్న "అవర త్యాగరాజు" డాక్టర్ మంగళంపల్లి బాలమురళి కృష్ణ, శ్రీ భక్త రామదాసు సంగీత నృత్య కళాశాల రజతోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో పీరి సంగీత కచేరి రంజకత్వాన్ని వెదజల్లి "ఈ మాటలన్నీ నిచ్చినజిమవి, శనకు తానే పాటి అని నిరూపించుకున్నాడు. ఆరోజు ఆదివారం కనుక సూర్యభగవానుని స్తుతించే దీక్షితుల కృతి "సూర్యమూర్తే" (సౌరాష్ట్ర రాగం)తో కచేరి ప్రారంభం ఎంతో సముచితంగాఉంది. ఏ కారణము వల్లనో దశాబ్దాలుగా వాడుకలోలేని కృతులను లేవదీసి, దులిపి, శృంగారించి, సంగీత ప్రియులకు గానకచేరిలో వినిపించుట, శ్రీ బాలమురళి విశిష్టత. అలాగే ఆరభి రాగం త్యాగయ్య కృతి "నా మొరలను విని ఏమరపకనా" గానం చేశారు. ఇంతవరకు ఈ కృతిని ఎవరూ గానం చేయలేదు. వంతువరాళి రాగ భావమును స్పష్టీకరిస్తూ రాగాలాపన చేసి, "అప్పరామభక్తీ" (త్యాగయ్య) వినిపించారు. మంద మధ్యమ తారాస్థాయిలో స్వర కల్పనలతో అలంకరించారు. "జగదోద్ధారణ" (కాపీరాగం-పురందరదాసు) కదన కుతూహల రాగతిల్లానా (సొంత సాహిత్యం) "పిలరే రామరసం" ఇంకా ఎన్నో పాటలను గానం చేశారు. వీడు చేసిన రాగాలాపన అద్భుతం. శ్రీమతి పూనర్ల మనోరమ వయలిన్ పై శ్రీ మాల్లపూడి శ్రీరామమూర్తి మృదంగంపై సహకరించారు. సభాధ్యక్షులు శ్రీ నూకల చిన సత్యనారాయణ శ్రీ బాలమురళి కృష్ణకు దుశ్శాలువను ఎప్పి సన్మానించారు. ప్రిన్సిపాల్ కుమారి శ్రీరంగం గోపాలరత్నం నివేదికను సమర్పించారు. అధ్యాపకులకు పూర్వవిద్యార్థులకు మెమొంటోలు సంగీత నృత్యశాలలో విజేతలకు బహుమతులను శ్రీ బాలమురళీకృష్ణ అందజేశారు. ప్రవంచ ప్రఖ్యాతిన్న మహా విద్వాంసుని నుంచి బహుమతులను స్వీకరించడం తమ అదృష్టంగా విజేతలు ప్రతీఒక్కరూ భావించారు.

శకుంతల — దుష్యంతుడు

"శాకుంతలం" నాటకం

ఆంధ్రప్రదేశ్ నాట్యమండలి (రాష్ట్ర ప్రభుత్వ థియేటర్ కంపెని) హిందీ భాషలో "శాకుంతలం" నాటకాన్ని రవీంద్ర భారతిలో ఇటీవల ప్రదర్శించారు. మహాకవి కాళిదాసు "అభిజ్ఞాన శాకుంతలం" ఆధారంగా ఇటీవల తెలుగులో ప్రదర్శించిన నాటక హిందీ అనువాదం ఇది. ప్రేక్షకులను ఎంతో ఆకర్షించింది. హిందుస్థానీ సంగీతము, హిందీ సంభాషణలు ఎంతో ముచ్చటగా వున్నాయి, శ్రీ ఏ. ఆర్. కృష్ణ దర్శకత్వం డా. నటరాజ రామకృష్ణ నృత్య దర్శకత్వం శ్రీ జె ఎస్. రావు సంగీతము ప్రదర్శనకు మెరుగులు దిద్దాయి. సూత్రధారుడు అతని భార్య ఈ నాటకాన్ని ప్రేక్షకులకు వివరిస్తారు. ఈ మన సాంప్రదాయ నాటక పద్ధతిని ఇందులో పొందుపరచారు. వీరిద్దరు సంభాషణలతో బాలవరకు నాటక కథను తెలుపుతారు. దుష్యంతుడు శకుంతలను కలుసుకొనుట, కణ్వముని ఆశ్రమం నుండి గర్భిణి శకుంతలను తీసుకువెళ్ళడం దుష్యంతుడు దర్బారులో శకుంతలను తిరస్కరించడం, దుష్యంతుడు పశ్చాత్తాపపడటం ఇందులని సన్నివేశాలు, కాళిదాసుని నాటకంలోని మిగతా సన్నివేశాలనుకూడా ప్రదర్శించినట్లే దాగుండేది, శ్రీ సత్యనారాయణమూర్తి దుష్యంతుడుగా. కుమారి ఆయేషా జలీల్ శకుంతలగా, వేమూరి రామయ్య కణ్వమునిగా రక్తి కట్టించారు. శ్రీమతి శకుంతల, కుమారి రాజశ్రీ. శ్రీ గోపాల కృష్ణశ్రీసుబ్రహ్మణ్యంకూడాపాల్గొన్నారు

నాటికపోటీల ఫలితాలు

కేంద్ర ప్రభుద్యోగుల సంక్షేమ సమన్వయ సంఘం ఆధ్వర్యాన నీరోజుల పాటు శ్రీ త్యాగయ్య హాలులో జరిగిన 21 నాటికల పోటీలు ముగింపు రోజు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ఎన్. రామన్ సతీమణి శ్రీమతి రామన్ బహుమతులను పంచిపెట్టారు. ఆంధ్ర ప్రదేశ్ అకౌంటెంట్-జెనరల్ శ్రీ టి. వి. కృష్ణన్ అధ్యక్షత వహించారు.

ఈ క్రింది వారికి బహుమతులు లభించాయి.

తెలుగులో నాటికలు

ఉత్తమ ప్రదర్శన: 1 "కాళి", 2 ఉత్తమ దర్శకుడు: 1. ఎన్.వి. రాఘవులు (కాళి) 2. ఎల్ వి. కృష్ణాజి. (సర్వయాగం). ఉత్తమ రచన: 1. "నాదేశం బైలాలో ఉంది" (వరాల కృష్ణమూర్తి) 2. "నేను అన్నాను" (శ్రీ కృష్ణమూర్తి మంతిరి) ఉత్తమ నటుడు 1 ఎన్. వి జార్జ (సర్వయాగం) 2. కృష్ణ (కాళి). కారక్టరు నటుడు: వి.వి. ప్రసాదరావు (కూ) ఉత్తమనటి: 1. వంకజాక్షి, 2. కె. పద్మావతి, 3. శ్రీమతి బృంద. ఉత్తమ హాస్యనటుడు: జె కె.ఎం. శాస్త్రి ఉత్తమ బాలనటులు: 1. కుమారి ఆనంద 2. టి. శ్రీనివాస్ ప్రత్యేకబహుమతులు: 1. రాయుడు, 2. భాస్కర్, 3. శ్రీమతి లలిత. 4. కె. ప్రసాద్.

ఇతరభాషలలో నాటికలు

ఉత్తమ ప్రదర్శన: 1 "రంగ్రేళాయి" 2. "అజాదికి లాష్", ఉత్తమదర్శకుడు: 1 కుతుబుద్దీన్ 2. అబిదీన్, ఉత్తమ రచన: 1. అబిదీన్, 2. పీతాంబరం ఉత్తమ హాస్యనటుడు: శ్రీ బాలను బహ్మణ్యం. ఉత్తమ కారెక్టరు నటుడు: డి. గోపి. ఉత్తమ కారెక్టరు నటి: రేఖ. ఉత్తమ నటుడు: 1. లక్ష్మీనారాయణ, 2. పీతాంబరం. ఉత్తమనటి: శోభ. ప్రత్యేక బహుమతి: 1. కిషన్, 2 జోషి ఉత్తమ బాలనటులు: 1 కుమారి కల్పన 2. మాస్టర్ శంకర్.

"నృత్య కిన్నెర" కార్యక్రమం

కుమారి పద్మావతి కుమారి శశికళ కూచిపూడి నృత్యప్రదర్శన శ్రీ త్యాగయ్య హాలు. చిక్కడపల్లిలో గతవారం కిన్నెర అర్ట్ థియేటర్స్ హైదరాబాదు జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యాన జరిగింది.

మోహన రాగంలో "రామాయణ శబ్దం" అఠాణా రాగంలో "బాల కనకమాయ" కుమారి శశికళ దక్కవి హావభావములతో ప్రదర్శించారు.

"బాలగోపాల" తరంగం. మధ్యమావతి రాగంలో అన్నమయ్య కీర్తన "అదిగో అల్లదిగో"ను కుమారి పద్మావతి ప్రదర్శించారు. పళ్ళెమూపై నిలుచుని శిరమును చెంబుపిడుకొని చేసిన నృత్యం ప్రేక్షకులను ఆకర్షించింది.

సంస్థ డైరెక్టరు కూచిపూడి ప్రముఖ నర్తకి శ్రీమతి మద్దాలి ఉషా గాయత్రి పట్టువాంగం వహించారు. శ్రీమతి లక్ష్మి సుబ్రహ్మణ్యం గాత్ర సహకారము, మృదంగంపై వారణాసి. వయలిను పై రాధాకృష్ణ సహకరించారు.

ఆటు పిమ్మట, టేప్ రికార్డు నేపథ్య గానములో మాస్టర్ శివ అష్టపదిని నాట్యం చేశారు.

ముఖ్య అతిథి న్యాయమూర్తి శ్రీమతి అమరేశ్వరి మెమొంటోలను పంచిపెట్టారు.

—వాసు.

రవీంద్రభారతిలో ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల రజతోత్సవాలకు విద్యామంత్రి శ్రీ పి. ఆనంద గజపతిరాజు గత 18 వ తేదీన ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం.

ప్రమాదకరమైన ధోరణులు

న్యూఢిల్లీ, మార్చి 23:

నాలుగు దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం కావడంలో తప్పేమీ లేదని ఇందిరా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎం. స్టీఫెన్ పత్రికలవారితో అన్నారు. అయితే ఆ ముఖ్యమంత్రులలో ఒకరు "ఇవాళ మేము నలుగురం రేపు 20 మందిమి కావచ్చు" అనటంపట్ల తీవ్ర అభ్యంతరం తెలియచేశారు.

"ఈ వ్యాఖ్యానంలో ప్రమాదకరమైన ధోరణులు కనిపిస్తున్నాయి. ఈ ధోరణి రాజ్యాంగ నిబంధనలకు, దేశ పరిపాలనా సమైక్యతకూ విరుద్ధమైనది" అని ఆయన అన్నారు. అందరు ముఖ్యమంత్రులూ కలిసి ఇలాంటి మీటింగ్ పెడితే, అది సహజంగానే రాజ్యాంగానికి అతీతమైన శక్తి కాగిలదని శ్రీ స్టీఫెన్ అన్నారు.

"నలుగురు ముఖ్యమంత్రులూ కలిసి టీ త్రాగుతూ ఉమ్మడి సమస్యలు చర్చించుకుంటే తప్పేమీ కాదు. సమస్యలు ఈ రాష్ట్రాలకు మాత్రమేనా వుంది మిగిలిన రాష్ట్రాలు మాత్రమేమిటి వారికి ఇబ్బందులుంటూ ఏమీ లేవా?" అని ఆయన ప్రశ్నించారు.

"ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి, లేక కేంద్రానికి రాష్ట్రాలకూ మధ్య సమస్యలు తలెత్తవచ్చని రాజ్యాంగ రచయితలు ముందుగానే ఊహించారు. ఆ సమస్యల పరిష్కారానికి రాజ్యాంగంలో తగు నిబంధనలను చేర్చటం జరిగింది."

"నలుగురు ముఖ్యమంత్రులూ జోనల్ కౌన్సిల్ సమావేశానికి పిలుపు యిచ్చి వుండవచ్చు. కేంద్ర - రాష్ట్ర కౌన్సిల్‌ను ఏర్పాటు చేయవలసిందిగా కోరవచ్చు. అందుకు రాజ్యాంగంలో వీలు కల్పించబడింది" అని శ్రీ స్టీఫెన్ అన్నారు.

రాష్ట్రాలతో ఏదైనా సమస్య తలెత్తినప్పుడల్లా దాని పరిష్కారానికి కాను ఏర్పాట్లు చేయగలనని ప్రధాని శ్రీమతి గాంధీ చెప్పిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

ద్రవ్య వ్యవహారాల సంఘాన్ని ఒక దానిని ఏర్పాటు చేయాలన్న నలుగురు ముఖ్యమంత్రుల డిమాండ్‌ను గురించి ప్రస్తావించగా శ్రీ స్టీఫెన్ "ఆర్థిక సంఘం యిదివరకే పని చేస్తున్నదనీ. ఇప్పుడీ ద్రవ్య సంఘం వారికి ఎందుకు కావలసి వచ్చిందో తెలియటంలేదని అన్నారు. ఆర్థిక విషయాలలో రాష్ట్రాలకు వాటి స్వయం ప్రతిపత్తి ఇప్పటికే వుందన్నారు.

కేంద్ర రాష్ట్ర సంబంధాల విషయం ప్రస్తావించి, రాజ్యాంగ పరిధిలోనే, ఈ విషయాన్ని పరిశీలించటానికి ఒక నిపుణుల సంఘాన్ని నియమించవచ్చని ప్రధాని అన్నట్లు శ్రీ స్టీఫెన్ చెప్పడం జరిగింది."

దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం అసలు లక్ష్య మేమైవుంటుందని ప్రశ్నించగా శ్రీ స్టీఫెన్. "వారు ఆ సమావేశం ఏర్పాటు చేసిన పద్ధతిని చూస్తే, మన కంటికి కనిపించనిదేదో వుండనే అభిప్రాయం కలుగుతుంది. వారు హాయిగా జోనల్ కౌన్సిల్ మీటింగు ఏర్పాటు చేసుకోవచ్చు. ఆ సమావేశంలో కనిపించిన పోకడలు దక్షిణాది - ఉత్తరాది అనే పద్ధతిలో సాగాయి. అది సరైన పంథా కాదు. ఈ క్షణాన సమైక్యతా పరిరక్షణ అవసరం" అన్నారు.

పాలమూరులో పాండురంగడు

మహబూబ్‌నగర్, మార్చి 23:

ఇంద్రగిరి పాత దేవాలయ పాండురంగ శివార్లలో ఇంద్రగిరి పాండురంగ భక్త మండలివారి కృషి ఫలితంగా అందమయిన ఆలయం నిర్మాణమయింది. మంగళవారం గణపతి పూజానంతరము జలాది వాసం, అగ్నిపూజ ప్రదోషకాల పూజ, భజనలు, బుధవారం నవగ్రహ పూజా అహ్వానము ధాన్యాధివాసము, గురువారం శ్రీ రుక్మిణీ పాండురంగుని విగ్రహముల ప్రతిష్ఠాపన, ఉట్కూరు దత్తప్ప పౌరోహిత్యంలో జరిగాయి. అన్నదానం నిర్వహించారు. (కం)

హత్య

వరంగల్ మార్చి 23:

ఇక్కడికి సమీపంలోని భాసిపల్లె గ్రామంలో కాల్వ ఓదెలు అనే అతడ్ని గొడ్డలితో నరికి చంపినట్లు అలస్యంగా అందిన సమాచారంవల్ల తెలుస్తోంది.

పాత కక్షల కారణంగా ఓదెలును అతడి బంధువుల్లో వొకరు ఇలా హత్య చేసినట్లు తెలిసింది. హంతకుడు పరారీలో వున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. (వి)

నీళ్ళ మాటలు

వరంగల్, మార్చి 23:

వరంగల్ మునిసిపల్ అధికారుల మాటలకూ, మున్సిపాలిటీలో జరుగుతున్న పనులకు ఎలాటి పొంతన కుదరటం లేదని తెలుస్తోంది. పట్టణంలో ప్రజలందరికీ మంచినీటి సరఫరా చేస్తున్నామని అధికారులు అంటున్నా కొన్ని ప్రాంతాలకి నీటి సరఫరా సరిగా లేదని కూడా తెలుస్తోంది. నీటి సరఫరా సక్రమంగా జరుగటంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంతేకాక మున్సిపల్ అధికారులు నిర్మించిన కొళాయిలు భూమిలోపల వుండటంతో నీరు పట్టుకోవటానికి ఇబ్బంది పడాల్సి వస్తున్నదనికూడా వారు తెలిపారు.

కొళాయిల్లో సిరురాని ప్రదేశాలకు ట్యాంకుల్లో నీటిని సరఫరా చేస్తున్నామని అధికారులు అంటున్నా ట్యాంకులు ఎప్పుడు వొస్తాయో జాడికే తెలియదని ప్రజలు అంటున్నారు. (వి)

దహన సంస్కారంకంటే నిబంధనలు ముఖ్యం?

వెంకటగిరి, మార్చి 23: నెల్లూరు జిల్లా వెంకటగిరి పంచాయతి సమితిలో చేరిన పాలెంకోట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ కానిపాక దాసప్పయ్య ఈనెల 17వ తేదీ వెంకటగిరి నుండి పాలెంకోటకు విద్యాబోధన నిమిత్తము పోవు చుండగా మార్గమధ్యమున మరణించారు.

మరణించిన ఉపాధ్యాయుని దహన క్రియలకు రు. 500లు బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసు మంజూరు చేసి చెక్ వ్రాసి సబ్ ట్రెజరీకి పంపగా సబ్ ట్రెజరీ అధికారి చెక్‌ను స్వీకరించకుండా ప్రస్తుత ప్రభుత్వ నిబంధనల ప్రకారము చెక్ క్యాషు అగుటకు వీలులేదని అంటూ చెక్ వాపసు చేశారు. బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసు ఈ విషయాన్ని జిల్లా ట్రెజరీ అధికారికి తెలియచేస్తూ దహన క్రియల అవసరాన్ని గుర్తింప చేస్తూ, చెక్‌ను క్యాషు చేయునట్లు చూడాలని కోరగా వారు యింతకు సమాధానంగా యింతవన్నా అవసరమైన విషయాలు వున్నాయి, వాటిని కూడా నిబంధనల ప్రకారము తృణీకరిస్తున్నట్లు చెప్పటం జరిగింది. పంచాయితీ అధికారులు దహన క్రియలకు మంజూరు చేసిన సొమ్ము బట్వాడా కానందులకు సమితి అధికారులకు, ప్రజానీకానికి దిగ్భ్రాంతి కలిగించింది. "జీతాలు తప్ప విగతా బిల్లులు, చెక్‌లు చెల్లించ కూడదని సబ్ ట్రెజరీ అధికారులకు నూతన ప్రభుత్వము ఆదేశాలు జారీ చేయడం విడ్డూరమే గాక అసమంజసమనీ, సహించరాని విషయమని భావింపబడుతున్నది. ప్రజలు ప్రభుత్వ ఉద్యోగుల అవసరాలను విస్మరించి, ధర్మబద్ధంగాను, న్యాయబద్ధంగాను కలుగచేయవలసిన రాయితీలు నిరాకరించి ఆంక్షలు విధించి ఎముకు చేయుటం సమంజసమా? ధర్మ కాదనీ, యిది ప్రజాస్వామ్య ప్రభుత్వ మనుగడకే వ్యతిరేకమని పలువురు అభిప్రాయపడుతున్నారు

నూతన ప్రభుత్వము యిలాంటి సంఘటనలకు ప్రాముఖ్యత, కాలవ్యవధి లేవి అని వాగ్దానాన సమస్యలను పరిష్కరించుటకు వీలుగా నిబంధనలను సడలించాలని కోరుతున్నారు.

మరణించిన ఉపాధ్యాయుని దహన క్రియలు వారి కుటుంబకులు యింతకుతా అప్పులు చేసి నిర్వహించారు. (వి)

విదేశాలతో హంగరీ వప్పందాలు

బుడాపెస్ట్, మార్చి 23:

హంగరీ ఇప్పటివరకు వివిధ "కామెకాన్" దేశాలతో 90 బహుళస్థాయి 150 ద్విపక్షస్థాయి వప్పందాలు చేసుకొన్నది. ఉత్పత్తి, సహకారం, ప్రత్యేక కృషి గురించి ఈ వప్పందాలు జరిగాయి. ఈ దేశాలకు సాలీనా 300 కోట్లు రూబుళ్ళ విలువగల సరుకులను హంగరీ సప్లయి చేస్తున్నది, ఇంజనీరింగు రంగంలో 40 శాతం ఎగుమతులు 20 శాతం దిగుమతులకు వీలు కల్పించే ముఖ్యమయిన వప్పందాలు ఖరారాయి.

ఆలూరు జూనియర్ కాలేజిలో అవకతవకలు

ఆలూరు, మార్చి 23

ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల పాలక వర్గం ఎన్నో అవకతవకలకు పాల్పడుతోందని ఆలూరు సమితి అధ్యక్షుడు శ్రీ వి. శ్రీరాములు ఆరోపించారు.

జూనియర్ కళాశాల వారి కోత్సవ సభలో మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం విద్యార్థులవద్ద దొనేషన్లు వసూలు చేయరాదని ఆదేశించినప్పటికీ కళాశాల పాలకవర్గం దొనేషన్లు వసూలు చేస్తూనే వున్నదని ఆయన ఆరోపించారు.

ఇంటర్మీడియట్ అదనపు తరగతుల భవనాలు నిర్మించడానికి సిమెంటు కొనుగోలు విషయంలో కూడా పాలకవర్గం విద్యార్థులపై అర్థికపరమైన ఒత్తిడులు తీసుకు వచ్చిందని ఆయన ఆరోపించారు.

ఈ విషయాలు వాస్తవమేనని ప్రిన్సిపాల్ శ్రీ ఆబ్రహాం అన్నారు. విద్యార్థుల వద్ద డబ్బు గుంజడం ఎన్నో ఏళ్లుగా సాగుతోందని ఆయన అన్నారు.

స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ కె. రామకృష్ణరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆలూరు శాసన సభ్యుడు శ్రీ బసవ ప్రసంగిస్తూ, విద్యార్థులు క్రమశిక్షణ పాటించాలని కోరారు. గత 19 సంవత్సరాలుగా కళాశాల సాధించిన ప్రగతి గురించి ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ శ్రీ సి. భాస్కరరావు వార్షిక నివేదికలో వివరించారు. ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ డి. వసంతలక్ష్మి అటల్ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు. (కం)

అధ్యాపకులచే హింసావాదం ప్రేరణ?

వరంగల్, మార్చి 23:

"విద్యార్థులతో కలుషితమైన బీజాలు నాటుతు, హింసావాదాన్ని ప్రేరేపించటానికి కళాశాలల్లో కొందరు అధ్యాపకులే కారణం" అని వికారాబాద్ సమితి అధ్యక్షుడు శ్రీ ప్రభాకరరెడ్డి ఆరోపించారు.

ఇటీవల ఇక్కడి టౌన్ హాల్‌లో హత్య చేయబడిన గోపాల్ రెడ్డి కృష్ణల సంస్మరణ సభను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ స్థానిక శాఖ నిర్వహించింది. శాసన సభ్యులు శ్రీయుతులు అంగారెడ్డి, భండారు వాసుభూషణం ప్రభృతులు ప్రసంగించారు. మాజీ మంత్రి శ్రీ హయగ్రీవాచారి కూడ పాల్గొన్నారు. విద్యార్థుల్లో హింసావాదం పనికి రాదనీ, హింసను ప్రేరేపించే ఏ ఇజం కూడ సమాజ కల్యాణానికి ఉపయోగపడదని వారు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. (వి)

పెండ్లి ముందు, తర్వాత

సత్రిగత గుమ్మాలకు బహుత్కృయమైన అతి, జీవితంలో అర్థ్యమునకు, యుక్తమునుకు అత్యంత అతిక్రమ చేయుమనుము

భారత ప్రముఖ సెక్స్ స్పెషలిస్ట్

Dr. RAI (GOVT. REGD.)

మ. 8.00 నుండి 1 గం. వరకు, సా. 4 నుండి రాత్రి 8 వరకు ఆదివారం సెలవు లేదు.

రాయ్ మెడికల్ హాల్ ESTD (1950)

మహావీర్ ఆస్పత్రి కమాన్ పక్కన, సికింద్రాబాద్-3 Ph: 76795



CC/OGI-6183/TEL



కొత్త సూర్యనారాయణమూర్తి

నిర్యాణము

పూజ్యులైన

కొత్త సూర్యనారాయణమూర్తి

వి. 10-3-83 తేది ఉదయం గం. 5-10 నిలకు స్వర్గస్థులైనారని తెలియజేయుటకు విచారించుచున్నాము.

తి 24-3-83 గురువారం దశాహం

ది 29-3-83 శుక్రవారం సపిండీకరణం

అయినవి కావున తెలియపర్చడమైనది. రాజకుటీరి, దానవాయి పేటలో వారి స్వగృహమున జరుపబడును.

ఇట్లు,

కొత్త వెంకట రత్నమ్మ (భార్య)

కారుమూరి శామరాజు (అల్లుడు)

కారుమూరి వెంకట సీతామహాలక్ష్మి (కుమార్తె)

రాజమండ్రి.

తల్లి పాలు మంచి ఆహారం
బిడ్డలకెంతో పుష్టికరం

తల్లి పాలలో వున్నాయి
పోషక పదార్థాలన్నీ
అతి స్వచ్ఛం అమిత శుభ్రం
లేదు జ్వరాల అంటు రోగాల భయం
బిడ్డకు పాలిస్తే పెరుగును మమకారం
తప్పక పాలిచ్చే తల్లి
నెల తప్పదు త్వరలో మళ్ళీ.

అన్నం తినగలిగే దాకా తల్లి పాలనే పట్టండి

davp 82/314

రేపే బ్రహ్మాండమయిన విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

రేపటి నుండి 27వ తేదీ వరకు రోజూ 4 ఆటలు

లక్ష్మీ సినీ మ్యూజిక్ కంబైన్స్ — జనరంజక నారాయణరావు

రాముడు కాదు కృష్ణుడు

నిర్మాత నంగనూరు శ్రీజనార్దన్ దర్శకత్వం యన్.టి.ఆర్ అనూరాధాదేవి

సుదర్శన్-35 ఎంఎం ఎ/సి హైదరాబాద్ 11.15 2.30 6.00 9.00 — మీరా డీలక్స్ ఎ/సి కైరతాబాద్ 11.15 2.00 6.00 8.45 — అలంకార్ సికిందరాబాద్ 11.15 2.30 6.00 9.00

సత్యం 70 ఎంఎం అమీర్‌పేట 12.00 2.45 6.45 9.30 — సీతారామ వరంగల్ — అశోక్ పామునూరుకొండ — నర్తకి ఖమ్మం

రాజరాజేంద్ర నిజామాబాద్ — శ్రీసాయికృష్ణ

అడ్వాన్సు బుకింగ్: రోజూ ఉ. 11 నుండి 1 గం. వరకు మరియు సా. 4 నుండి 5 గం.

ఆంధ్ర సచిత్ర వార పత్రిక చదవండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భాగ్యలక్ష్మి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ

ఆదిరా ప్రియదర్శిని జడిటోరియం, పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్-500004 నందు 26-3-83 వ తేది సా॥ 5 గంటలకు జరిగిన 87 వ పదిహేను రోజుల డ్రా ఫలితాలు

బహుమతి	DE	DF	DG
3 మొదటి బహుమతులు రు. 1,00,000 టిక్కెట్టుకి	288905 (నెల్లూరు)	506605 (ఈస్ట్ గోదావరి)	435655 (కర్నాటక)
3 రెండవ బహుమతులు రు. 15,000 టిక్కెట్టుకి	244588 (ఆదిలాబాద్)	441195 (వైజాగ్)	515955 (ఈస్ట్ గోదావరి)
3 మూడవ బహుమతులు రు. 5,000 టిక్కెట్టుకి	306497 (సికింద్రాబాద్)	260235 (కృష్ణా)	470597 (గుంటూరు)
10 నాల్గవ బహుమతులు రు. 1,000 టిక్కెట్టుకి	అయా వరసల్లో క్రింది నెంబర్లతో ముగిసే టిక్కెట్లకు 15826	82770	55899
30 ఐదవ బహుమతులు రు. 500 టిక్కెట్టుకి	86323 47375	15674 72046	10603 98042
150 ఆరవ బహుమతులు రు. 100 టిక్కెట్టుకి	3035	8465	5985
300 ఏడవ బహుమతులు రు. 50 టిక్కెట్టుకి	0071 2081	1641 8607	2433 8165
3,000 ఎనిమిదవ బహుమతులు రు. 10 టిక్కెట్టుకి	970 796	391 464	000 589
30 000 తొమ్మిదవ బహుమతులు రు. 5 టిక్కెట్టుకి	55 77	26 44	22 86

బహుమతులను తేది 1-4-83 తర్వాత పొందుపరచవచ్చును. అయితే సాధారణముగా తేది 23-5-83 కి ముందుగా క్లెయిమ్ చేయవలెను. ఆతర్వాత చేయబడు క్లెయిములు పరిగణింపబడవు.

పై ఫలితాల ప్రచురణలు తగినంత జాగ్రత్త వహించడం జరిగింది. ఫలితములు ఆంధ్రప్రదేశ్ గెజిట్ యందు ప్రకటించబడును. కేవలం ఇది మాత్రమే సత్యమైనదిగా భావించ వలయును.

ఎం. వి. ఎస్. ప్రసాదరావు, ఐ.ఎ.ఎస్.,
హైదరాబాద్, తేది: 23-3-83. కమిషనర్ ఆఫ్ స్మాల్ సేవింగ్సు & స్టేట్ లాటరీస్ & స్టేట్ కమిషనర్ (పేపర్ సేవింగ్సు), గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ - 500029.

★ ఆంధ్రవారి లక్ష్మీ భాగ్యలక్ష్మి మిమ్మల్ని అన్నివిధాలా దీవించుగాక.

★ పేపర్ సేవింగ్సు నందు పెట్టబడి ద్రవ్యత్వాన్ని అదుపు పెట్టడంలో కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తుంది.

బీపిఎల్ పథకం అనుబంధంలో కూడిన పౌర ప్రభుత్వపు ప్రత్యేక పింఛను ఖాతా సర్టిఫికెట్లు కార్మికులకు, చిన్న వర్తకులకు, సన్నకారు రైతులకు పెట్టబడి లాంటిది.

38 వ పదిహేను రోజుల డ్రా: 8-4-1983

3 First Prizes: Rs 1,00,000 each
Total Prize Money: Rs 6,00,000
Total No. of Prizes: 33,504

II Prizes	3 Rs	15,000/- each
III Prizes	3 Rs	5,000/- each
IV Prizes	15 Rs	1,000/- each
V Prizes	30 Rs	500/- each
VI Prizes	150 Rs	100/- each
VII Prizes	300 Rs	50/- each
VIII Prizes	3000 Rs	10/- each
IX Prizes	30000 Rs	5/- each

ఆంధ్ర పత్రిక రాష్ట్ర లాటరీ

జూబిలీ హాలులో 22 వ తేదీన ప్రతిపక్ష నాయకులతో చర్చిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

వల్లెటూరి మొనగాడు - నోబుల్
ప్రజాశక్తి - వెంకటరమణ, సుభాష్, షామ్, విమల్, రాజేశ్వర్, కిష్మహల్, శ్రీదేవి, శ్రీ రమణ, రాధిక
ఊరంతా సంక్రాంతి - సర్కి
అమరదీపం - తారకరామ
గజదొంగ - మీరా, చిత్రాణి
పెళ్లిమావులు - పెరెక్
కీరయి కోటిగాడు - దేవి, కోణార్క్, మీరా డీలక్స్, సత్యం, ఆనంద్, మనోహర్, రామధియేటర్, రాజలక్ష్మి, మేనక
బొబ్బిలిపులి - విజయలక్ష్మి
అమ్మాయి మొగుడు
మామకు యముడు - అలంకార్
కోడలు కావాలి - బసంత్, సుధా35
ఈ దేశంలో ఒక రోజు - దీపక్, అభిలాష - శాంతి, పారడైజ్
మా ఇంటాయన కథ - సుదర్శన్ 35, సింహం నవ్వింది — సుదర్శన్ 70
ముందడుగు - సంధ్య 10, అంజలి, ఇదికాదు ముగింపు - సంగం
ఎమ్. ఎల్. ఎ. ఎదుకొండలు- రామకృష్ణ 35
మనిషికో చరిత్ర - వెంకటేశ్-70, ఈనాడు - సంధ్య-35, తరంగిణి — స్వామి
వట్టం పట్టిన పతివ్రతలు- శ్రీలక్ష్మీటాకీస్
రఘురాముడు - బాలాజీచిత్రమందిర్
ఇల్లాలి కోరికలు - ప్రకాష్
నెలవంక - శారద

హిందీ:

బాబీ - జియా
యాదోన్ కి బారాత్ - తిరుమల
సురక్ష - శోభన
ఇన్‌షాన్ - ప్లాజా
గుమ్‌నామ్ హైకోయీ — సప్తరంగ్, సూరజ్, సైక్లైన్, అంబ, రాజాడీలక్స్, ఈంట్ కాజవాట్ పర్ — పద్మావతి, మునిసిపాలిటీ, సుధాడీలక్స్, యశోధర
షోలె — ప్రకాష్
అవుజట్ - ప్రభాత్ 36
హమ్‌కోతి — దిలీప్
హూల్ అవుర్ పత్థర్ - అశోక్
కసమ్ — లత, షామ్
మైనుందర్ హూన్ - అశోక్
జమీర్ - కల్పన
ఏక్ దుజే కేలియే - ప్రకాంత్
ధరమ్ కాంటా — వరహీన్ 70, మంజు
జరాసి జిందగి - రాయల్
సాహ్రూట్ - జమ్మూ
తేరి మాంగ్ సితారోసే భర్దూ - కమల్
నాస్తిక్ - సప్న
హిమ్మత్ వాలా - విక్రాంతి, డిస్కో డాన్సర్ - వరమేశ్వరి 35, విధాత - రామకృష్ణ 70
నికా - సంతోష్ 70, గోకుల్, సమక్ హలాల్ - మహేశ్వరి
దిస్ సంబరీ - జగన్

ఇంగ్లీషు:

టు బెడ్ ఆర్ నాట్ టు బెడ్ - లిబర్టీ
ఫర్ యువర్ ఐస్ ఓన్లీ - టివోలి
సాటర్ డే నైట్ ఫీవర్ - శ్రీనివాస-36
పిరెట్స్ ఆఫ్ 20' యర్
సెన్‌సర్ - షాహీన్
కుంగ్ ఫూ ఆఫ్ 7 స్టెప్స్ - నటరాజ్
ది డాగ్స్ ఆఫ్ వార్ - కిషోర్
ఇట్స్ ఎ మాడ్ మాడ్ మాడ్ వోరల్డ్ - స్టెర్లింగ్
రైడర్స్ ఆఫ్ ది లాస్ట్ ఆర్క్ - ప్రభాత్ 70
టార్జాన్ ది ఏప్‌మాన్-అమరావతి 70

గాంధీ - సంగీత్ 70

మలయాళం

తక్కారా - లైట్‌హౌస్

తమిళం:

పొన్నుత్తి - డ్రీంలాండ్

ఉదయం సినిమాలు

తెలుగు:

అగ్గిదొర - తిరుమల 70
దొంగోళ్ళు దొరుసా - సత్యం 70
మొనగాడు - శ్రీదేవి
దక్షయజ్ఞం - శ్రీలక్ష్మీటాకీస్
చదువు సంస్కారం - అంజలి
పుర్రదరుదాను - కొణార్క్ 70
మధురస్వప్నం - సంగం
మావారి మంచితనం - కల్పన
రాముడు పరశురాముడు - వెంకటేశ్ 70
ప్రజలకు తెదుపు - శ్రీనివాస 35
కొడుకు కోడలు - సుదర్శన్ 70
దొంగలకు దొంగ - సుభాష్
యుగపురుషుడు — వి కాంతి
కర్మయోగి - బసంత్
దాంపత్యాలు - సంధ్య 35
ఇంట్లో రామయ్య
వీధిలో కృష్ణయ్య - మనోహర్
దేవుని గెలిచిన మానవుడు - పద్మావతి
శ్రీకృష్ణాంజనేయ యుద్ధం - దీపక్
తూర్పు పడమర - శాంతి
కథానాయకుడు - [illegible]
మా ఇద్దరి కథ - మీరా
మల్లమ్మ కథ - గోకుల్
భక్త జ్ఞానదేవ - సుధా-35
కుంకుమ తిలకం - సుదర్శన్ 35
మనిషికో చరిత్ర - పారడైజ్
ఇద్దరూ ఇద్దరే - మహేశ్వరి
కోడలు కావాలి - అమరావతి
ఫాలెంజిరాముడు - సుధా డీలక్స్
కన్యాశుల్కం - సంధ్య 70
రాజా రమేష్ - వెంకటరమణ 70
ఇదికాదు ముగింపు - సంజు

హిందీ:

షోర్ - మీరాడీలక్స్
ప్యాసా సావన్ - వరహీన్
ఆహ్ - దిల్‌షాద్
దీవానా - ప్రభాత్ 36
అదిదుగ్ - రాజా డీలక్స్
ఏక్ భూల్ దో బారి - ఆనంద్
దిల్‌దార్ - వరమేశ్వరి
జరాసి జిందగి - ప్రకాంత్
ఏక్ హీ భూల్ - సమ
గుమ్‌నామ్ హైకోయీ - సంగీత్ 70
అంబే - జమ్మూద్
మానూమ్ - సంతోష్ 70
ఆర్మాన్ - సప్తరంగ్
పీర్ తెజజి - సప్న
డిస్కో డాన్సరి - నటరాజ్

ఇంగ్లీషు:

వెన్ టైమ్ రాన్ అవుట్ - ప్రభాత్ 70 (1.45 పి. ఎం)

మలయాళం:

రతిలీల - అశోక్
వెయిట్ అన్‌టిల్ మిడ్‌నైట్ - కిశోర్

తమిళం:

పొన్నుత్తి — ప్రభాత్ 70, లిబర్టీ

కరాచీలో ఉక్కుఫాక్టరీ శీఘ్రనిర్మాణం: రష్యా అంగీకారం

మాస్కో, మార్చి 23:

సోవియట్ యూనియన్ కరాచీలో ఉక్కు కర్మాగారం నిర్మాణం త్వరగా జరిపించడానికి అంగీకరించింది. లోతయిన దాపులనుంచి చమురులో దే పరికరాల సహాయి విషయం అలోచించ గలమని హామీనిచ్చింది. ముల్తాన్ లో మూడు 210 మె. వా యూనిట్ల దర్మల్ విద్యుత్ కేంద్రం స్థాపన గురించి పరిశీలిస్తామని తెలిపింది.

రష్యా ప్రతినిధి వర్గం ప్రస్తుతం ఇస్లామాబాద్‌లో వున్నది. వారు ఈ ఒప్పందం చేసుకున్నారు.

హిందూపురంలో నేత్రచికిత్సా శిబిరం

హిందూపురం, మార్చి 23:

హిందూపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కర్నూలు ప్రొఫెసర్ కంటి ఆస్పత్రి ప్రొఫెసర్ డాక్టర్ డి. ఆత్మలింగస్వామిరెడ్డి డాక్టర్ యస్. గోపాలకృష్ణ బృందం ప్రభుత్వ ఆస్పత్రిలో నేటినుంది 29 వరకు ఉచిత నేత్ర చికిత్సా శిబిరం ఏర్పాటుచేశారు.

మంచినీటి ఎద్దడి

ఎండాకాలం ప్రారంభ దశలోనే హిందూపురంలో మంచినీటి ఎద్దడికి కూడా పారంభోత్సవం జరిగిందా అని మహిళలు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీవారు గతంలో వేయించిన కొన్ని గొట్టపు బావులు (బోరింగులు) చెడిపోయిన కారణంగాను కొళాయిలలో నీరు ఉదయంపాయంత్రం 21 నిముషాలే రాబడంచేతను, చెరువు బావుల్లో నీరు పూర్తిగా యింకిపోయి పుచ్చడం చేతనూ అడవాళ్లు నీటి కటకటను గురి యవుతున్నారు. ప్రభుత్వం తక్షణం యీ సమస్యకు పరిష్కారం చూడక పోతే ఎండాకాలం విజృంభించేసరికి నీటిఎద్దడి తీవ్రరూపం దాలిస్తుందని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు.

చెన్నా-రష్యా చర్చలలో కొత్త పరిణామం లేదు

బెంగ, మార్చి 23:

చైనా-రష్యా సరిహద్దులు మామూలు స్థితికి రావడానికి సాగుతున్న చర్చలలో పాల్గొన్న చైనా ప్రతినిధి మాస్కోనుంచి తిరిగి వచ్చారు. కొత్త పరిణామం ఏదో కనుపించలేదని చెప్పారు. అయితే ఉపవిదేశాంగమంత్రి శ్రీ క్వియాన్ క్విచెన్ తాను శ్రీ లియోనిడ్ ఇల్యిచేవ్‌తో జరిపిన చర్చలు ప్రయోజనకరమేనన్నారు.

రాయలసీమ ఉద్యోగుల సంఘం ప్రకటన

హైదరాబాదు, మార్చి 28

రాయలసీమ ప్రముఖ్య ఉద్యోగుల సంఘం ఒక ప్రకటనచేస్తూ ఈ సంఘం ప్రాంతీయ స్వభావంకలది కాదని, సంకుచిత భావాలు లేవని విశదం చేస్తోంది. జోనల్ పద్ధతి అమలులో క్షుణ్ణత కాలం అదితు. న, తప్పకుండా అమలు జరగాలని కోరింది. కోస్తా ఆంధ్రలో మిగులు సిబ్బందిని తెలంగాణాలో నియమించడానికి వీలుపడిం లేదని, అలాంటి వారు 20 వేల మందిని రాయలసీమలో నియమించారని, రాజధానిలో సమిష్టిగా వుండే కార్యాలయాలలో రాయలసీమకు చెందిన భాగాలను కూడా కోస్తా జిల్లాల వారినే నియమించారని ఆరోపించింది. ఇదితమ ప్రాంతానికి అన్యాయమని తెలిపింది.

రాయలసీమ ఉద్యోగుల విద్యావంతులయిన నిరుద్యోగుల ప్రయోజనాలు కాపాడడానికే ఈ సంఘం ఏర్పడినట్లు అధ్యక్షులు శ్రీ ఇమ్మడి లాల్ ఖాన్ పేర్కొన్నారు. రాయలసీమ వాసులకు కనీసం 18వ్వర శాతం అయినా ఉద్యోగాలు కేటాయించాలని సూచించింది.

సినిమాలలో "స్త్రీ" పాత్రల స్వభావం: సెన్సార్ సూచనపై పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 23:

చలన చిత్రాలలో పురుషుడికి స్త్రీ "దాసి"గా చూపడాన్ని నిరుత్సాహపరచడానికి వీలుగా ఒక అంశాన్ని మార్గదర్శక సూత్రాలలో చేర్చాలన్న కేంద్ర సినిమా సెన్సారు బోర్డు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. 1981 డిసెంబరులో పార్లమెంటు ఆమోదించిన సినిమాటోగ్రాఫీ సవరణ చట్టాన్ని త్వరలో అమలుపరచడం జరుగుతుందని లోక్‌సభలో సమాచార శాఖ ఉప మంత్రి శ్రీ మల్లికార్జున్ తెలిపారు.

ఈ సవరణ ప్రకారం ఇప్పుడు ఇచ్చే "యు" "ఎ" సర్టిఫికెట్లతో పాటు మరో రెండు రకాల సర్టిఫికెట్లను కూడా ప్రవేశపెడతారు.

రేపే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల

విజయ బాపినీడు జాతీయ లలిత కళా చిత్ర

అమాయక చక్రవర్తి

నిర్మాత మాగంటి రవీంద్రనాథ్ చౌదరి

శ్రీనివాసా ఫిల్మ్స్ జనార్దన్



శ్రీనివాసా ఫిల్మ్స్

సుభాష్ 11-00 2-30 6-00 9-00
అంజలి (రోజు ఉ. 11-00 గంటలకు)
మీరా 11-45 2-45 6-00 9-00
శోభన 11-00 3-00 6-45 9-45
జ్యోతి 11-45 2-45 6-15 9-30
కోణార్క్ 11-45 3-00 6-45 9-45
రాధిక 11-00 2-30 6-00 9-00
శ్రీదేవి 11-45 3-00 6-45 9-45
కాకతీయ 35 ఎంఎం వరంగల్ శ్రీదేవి పామునూరుకొండ — శ్రీనివాసా ఫిల్మ్స్